
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
★★★★★★
అమరావతి కృష్ణ
20
బుధవారం 3 జనవరి 2018





దివిసీమ శతకాన్ని ఆవిష్కరిస్తున్న చాగంటి కోటేశ్వరరావు, బుద్ధప్రసాద్, జొన్నవిత్తుల తదితరులు

8 లో

ఆధ్యాత్మిక వైభవం... దివిసీమ శతకం

- 108 పద్యాలను బెలూన్లపై రాసి ఆకాశంలోకి ఎగురవేసి ఆవిష్కరించిన చాగంటి

టీడీపీలోకి డి.వై.దాస్

- పామర్రులో పలు ప్రాంతాల్లో పచ్చ జెండాలతో స్వాగతం పలుకుతూ బ్యానర్లు

9 లో



ఆర్భాటంగా ఆరంభం



తక్కెళ్లపాడులో పాయసం తయారు చేస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం



మచిలీపట్నంలో జరిగిన సభలో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల తదితరులు



చందర్లపాడు మండలం గుడిమెట్ల సభలో మాట్లాడుతున్న మంత్రి ఉమా

లోపలి పేజీల్లో

- అయిదో విడత జన్మభూమి ప్రారంభం
- 145 ప్రాంతాల్లో నిర్వహణ
- అంగలూరులో బ్రేక్
- నూజివీడులో వాగ్వాదం

అయిదో విడత జన్మభూమి గ్రామసభలు జిల్లాలో మంగళవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు జిల్లావ్యాప్తంగా 146 ప్రాంతాల్లో గ్రామసభలు జరగాల్సి ఉండగా 145 చోట్ల జరిగాయి. గుడ్లవల్లేరు మండలం అంగలూరులో వాయిదా పడగా మిగిలిన పంచాయతీలు, మునిసిపల్ వార్డులలో నిర్వహించారు. నూజివీడు సభలో స్వల్ప వివాదం చోటు చేసుకోగా మిగతావి ప్రశాంతంగా సాగాయి.



నూజివీడులో రసాభాసగా జన్మభూమి

పని చేస్తే సరి...
లేదంటే సరెండర్

- కొరడా ఝుళిపిస్తున్న కలెక్టర్
- హడలిపోతున్న అధికారులు
- ఇప్పటికే ఇద్దరిపై వేటు
- జిల్లాలో పనిచేయాలంటే సత్తా ఉండాల్సిందే

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

జిల్లాలో పనిచేయాలంటే అధికారులకు సత్తా ఉండాల్సిందే. పనిచేస్తే సరి... లేదంటే ప్రభుత్వానికి సరెండర్ కావాల్సిందే. అన్నింటా ముందంజలో ఉంటున్న జిల్లాను అదే రీతిలో కొనసాగించడానికి కలెక్టర్ లక్ష్మీకాంతం కృషి చేస్తున్నారు. ఇందుకు భిన్నంగా ఏ అధికారి అయినా పనిచేస్తే అలాంటి వారిపై కొరడా ఝుళిపిస్తున్న కలెక్టర్ ఇప్పటికే ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఈ తరహా చర్యలతో అధికారులు హడలిపోతున్నారు. ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు కావాలి. ఇందుకు సంబంధించిన లెక్కలు ఏ రోజు కారోజు కౌంట్ (మిగతా 12వ పేజీలో)





సారాను అడ్డుకోలేరా?

- అధికారులను నిలదీసిన చినగొల్లపాలెం గ్రామస్థులు

12

ఆంధ్రజ్యోతి

కాగుతున్న సారాపై సీరియస్

- అధికారులతో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అత్యవసర సమావేశం
- ప్రత్యేక దాడులకు రంగం సిద్ధం

క్రాఫ్ట్‌కు కేరాఫ్... కరోది

- మలుపు తిప్పిన అల్లికలపై ఆసక్తి
- జాతీయ స్థాయిలో అవార్డు

తరుణి



తండ్రి చేసే టైలరింగ్ ఆమెకు ఆకృతుల అల్లికలపై ఆసక్తి కలిగించింది. వయసుతోపాటే అదీ పెరిగింది. అలా పడిన అడుగులు ఆమె జీవితాన్ని మలుపు తిప్పాయి. ఆమె ఆసక్తి వాడి పాడేసిన వస్తువులకు ఆకృతులను కల్పించింది. జాతీయ స్థాయిలో గుర్తింపును తెచ్చింది. ఆమె విజయవాడ జైకిసాన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్న కరోది విజయలక్ష్మి. ఆమె విజయ ప్రస్థానం ఈ వారం 'తరుణి'...

(ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్/భవానీపురం)

"మాది మధ్యతరగతి కుటుంబం. నాన్న బాపయ్య టైలరింగ్ చేసేవారు. అమ్మ రుక్మిణమ్మ గృహిణి.. నా విద్యాభ్యాసమంతా గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో సాగింది. ఒకపక్క చదువుకుంటూనే నాన్న వద్దకు వెళ్లేదాన్ని. ఆయన కుట్టే దుస్తులను పరిశీలించేదాన్ని. అలా ఆర్ట్‌పై ఆసక్తి పెరిగింది. ఖాళీగా ఉన్నప్పుడు చిన్నచిన్న బొమ్మలు గీసేదాన్ని. ఆ తర్వాత చిన్నచిన్న వస్త్రాలపై గీయడం మొదలుపెట్టాను. పెళ్లయిన తర్వాత భర్త లక్ష్మీనారాయణతో కలిసి విజయవాడకు వచ్చేశాను. ఆయన మున్సిపల్ పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్. 1968లో టీచర్లకు ఇప్పుడున్నంత జీతాలు లేవు. ఆ సమయంలో మేం చాలా ఇబ్బందులు పడ్డాం. నాన్న దగ్గర నేర్చుకున్న దానితో చిన్నచిన్న అల్లికలు చేసేదాన్ని. దానిమీద వచ్చిన ఆదాయం కొంత ఆదుకుంది. మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన తర్వాత మావారు ఇక్కడే ప్రభుత్వ ఐటీఐలో కటింగ్ అండ్ టైలరింగ్ కోర్సులో చేర్పించారు. అంతకు ముందు వరకు మ్యాథ్స్, ఫిజిక్స్ ట్యూషన్లు చెప్పేదాన్ని. అది బోధనకు ఇంటి దగ్గర ఖాళీగా ఉన్నప్పుడు వ్యర్థాలతో అలంకరణలు చేయడం నేర్చుకున్నాను. ఖాళీ స్వీట్‌బాక్స్‌లతో మంచాలు, అగ్గిపెట్టెలతో కుర్చీలు ఇలా రకరకాల వస్తువులను తయారుచేసే దాన్ని. కటింగ్ అండ్ టైలరింగ్, క్రాఫ్ట్ కోర్సులు పూర్తయ్యాక జైకిసాన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో క్రాఫ్ట్ టీచర్ ఉద్యోగం వచ్చింది. ఆనాడు ఈ ఉద్యోగానికి పోటీ ఎక్కువగా ఉండేది. ఎక్కువ అర్హతలు ఉన్నవారిని కాకుండా ఐటీఐ చదివిన ఆమెకు ఎలా ఇస్తారని గొడవ చేశారు. అయినా అప్పుడు క్రాఫ్ట్‌కు ఉన్న డిమాండ్, టాలెంట్‌ను చూసి నాకు ఆ ఉద్యోగం ఇచ్చారు.

ఊహించని అవార్డు

ప్రతి ఏడాది రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు టీచర్స్ డే రోజున అవార్డులు అందజేస్తారు. ఈ ఏడాది జాతీయ స్థాయి అవార్డుకు దరఖాస్తును పంపాను. కేవలం సబ్జెక్టు టీచర్లకే ఆ అవార్డులు ఇస్తారు. ఆ విషయం నాకు తెలియదు. ఢిల్లీలోని అధికారులే నా దరఖాస్తును ఇండియా ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ సొసైటీకి పంపారు. సెప్టెంబర్ నెలలో ఆ సంస్థ ఫోన్ చేసి నన్ను జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేసినట్టు చెప్పింది. చాలా సంతోషం అనిపించింది. ఇప్పటికే జిల్లాస్థాయిలో సుమారుగా 25 వరకు ఉత్తమ క్రాఫ్ట్ టీచర్ అవార్డులను అందుకున్నా. అయినప్పటికీ ఈ అవార్డు నాకు ఎంతో సంతృప్తిని ఇచ్చింది.

సృజనాత్మకతకు ఇదొక పునాది

ఒకప్పుడు పాఠశాలల్లో క్రాఫ్ట్ టీచర్లు ఉండేవారు. ఇప్పుడు క్రాఫ్ట్ అన్న మాటే పాఠశాలల్లో వినిపించడం లేదు. ప్రభుత్వాలు నెమ్మదిగా ఆ పోస్టులను రద్దు చేశాయి. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి పెరగడానికి క్రాఫ్ట్ ఎంతో ఉపయోగపడుతుంది. వారిలో నైపుణ్యాన్ని పెంపొందిస్తుంది. విద్యార్థులు కాగితంపై గీత గీయాలంటే స్కేలు లేకుండా గీయలేరు. అదే క్రాఫ్ట్, డ్రాయింగ్ నేర్చుకుంటే దాని అవసరం లేకుండానే గీయగలుగుతారు. ఫ్రీహ్యాండ్ ఆర్ట్ (పరికరాలు లేకుండా)ను విద్యార్థులు అలవాటు చేసుకోవాలి. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు క్రాఫ్ట్ ఒక సాధనమని ప్రభుత్వాలు గుర్తించాలి."

జాతీయ టీటీ పోటీలకు కేకేఆర్ విద్యార్థిని ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 2 : గుజరాత్‌లోని వడోదరలో ఈనెల మూడు నుంచి ఏడో తేదీ వరకు జరుగనున్న 63వ స్కూల్ గేమ్స్ టెబుల్ టెన్నిస్ చాంపియన్ పోటీలకు పోరంకిలోని కేకేఆర్ సంవిద విద్యాపీఠ్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థిని పి.దింపిల్ హనీష ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సిహెచ్.వెంకట్రావు మంగళవారం ఓ ప్రకటన పేర్కొన్నారు. జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్ అండర్-17 బాలికల విభాగంలో రాష్ట్ర జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు ఆయన సంతోషం వ్యక్త పరిచారు. అలాగే కేకేఆర్ స్కూల్‌లో చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనీషకు శిక్షణ ఇచ్చిన బి.శ్రీనివాస్‌ను అభినందించారు.



టెబుల్ టెన్నిస్ కోచ్‌తో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయిన దింపిల్ హనీష

క్రీడలతోనే విద్యాభివృద్ధి

- ఓఎస్‌డీ రామకృష్ణ

వన్‌టౌన్, జనవరి 2 : క్రీడలతోనే విద్యాభివృద్ధి సాధ్యపడుతుందని రాష్ట్ర క్రీడల ప్రత్యేకాధికారి పత్తిపాటి రామకృష్ణ అన్నారు. పాతబస్తీ ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల ముగింపు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరై మాట్లాడుతూ ప్రతి విద్యాసంస్థలోను రోజుకు గంటసేపు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడలతో శారీరక ఉల్లాసంతోపాటు మానసికోల్లాసం తద్వారా విద్యావ్యాప్తికి దోహదపడుతుందన్నారు. హైస్కూల్స్ కమిటీ అధ్యక్షుడు ఆర్.రామస్వామి మాట్లాడుతూ కమిటీ ఆధ్వర్యంలోని పాఠశాలలు అనేకసార్లు క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభకనబర్చిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ప్రథమ కార్యదర్శి కె.ఎల్.వి.మోహనరావు, సభ్యులు గొల్ల బాబా, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



పోటీల్లో గెలుపొందిన విజేతలతో ఓఎస్‌డీ రామకృష్ణ, పాఠశాల కమిటీ సభ్యులు

శ్రీవారి సమాచారం

తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...



ప్రత్యేక దర్శనం : జనవరి 9 నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్నాయి. జనవరి 24వ తేదీ దర్శనం టికెట్ల జారీ చేయబడవు.


కాటేజీలు : ఫిబ్రవరి 15,27,28 తేదీల్లో మాత్రమే అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం: మార్చి 3, 4 తేదీలకు బుధవారం జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకు వెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

నూజివీడు 'జన్మభూమి' రసాభాస

- డ్వాక్రా రుణమాఫీ, రేషన్‌కార్డుల మంజూరుపై ఎమ్మెల్యే ప్రతాప్ ఆగ్రహం
- టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య వాగ్వాదం



ఎమ్మెల్సీ బచ్చుల, ఎమ్మెల్యే ప్రతాప్ మధ్య వాడివేడి చర్చ



రేషన్ కార్డులు, డ్వాక్రా రుణ మాఫీలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైసీపీ, సీపీఎం శ్రేణులు

నూజివీడు టౌన్, జనవరి 2: నూజివీడు పట్టణంలో మొదటిరోజు జన్మభూమి కార్యక్రమం రసాభాసగా మారింది. మా బాధలు డ్వాక్రా రుణమాఫీ, రేషన్‌కార్డుల మంజూరు అంశంపై అంటూ స్థానిక శాసనసభ్యుడు మేకా వెంకటప్రతాప్‌అప్పారావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజివీడు విక్టోరియా టౌన్‌హాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, జేసీ విజయ్‌కృష్ణన్, జన్మభూమి ప్రత్యేకఅధికారి కె.శారదాదేవిలు ముఖ్య అతిథులుగా హాజరవ్వగా సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడారు. ఈ సందర్భంగా 'మా బాధలు చెప్పుకోవడానికి వచ్చాం, మీ ఉపన్యాసాలు మాకెందుకు... డ్వాక్రా రుణమాఫీ విషయం ఏమిటి?, నేటికీ రూపాయి కూడా మాఫీ కాని డ్వాక్రాసంఘాలు ఉన్నాయి. రేషన్‌కార్డులు ఇస్తున్నామంటున్నారు గత జన్మభూమిలో చదివిన పేర్లనే చదివి వినిపిస్తున్నారు. అసలు సమస్యలు పరిష్కారం కానప్పుడు ఈ జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించటం ఎందుకు' అంటూ ఎమ్మెల్యే ప్రతాప్‌అప్పారావు తీవ్రస్థాయిలో స్పందించారు. అందుకు మద్దతుగా నూజివీడు పట్టణ వైసీపీ కన్వీనర్ పగడాల సత్యనారాయణ, సీపీఎం నాయకులు జి.రాజు తదితరులు తమ శ్రేణులతో స్పందించటం, వీరికి మద్దతుగా సీపీఎం నాయకులు వేదికపైకి దూసుకు రావడంతో నూజివీడు జన్మభూమి కార్యక్రమం రసాభాసగా మారింది. ఇందుకు ప్రతిగా నూజివీడు మున్సిపల్ 1, 30వ వార్డు కౌన్సిలర్లు వాకా రాజ్‌కుమార్, కందిపల్లి చెన్నారావులు ఎవరికి రుణమాఫీ కాలేదో వారు మాట్లాడాలని, అంతేకాని రాజకీయపరంగా కార్యక్రమాన్ని రసాభాసగా మార్చవద్దంటూ స్పందించటం, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, ఇతర టీడీపీ శ్రేణులు వారికి మద్దతుగా ముందుకురావడంతో ఒకానొక సమయంలో జన్మభూమి వేదికవద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో నూజివీడు సీఐ రామ్‌కుమార్, ఎస్సై సి.హెచ్ రంజిత్‌కుమార్‌లు కలుగజేసుకుని ఇరువర్గాలను శాంతింపచేసేందుకు కృషిచేశారు. అయితే ఇరువర్గాలు తమవాదనను కొనసాగించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు డ్వాక్రారుణమాఫీపై వివరించేందుకు ప్రయత్నించగా ఎమ్మెల్యే ప్రతాప్, బచ్చులఅర్జునుడు మధ్య కొద్దిసేపు వాడివేడిగా చర్చా కార్యక్రమం సాగింది. చివరికి జాయింట్‌కలెక్టర్ విజయ్ కృష్ణన్ సమస్యలు ఏవైనా ఉంటే పిటీషన్ కౌంటర్లో తమ సమస్యలను చెప్పుకోవచ్చని, ప్రభుత్వ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని ఇరువర్గాలకు నచ్చచెప్పారు. అనంతరం ఐసీడీఎస్ పరిధిలో చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఎమ్మెల్యేను ఆహ్వానించగా ఈ కార్యక్రమం మీరు నిర్వహించుకోండి అంటూ జేసీ ఆహ్వానాన్ని ఎమ్మెల్యే సున్నితంగా తిరస్కరించారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి, నూజివీడు విక్టోరియా టౌన్‌హాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు ముగించారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధే టీడీపీ లక్ష్యం: బచ్చుల

నూజివీడు, జనవరి 2: రాష్ట్ర సమగ్రాభివృద్ధే తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ లక్ష్యమని, తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. మంగళవారం నూజివీడు విక్టోరియా టౌన్‌హాల్లో జన్మభూమి ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమస్యలు లేని రాష్ట్రం కావాలనేదే చంద్రబాబు లక్ష్యమన్నారు. అందుకు సంబంధించి సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో ఎన్నడూలేని విధంగా సమస్యకు జవాబుదారీ ఇచ్చేవిధంగా ఈ జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో 20,269మందికి రేషన్‌కార్డులు మంజూరు చేస్తుండగా, నూజివీడులోని 1,30 వార్డుల్లో రేషన్‌కార్డుల మంజూరుకు 200మందిని అర్హులుగా గుర్తించారన్నారు. జిల్లాలో సంక్రాంతికి 32వేలమంది పించన్లు కొత్తగా పొందుతారని, ఉపాధిహామీలో రాష్ట్రవ్యాప్తంగా 15వేలకిలోమీటర్ల రహదారులను నిర్మించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. అదేవిధంగా నూజివీడు పట్టణ అభివృద్ధికి కృషిచేసిన పాలకవర్గాన్ని అభినందిస్తున్నానని, రాజకీయాలు కేవలం ఎన్నికల వరకేనని, అనంతరం ప్రజాసేవలో అందరూ కలిసికట్టుగా నడవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే ప్రతాప్‌అప్పారావు, జన్మభూమి ప్రత్యేక అధికారి కె.శారదాదేవి, జేసీ విజయ్‌కృష్ణన్, ఆర్డీవో చెరుకూరి రంగయ్య, ఏఎస్‌డబ్ల్యూవో జి. వినుకొండమ్మ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బసవారేవతి, నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉమామహేశ్వరరావు

అర్హులందరికీ లబ్ధి

పాలనలో పారదర్శకత, పథకాలపై సమీక్ష కోసమే జన్మభూమి: మంత్రి ఉమా

చందర్లపాడు, జనవరి 2: అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు అందించడమే జన్మభూమి లక్ష్యమని జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని గుడిమెట్ల గ్రామంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ఉమా మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వ పథకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. పాలనలో పారదర్శకత, ప్రభుత్వ పథకాలపై సమీక్ష కోసమే జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంద్వారా ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరవుతుందన్నారు. కొత్త వారికి రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఇమ్రాలకు కూడా పెన్షన్లు ఇచ్చేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పేదలందరికీ పక్కా గృహాల నిర్మాణం తోపాటు ఆర్థిక ఎదుగుదల కోసం కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు వ్యవసాయానికి పలు రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, జన్మభూమి నియోజకవర్గ స్పెషలాఫీసర్ బి రామారావు, ఆర్‌డీఓ హరీష్, నోడల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, ఏఎంసీ చైర్మన్‌లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, జడ్పీటీసీ సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, కోగంటి బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ కె.వి. సాంబశివరావు, ఎంపీపీ కస్తాల రవిబాబు, శాప్ డైరెక్టర్ బండారు హనుమంతురావు, మండలటీడీపీ అధ్యక్షుడు మేకల సుధాకర్, సర్పంచ్ పొల్లా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకతతో పథకాల అమలు

కలెక్టర్ లక్ష్మీకాంతం

నందిగామరూరల్, జనవరి 2: అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండలంలోని తక్కెళ్లపాడు గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పథకాల రూపకల్పన జరిగిందని, ఆ పథకాలు సమర్థవంగా అమలు చేసేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా పథకాల అమలులో పారదర్శకత వస్తుందన్నారు. గ్రామంలోని మంచినీటిలో ఫ్లోరైడ్ ఉందని సర్పంచ్ మార్కపూడి వీరాస్వామి కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన తక్షణమే పరిక్షలు నిర్వహించాలని, గ్రామంలో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డీఎంఅండ్‌హెచ్‌ఓను ఫోన్‌లో ఆదేశించారు. గ్రామంలో పాఠశాలల గురించి ఆరా తీసిన ఆయన మండల పరిషత్ పాఠశాలలో ఫ్లోరింగ్‌ను తక్షణమే వేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన ఆయన ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం సామూహిక సీమంతాలు, భోగిపండ్లు, కుర్చీలాటలలో పాల్గొన్న కలెక్టర్ ప్రజలతో మమేకమయ్యారు. అంగన్‌వాడీ ఆధ్వర్యంలో వండిన వంటలు పరిశీలించారు. పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, ఎంపీటీసీ సభ్యుడు దాములూరి రామచంద్రరావు, ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, డీఎస్‌ఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



సామూహిక సీమంతాలు చేస్తున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం

సంక్షిప్తం



నిరసన తెలుపుతున్న వైసీపీ నేతలు ఉదయభాను, తన్నీరు, ఇంటూరి

ఇనామ్ భూములపై నిషేధం ఎత్తివేయకుంటే ఆందోళన

ఉదయభాను హెచ్చరిక

జగ్గయ్యపేట, జనవరి 2: ఇనామ్ భూముల పేరుతో జిల్లాలో 15వేల ఎకరాలలో నిషేధాన్ని విధించటం ప్రైవేట్ భూములను ప్రభుత్వం కబళించటమేనని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను ఆరోపించారు. ఒకటో వార్డు సభలో ప్రభుత్వం ప్రజాసమస్యలు పరిష్కరించటంలో విఫలమైందని ఆరోపిస్తూ నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇనామ్ భూముల అంశంతో పాటు నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పన, పక్కా గృహాలు తదితర అంశాలను పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమైంద ని ఉదయభాను ఆరోపించారు. ఆయనతో పాటు మునిసిపల్ ఛైర్మన్ ఇంటూరి రాజగోపాల్, జిల్లా వైసీపీ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు, మాజీచైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ వైసీపీ అధ్యక్ష, కార్యదర్శులు చౌడవరపు జగదీష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు రేపటి నుంచి

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 2 : దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో ఈనెల 3, 4 తేదీల్లో నాలుగో ఓపెన్ మినీ ఆర్టిస్టిక్ స్టేట్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర స్కేటింగ్ అడిషనల్ జనరల్ సెక్రటరీ దుర్గా ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలను అండర్-4 నుంచి 6, 6-8 ఏళ్ల బాల, బాలికల విభాగంలో నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు మూడో తేదీ ఉదయం క్రీడాప్రాంగణంలో హాజరు కావాలన్నారు.

అవనిగడ్డ
నియోజకవర్గం
అవనిగడ్డ ,చల్లపల్లి ,కోడూరు ,మోపిదేవి ,నాగాయలంక ,ఘంటసాల

సినిమాలు

చల్లపల్లి: కోమల: హలో, **కమల్:** ఎంసీఏ, **శ్రీలక్ష్మి:** గృహం, **అవనిగడ్డ:** వెంకటేశ్వర: హలో, **రామకృష్ణ:** ఎంసీఏ

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: జనవరి 5లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: జనవరి 3లోపు

(జనవరి 2వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

సంక్షిప్త వార్తలు



వైభవంగా శాంతి కల్యాణం

అవనిగడ్డ, జనవరి 2: స్థానిక సువర్చలా సమేత ఆంజనేయస్వామికి శాంతి కల్యాణం మంగళవారం వైభవంగా జరిగింది. విజయరాఘవ ఫణికుమార్ బ్రహ్మత్వంలో బృందావనం వేణుగోపాలం దంపతులు కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అర్చకులు డి.వెంకటరామాచార్యులు, అప్పలాచార్యులు, వాసుదేవకృష్ణ, డి.నరసింహమూర్తి పూజలు నిర్వహించగా, ఈవో గోపాలరావు పర్యవేక్షించారు. పెద్దసంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.



ఆరుద్రోత్సవం..

అవనిగడ్డ, జనవరి 2: స్థానిక రాజశేఖరస్వామి ఆలయంలో మంగళవారం ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు ఘంటసాల రాజశేఖరశర్మ ఆధ్వర్యంలో ఉత్తరద్వార దర్శనం చేయించారు. పలువురు భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఏర్పాట్లను ఈవో కె.వి.గోపా లరావు, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ సింహాద్రి రామ్‌నాథ్‌బాబు పర్యవేక్షించారు.

ఉద్యాన రైతులకు రాయితీలు

మోపిదేవి, జనవరి 2: కూరగాయలు సాగుచేస్తున్న రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీపై విత్తనాలు, యంత్ర పరికరాలు అందజేస్తున్నట్లు ఉద్యానశాఖాధికారి రాజశేఖర్ తెలిపారు. ఎకరాకు రూ.1200 చొప్పున ఐదు ఎకరాల వరకు రాయితీ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కూరగాయ పంటలు సాగు చేసే రైతులు సంఘాలుగా ఏర్పడినట్లైతే వారికి రూ.4 లక్షల విలువ చేసే టాటా ఏసీ వాహనం 50 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు చెప్పారు. దొండ రైతులు కాంక్రీట్‌తో పందిరి వేసుకున్నట్లైతే రూ.లక్ష, వెదురు కర్రలతో పందిరివేస్తే రూ.30 వేలు అందిస్తున్నామన్నారు. తైవాన్ స్ప్రేయర్, బ్యాటరీ స్ప్రేయర్, రొటోవేటర్, పవర్ వీడర్‌లకు 50 శాతం రాయితీ కల్పిస్తున్నామన్నారు. పసుపు ఉడికించే యంత్రాలు, పాలిషింగ్ డ్రమ్ములకు రాయితీలు ఇస్తున్నట్లు చెప్పారు. టమాట రైతుకు 14 బాక్సుల చొప్పున అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ధ్రువపత్రాలతో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం ఘనత చంద్రబాబుదే



పులిగడ్డలో మాట్లాడుతున్న ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

- పట్టిసీమతో డెల్టా సస్యశ్యామలం
- ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్‌కు ప్రణాళిక
- జన్మభూమి గ్రామసభల్లో బుద్ధప్రసాద్
- గర్భిణీలకు సీమంతం.. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు..

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్), జనవరి 2 : పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదులను అనుసంధానం చేసి డెల్టాకు సాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. పులిగడ్డ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభ సర్పంచ్ మండలి లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, పట్టిసీమను వ్యతిరేకించిన నేతలు పట్టిసీమ ద్వారా విడుదలవుతున్న నీటిని చూసి సిగ్గు తెచ్చుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు దరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయిని ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు ప్రకటించారు. ఇళ్ల స్థలాల సమస్యను భూసేకరణ ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక స్థోమత కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

నియోజకవర్గ ప్రత్యేకాధికారి బి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి తాళ్లూరి మోహనరావు, ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు చెన్ను వెంకటేశ్వరమ్మ, ఎండీవో సునీతాశర్మ, తహసీల్దార్ ఆసియా, విశ్వనాథపల్లి పాప ప్రసంగించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు.

గ్రామాలకు అభివృద్ధి బాట వేసింది బాబే

మాచవరం (కోడూరు), జనవరి 2 : గ్రామాలకు అభివృద్ధి బాట వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మాచవరంలో పాఠశాల వద్ద ఐదో విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా కోడూరు, నాగాయలంక మండలాల్లో సముద్రతీర ప్రాంతాల రైతులకు సాగునీరు అందించిన ఘనత చంద్రబాబుదేనన్నారు.

వి.కొత్తపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్‌లు జరుగు కరుణమయి, యలవర్తి నాంచారయ్యల అధ్యక్షతన జరిగిన గ్రామసభలో మాచవరంలో 17, వి.కొత్తపాలెంలో 15 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.

ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కార్యకర్తలు పౌష్టికాహారాన్ని తయారు చేశారు. చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. డీఎల్‌పీవో జె.సత్యనారాయణ, ఎండీవో బి.వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ నారాయణరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ రమేష్, హౌసింగ్ ఏఈ హౌస్‌బేగ్, కార్యదర్శులు వై.తాతారావు, యలవర్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంపీపీ మాచర్ల భీమయ్య, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి, పీహెచ్‌సీ వైద్యాధికారి రూబీనాముస్నాఫ్, ఆయూష్ వైద్యాధికారి కృష్ణమూర్తి, హోమియో వైద్యాధికారి రజిత, ఏపీవో రవికుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మౌలికవసతుల కల్పనకు పెద్దపీట

బొబ్బర్లంక (మోపిదేవి), జనవరి 2: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధిపథంలో నడిపిస్తూ ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించటమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని బుద్ధప్రసాద్ చెప్పారు. బొబ్బర్లంక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో అన్ని రహదారులను సిమెంట్ రహదారులుగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా సర్పంచ్‌లకు అభివృద్ధి పనులు చేసుకునే అవకాశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయన్నారు. ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకే బదలాయించటం జరుగుతుందని అన్నారు. జిల్లాలో బొబ్బర్లంక పంచాయతీ సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా ఎంపిక కాబడి అవార్డు అందుకోవటం మంచి పరిణామమన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశుప్రదర్శనను తిలకించి ఒంగోలు జాతి గిత్తల పెంపకందారు కోనేరు శివప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

సర్పంచ్ కోనేరు వెంకట బసవ సుబ్బారావు, ఎంపీటీసీ మాతంగి సుర్ఘూన్నీ, జడ్పీటీసీ మల్లిఖార్జునరావు, మండల ప్రత్యేకాధికారి ఎస్.సలీమ్, నడకుదుటి జనార్ధనరావు, రావి నాగేశ్వరరావు, యండ్రపాటి పోతురాజు, కోనేరు నాగేశ్వరరావు, ఎండీవో జె.స్వర్ణభారతి, తహసీల్దార్ జె.విమలకుమారి, కార్యదర్శి ఎన్.సాంబశివరావు, వీఆర్వో జి.పిచ్చేశ్వరరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం గ్రామసభలో మాట్లాడుతున్న చౌదరిబాబు



ఘంటసాలపాలెంలో రేషన్‌కార్డులు పంపిణీ తహసీల్దార్ శివరామకృష్ణారావు

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

ఘంటసాల, జనవరి 2 : సంక్షేమం, అభివృద్ధే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు పేర్కొన్నారు. జన్మభూమి - మా ఊరు గ్రామసభలను మండలంలో అచ్చెంపాలెం, శ్రీకాకుళం, ఘంటసాలపాలెం, దేవరకోట గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎండీవో వి.టి.రామ్‌కుమార్ సారథ్యంలో అచ్చెంపాలెం, శ్రీకాకుళం జరిగిన గ్రామసభల్లో చౌదరిబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. సర్పంచ్‌లు రెడ్డొతు రాంబాబు, తిరుమలశెట్టి భవాని, ఎంపీటీసీ సభ్యులు కాట్రగడ్డ శ్రీనివాస చక్రవర్తి, ఆత్కూరి సీతారామారాజు, ప్రత్యేకాధికారి నారాయణ, హౌసింగ్ ఏఈ శంకరరావు, కార్యదర్శి నాగమణి పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

కొత్తమాజేరు (చల్లపల్లి), జనవరి 2: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తోడుగా ప్రజలు పూర్తి సహకారం అందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు పేర్కొన్నారు.

జన్మభూమి - మా ఊరు కార్యక్రమం మండల పరిధిలోని మాజేరులో మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరు సమీక్షించి మూడేళ్లుగా సాధించిన ప్రగతిని ఎంపీపీ తెలియజేశారు. ప్రభుత్వ ఫలాలు సామాన్యులకు అందుబాటులోకి రావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు.

ప్రత్యేకాధికారి పి.సురేష్, జడ్పీటీసీ సభ్యురాలు పైడిపాముల కృష్ణకుమారి, ఎండీవో పి.వెంకటేశ్వరరావు, సర్పంచ్ మాచవరపు సునీత, ఎంపీటీసీ సభ్యురాలు బి.రూపా శిరీష, తహసీల్దార్ బి.భిక్షారావు, హౌసింగ్ డీఈ భానూజీరావు, వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, శివపార్వతీ, కార్యదర్శి సుబ్బారావు, వీఆర్వో రమణ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మాలతీదేవి - విజయలక్ష్మి పర్యవేక్షణలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు.

ఇదిలా ఉండగా, కుళాయి కనెక్షన్‌లు ఇవ్వాలనీ, ఆక్రమణలో ఉన్న చెరువును పూడిక తీయించాలని సీపీఎం నేతలు యద్దనపూడి మధు, తలుపుల భైరాగి, అన్నం గగారిన్, యార్లగడ్డ సోమయ్యలు అధికారులకు వినతిపత్రం అందించారు. శ్మశాన వాటికకు స్థలం ఏర్పాటు చేయాలని కె.అమ్మయ్య, డ్రైనేజీపూడిక తీయాలని జంధ్యం మోహనరావు, మాజేరులో ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయాలని తాతబ్బాయ్‌లు విజ్ఞప్తి చేశారు.



గర్భిణీలను ఆశీర్వదిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఘంటసాలపాలెం, దేవరకోట..

తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు సారథ్యంలో ఘంటసాలపాలెం, దేవరకోట గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, మండలంలో కొత్తగా 310 రేషన్‌కార్డులు మంజూరయ్యాయని, వాటిని జన్మభూమి గ్రామసభల్లో పంపిణీ చేస్తున్నామన్నారు. తనకు ఉపాధి కూలి మంజూరు కాలేదని ఘంటసాలపాలెంకు చెందిన గొర్రుముచ్చు తులశమ్మ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయమై ఎన్‌ఆర్‌ఈజీఎస్ టీఏ గోపాలకృష్ణ మాట్లాడుతూ కూలీల పని వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చామని, వేతనాలు నేరుగా వారి అకౌంట్లలోనే జమ అవుతాయని, పొరపాటు ఎక్కడ జరిగిందో పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. దేవరకోటలో.. జాబ్‌కార్డు ఉన్న వారందరికీ ఉపాధి పనులు సమానంగా కల్పించేలా చూడాలని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. చిల్లలవాగు డ్రెయిన్ పూడికతీత పనులు చేపట్టాలని కోరారు. సర్పంచ్‌లు సాయి వెంకటరమణ, సుమతి, ఎంపీటీసీ సభ్యులు సీతారామరాజు, ఎస్సై సత్యనారాయణ, వెంకటరామకృష్ణ, పాల్గొన్నారు. డిస్ట్రిక్ట్ ఇమిజేషన్ అధికారి పి.జె.అమృతం గ్రామసభల వద్ద ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను పర్యవేక్షించారు.

అవనిగడ్డ
నియోజకవర్గం
అవనిగడ్డ , చల్లపల్లి , కోడూరు , మోపిదేవి , నాగాయలంక , ఘంటసాల



సాఫ్ట్‌బాల్ విన్నర్స్‌కు అభినందనలు

సాలెంపాలెం (కోడూరు), జనవరి 2 : గత నెల 29, 30, 31 తేదీల్లో అవనిగడ్డలో జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల సాఫ్ట్‌బాల్ పోటీల్లో సాలెంపాలెం పాఠశాల విద్యార్థులు విన్నర్స్‌గా నిలిచారు. ఈ మేరకు మంగళవారం సాలెంపాలెం పాఠశాలలో ఆటలో ప్రతిభచూపిన కె.నళిని, ఆర్.నాగలక్ష్మి, కె.కనకదుర్గ, సిహెచ్.తనూష, ఎస్.లిఖిత, కె.నవ్య, కె.దీవెన, ప్రవళిక, పుష్పాంజలిని హెచ్ఎం ఆర్.చంద్రావతి అభినందించారు.

రహదారుల అభివృద్ధి

మన అవనిగడ్డ బృందం సభ్యుల శ్రమదానం

అవనిగడ్డ రూరల్, జనవరి 2: అధ్వాన్నస్థితిలో ఉన్న ఆరు, తొమ్మిది వార్డుల లోని రహదారులను అభివృద్ధి చేసేందుకు మన అవనిగడ్డ బృందం సభ్యులు శ్రీకారం చుట్టారు. గుంటలమయంగా ఉన్న రహదారులపై రా మెటీరియల్ తోలి చదునుచేస్తున్నారు. మహిళలు సైతం రహదారిపై ఉన్న రాళ్లను సర్దుతున్నారు. మన అవనిగడ్డ సభ్యులు గుడివాక శేషుబాబు, ఇమ్మిడిశెట్టి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



అట్టడుగు వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



గ్రామసభలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

నాగాయలంక, జనవరి 2 : అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని మండల ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఈలచెట్లదిబ్బ, నాచుగుంట, ఎదురుమొండి గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ, అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. గ్రామంలో వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిష్కరిస్తామన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిరాటంకంగా నిర్వహిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ఈలచెట్లదిబ్బ సర్పంచ్ సైకం బేబీమల్లీశ్వరి, నాచుగుంట సర్పంచ్ సైకం నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు కొక్కిలిగడ్డ ఆదిలక్ష్మి, ఎదురుమొండి సర్పంచ్ నాయుడు బాబురావు, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు కన్నా నాగరాజు, తహసీల్దార్ ఎస్.నరసింహారావు, ఎండీవో ఎ.ఎల్.ఆర్.కె.ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో పలు సమస్యలు పరిష్కరించాలని అందజేసిన అర్జీలను అధికారులు స్వీకరించారు.

హోలీఫైర్ చర్చి ప్రారంభం

నాగాయలంక, జనవరి 2: మండలంలోని పెదపాలెంలో హోలీఫైర్ చర్చిని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చి నిర్మాణానికి భూరి విరాళమిచ్చిన కర్రా వేణు దంపతులను వ్యవస్థాపకుడు మేడికొండ మరియకుమార్ నూతన వస్త్రాలతో సత్కరించారు. ఉపసర్పంచ్ మేడికొండ ప్రకాశరావు, ఎం.విజయ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

● 15వ రోజుకు ఆత్మగౌరవ దీక్షలు

నాగాయలంక, జనవరి 2 : మండలంలోని భావేదరవపల్లి, మర్రిపాలెం గ్రామాలలో ఆత్మగౌరవ దీక్షలు మంగళవారం 15వ రోజుకు చేరాయి. పరిసరాల పరిశుభ్రతపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి వీధులను ఊడ్చి పరిశుభ్రం చేశారు. మర్రిపాలెంలో వెలుగు సీసీ తుంగల విజయలక్ష్మి, సర్పంచ్ నల్లగొండ్ల చంద్రశేఖర్, కార్యదర్శి మహేష్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. భావదేవరపల్లిలో ఎంపీటీసీ బొండాడ గణపతిరావు, మాజీ సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, కార్యదర్శి కె.స్వామి, గ్రామస్థులు రహదారుల పక్కనున్న చెత్త, పెంటకుప్పలను తొలగించి ప్రజలకు అవగాహన కల్పించారు.

రామకోటిపురంలో ఫిల్టర్ బెడ్‌లకు మరమ్మతులు

రామకోటిపురం (అవనిగడ్డ రూరల్), జనవరి 2: రామకోటిపురంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ఫిల్టర్ బెడ్‌లకు కార్యదర్శి పాలేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం మరమ్మతులు నిర్వహించారు. సంపు సక్రమంగా పనిచేయకపోవటంతో పరిశుభ్రం చేశారు. రెండు రోజులుగా రామకోటిపురంవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులకు తెరపడింది.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం 14న

కోడూరు, జనవరి 2 : స్థానిక చామర్తి ప్రకాశరాయ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 14న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నారు. 1992- 93లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి కుటుంబసమేతంగా హాజరుకావాలని కమిటీ సభ్యులు మన్నె ప్రేమ్‌చంద్, మోర్ల మాణిక్యాలరావు, మన్నె ప్రేమ్‌చంద్, కేశన గోపిలు మంగళవారం తెలిపారు.

తిప్పపాలెంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శ్రమదానం

అవనిగడ్డ రూరల్, జనవరి 2: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మంగళవారం తిప్పపాలెంలో రహదారులు, పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. తొలుత ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ బి.కనకదుర్గ మాట్లాడుతూ, విద్యతోపాటు గ్రామాల్లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు విద్యార్థులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రిన్సిపాల్ సనకా నాగమునీశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి నాగరాజు, అధ్యాపకులు దిలీప్, శ్రీనివాసరావు, హెచ్ఎం బి.ప్రసాద్, మద్దాల నాగరాజు, బి.సుధాకర్‌లు పాల్గొన్నారు.



రహదారులను పరిశుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

తెలుగుభాష తియ్యదనం..

● అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



తెలుగుభాష తియ్యదనంపై విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

అవనిగడ్డ, జనవరి 2: స్థానిక డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో సినీకవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు రచించిన 'దివిసీమ శతకం' పుస్తకావిష్కరణ సందర్భంగా ప్రగతి, విద్యానికేతన్, ఎస్‌వీఎల్.క్రాంతి కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా అలరించాయి. ప్రగతి పాఠశాలకు చెందిన వేదిత చేసిన శివతాండవం నృత్యం అందరినీ అలరించింది. తెలుగుభాష తియ్యదనం అంటూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన సభికులను ఆకట్టుకుంది. వేదిత బృందం ప్రదర్శించిన బృందావనమాలి మా ఇంటికీ రావోయి అనే శాస్త్రీయ నృత్యాన్ని వేదిత ప్రదర్శించింది.

కాగా, సభాప్రాంగణానికి చాగంటి కోటేశ్వరరావు రాగానే విద్యార్థులు పూలను చల్లి సాదర స్వాగతం పలికారు.



బృందావనమాలి మా ఇంటికి రావోయి.. శాస్త్రీయ నృత్యంలో పాల్గొన్న విద్యార్థులు

సంక్షిప్త వార్తలు



మినుము పంటను పరిశీలిస్తున్న ఏవో మురళీకృష్ణ

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

ఘంటసాల, జనవరి 2: మినుము పంటపై ఆశించి తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏవో మురళీకృష్ణ రైతులకు సూచించారు. మంగళవారం ఘంటసాలపాలెం, కొత్తపల్లి, తాడేపల్లి గ్రామాలలో సాగు చేస్తున్న మినుము పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రస్తుతం మినుముపైరును లద్దె పురుగు ఆశించిందన్నారు. దీని నివారణకు క్లోరోఫైరిఫాస్ 500 ఎం.ఎల్ లేదా ట్రైజోపాస్ 400 ఎం.ఎల్ ఏదొక మందును పిచికారి చేయాలన్నారు. ఆకుముడత, ఎండు తెగులు, బూడిద, తుప్పు తెగుళ్ల ఆశించే అవకాశమున్నందున రైతులు అనుదినం పర్యవేక్షిస్తూ తమ పంటలను కాపాడుకోవాలన్నారు.

విద్యార్థులకు బహుమతులు

చల్లపల్లి, జనవరి 2: 2016-17 విద్యాసంవత్సరంలో స్థానిక ఎస్సార్‌వై ఎస్పీ హైస్కూల్‌లో 6-10వ తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఎల్ఐసీ అవనిగడ్డ వారు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. మంగళవారం మధ్యాహ్నం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నారాయణరావు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా శ్రమించాలని కోరారు. ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు, హైస్కూల్ ఇన్‌చార్జ్ భూపాల్, ఏబీఎం శ్రీకాంత్, డీవోలు బాషా,సాయిరాం కిరణ్ పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి రూ.7.76 కోట్లు

అవనిగడ్డ, జనవరి 2: నియోజకవర్గ పరిధిలో రహదారుల నిర్మాణాలకు ఆర్అండ్‌బీ శాఖ నుంచి రూ.7.76 కోట్ల నిధులు మంజూరైనట్లు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. అవనిగడ్డ-లింగారెడ్డిపాలెం రహదారికి రూ.1.76 కోట్లు, గుడివాడ, చల్లపల్లి, కొత్తపాలెం రోడ్లలో పులిగడ్డ నుంచి నాగాయలంక మండలం టి.కొత్తపాలెంకు రూ.2 కోట్లు, కొడాలి టూ వెలివోలు, వెలివోలు టూ నడకుదురు వరకు రూ.4 కోట్లు మంజూరయ్యాయన్నారు.

ప్రకృతికి.. కాలుష్య కాటు



ప్రసంగిస్తున్న సుభాష్ పాలేకర్



భోజనం చేస్తున్న మహిళా రైతులు



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న రైతులు

- రసాయనిక ఎరువులు, పురుగుమందులతో చేటు
- అనావృష్టికి ఇదీ ఓ కారణం
- సేంద్రియం పేరుతో రైతులను దోచుకుంటున్న సంస్థలు
- శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

గుంటూరు, జనవరి 2, (ఆంధ్రజ్యోతి): వాతావరణ కాలుష్యానికి రసాయన ఎరువులు, పురుగు మందులే ప్రధాన కారణమని పెట్టుబడి లేని సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురు బైబిల్ మిషన్ గ్రౌండ్‌లో మంగళవారం ప్రకృతి సేద్యంపై మూడో రోజు శిక్షణ తరగతులు కొనసాగాయి. పాలేకర్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల వ్యర్థ పదార్థాలను పంట పొలాల్లో దగ్ధం చేయడం వల్ల ఆ పొగ గాలిలో కలిసి తేమ శాతం తగ్గి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నట్లు చెప్పారు. ఢిల్లీ, హరియాణా ప్రాంతాల్లో రైతులు ఈ విధంగా చేయడం వల్ల వాతావరణ కాలుష్య సమస్య వచ్చిందన్నారు.

సేంద్రియం పేరుతో మోసం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని కొన్ని సంస్థలు సేంద్రియ పేరుతో రైతులను మోసగిస్తున్నట్లు చెప్పారు. సహజ వనరుల ద్వారానే వివిధ రకాల పంటల్లో చీడపీడలను నివారించుకోవచ్చన్నారు. అందుబాటులో ఉన్న సహజ వనరులను ఉపయోగించుకోవడమే పెట్టుబడి లేని వ్యవసాయం అన్నారు. జాతీయ స్థాయిలో ప్రకృతిసేద్యం అమలుచేస్తున్న రైతులు అన్ని విధాలుగా బలపడినట్లు చెప్పారు. కేరళలో కూడా సకాలంలో వర్షాలు రావడం లేదన్నారు. వాతావరణంలో సమతుల్యత లోపించడం వలనే ఈ సమస్యలు వచ్చాయన్నారు.



హాజరైన ప్రకృతి సేద్యం ఉద్యోగులు

రైతుల్లో అవగాహన పెంచాలి

ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహన పెంచాలని వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.రాజశేఖర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి లేని ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రకృతి సేద్యం విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లాల వారిగా కొన్ని ప్రాంతాలను దత్తత తీసుకొని ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. వ్యవసాయశాఖ సలహాదారుడు పెండేకంటి విజయ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి సేద్యం వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. శిక్షణా తరగతుల్లో ప్రకృతి సేద్యం డీడీ సుబ్బారావు, వ్యవసాయ శాఖ జేడీ విజయ భారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం జిల్లా అధికారి రామ్మోహన్ తదితరులు ప్రసంగించారు. జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత భవనం జయరామిరెడ్డి (తాళ్లూరు), జీడీసీసీబీ విశ్రాంత మేనేజర్ పట్టాభి, సీపీఎం జిల్లా మాజీ కార్యదర్శి ఈదా మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆచరిస్తే పోలా..

'ఏ పెట్టుబడి పెట్టకుండా పంటలు పండుతాయంటున్నారు.... ఇది సాధ్యమేనా... సాధ్యమైతే... శాస్త్రవేత్తలు, విశ్వవిద్యాలయాలు ఎందుకు...?' అంటూ కొందరు రైతులు ప్రశ్నించారు. సుమారు నాలుగు దశాబ్దాల నుంచి వ్యవసాయ రంగంలో కొనసాగుతున్న రైతులు అనేక మం ది తమ అనుభవాలను చర్చల్లో వెలిబుచ్చుతున్నారు. పాలేకర్ విధానాల ప్రయోగం చేసి ఎకరమో, రెండు ఎకరాల్లో వేద్దామంటే నష్టం వస్తే ఎవరు భరిస్తారని పిల్లలు ప్రశ్నిస్తున్నట్లు వృద్ధులు తెలిపారు. దీనికి పెట్టుబడి లేదు.. ముందు కొద్ది పంటలు వేసి మంచి ఫలితాలు వస్తే దశల వారిగా దీనిని పెంచుకోవచ్చు.. అంటూ కొంత మంది చెప్పారు.



ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్

శిక్షణకు ఐటీ రంగ యువకులు..

ఈ శిక్షణ తరగతులకు ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఐటీ రంగం నిపుణులు హాజరయ్యారు. వీరంతా ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకొని శిక్షణలో పాల్గొన్నారు. అమెరికా, ఇంగ్లండ్ ఇతర ప్రాంతాల్లో ఎంఎస్ పూర్తిచేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నవారు పెట్టుబడిలేని వ్యవసాయం చేస్తామంటూ ముందుకురావడంపై సీనియర్ రైతులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు.

మంగళవారం ఉదయం అల్పాహారం బాగోలేదంటూ కొందరు రైతులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశా రు. దీంతో ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల్లో నాణ్యతను పాటిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు. కొంతమంది మహిళలు సైతం భోజన ఏర్పాట్లపై పెదవి విరుస్తున్నారు.

'ప్రకృతి సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు ఆ శాఖ ప్రభుత్వ సలహాదారుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి పెండేకంటి విజయ్‌కుమార్ అన్నారు. రైతుకు, వినియోగదారుడుకు, భూమికి, పర్యావరణానికి మేలు జరగాలనే భావనతో పెట్టుబడి లేని వ్యవసాయంపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఆంధ్రజ్యోతితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. '2017లో లక్షా 40వేల మంది రైతులను ఈ రంగాలోకి తెచ్చి మెరుగైన ఫలితాలు సాధించాం. వరిలో 10 నుంచి 20శాతం, వేరుశనగలో 30శాతం, రాగిలో 30శాతం అధిక దిగుబడులు సాధించాం. ఈ సంవత్సరం మొదటి దశలో 5లక్షల రైతులను ప్రకృతి సేద్యంలోకి మలచాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఈ సేద్యానికి శాస్త్రీయత కల్పించాల్సి ఉంది. దీనికోసం అంతర్జాతీ, జాతీయ సంస్థలను భాగస్వామ్యం చేసి ఆదిశగా అడుగులు వేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) నిధులు ద్వారా రైతులో అవగాహన పెంచుతున్నాం. బెంగళూరుకు చెందిన అజిత్ ప్రేమ్‌జీ సంస్థ కూడా ఏపీలో ఈ రంగాన్ని మెరుగు పరచటానికి రూ.100కోట్లతో ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది..' అని వివరించారు.



ప్రభుత్వ ప్రోత్సాహం

వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారు పెండేకంటి విజయకుమార్

యూకే నుంచి వచ్చా..

ప్రకాశం జిల్లా ఉలవపాడులో ప్రాథమిక విద్య పూర్తి చేసి.. చెన్నై ఐఐటీలో చదవి యూకేలో మొబైల్ సాఫ్ట్‌వేర్‌లో పనిచేస్తున్నాను. పండుగకు మా ఊరికి వస్తే అంతా కలుషితమే. ఈ పరిస్థితిలో ఊళ్లోనే ఉండి వ్యవసాయం చేసుకుందామనుకుటున్నా. ఇంట్లోవారు వద్దంటున్నారు.. అయినా ఒప్పిస్తా. ప్రకృతి సేద్యం వల్ల కచ్చితంగా మంచి ఫలితాల ఉండటంతో పాటు కాలుష్య నివారణ ఉంటుందని బలంగా నమ్ముతున్నా.



- సీహెచ్ కోటిలింగయ్య, ఎన్నారై

11ఏళ్లు అమెరికాలో ఉద్యోగం చేశా..

మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన నేను అమెరికాలో 11ఏళ్లు ఉద్యోగం చేశా. మహబూబ్‌నగర్‌లో భూములు కొన్నా... అక్కడ ప్రకృతి సేద్యంతో వ్యవసాయం చేయాలనుకుంటున్నా. సుభాష్ పాలేకర్ పెట్టుబడి లేని వ్యవసాయ అంశాలను ఇంటర్‌నెట్‌లో పరిశీలించా. అవి ఎంతో నచ్చాయి. ఈ ఏడాది నుంచి పె ట్టుబడి లేని వ్యవసాయం చేయాలని భావిస్తున్నా.



- కే అర్జున్‌కుమార్ ఐటీ ఉద్యోగి, బెంగళూరు

గో ఆదారిత వ్యవసాయమే మేలు

వ్యవసాయంలో గోవుల పాత్ర మరవ లేనిది... దీనిని ఇస్కాన్ సంస్థ ఎప్పుడో గుర్తించింది. ఎంసీఏ పూర్తి చేసిన తరువాత ఇస్కాన్‌లో కొనసాగుతున్నా. ప్రస్తుతం చీరాల కేంద్రంలో ఉన్నా... మా సంస్థలో గో ఆధారిత వ్యవసాయ విభాగం ఉంది. దాని ద్వారా రైతుల్లో అవగాహన కల్పిస్తున్నాం. మా సంస్థ ద్వారా 108గ్రామాల్లో ఈ విధానం అమల్లో ఉంది. దీనిని మరింత వృద్ధి చేస్తాం.



- సిద్దా బలరాందాసు

కేజీ పెసలు రూ.85కు విక్రయించా..

నేను నాకున్న పొలంలో శాంపిల్‌గా అరెకరంలో పెట్టుబడి లేని వ్యవసాయ పద్ధతిలో పెసర సేద్యం చేశా. 220 కేజీల దిగుబడి అయింది. వాటిని విడిగా కేజీ రూ.85కు అమ్మా. అప్పుడు బయట మార్కెట్ ధర కేవలం రూ.40మాత్రమే. ప్రకృతి సేద్యంతో దిగుబడి పెరగటంతో పాటు నాణ్యమైన ఉత్పత్తి వచ్చింది. ఆరెకరాల్లో పెసర, అముదం, వేరుశనగ, అరటి సాగు చేస్తున్నా. కేవలం కషాయాలతోనే చీడను ఎదుర్కొన్నా. కొన్ని కషాయాలను తయారుచేసి అమ్ముతున్నాను. ప్రకృతి సేద్యంతో భూమి బాగుపడింది.



- సీహెచ్ చిన్నప్ప, అనంతపురం

పురుగుమందులపై నమ్మకం పోయింది

ఖరీదైన పురుగుమందులు వాడుతున్నా అవి పనిచేస్తాయన్న నమ్మకం పోయింది. కల్తీ, నకిలీ విత్తనాలు, ఎరువులతో ఖర్చు పెరగటం తప్పా లాభసాటి లేదు. అందుకే ప్రతకృతి వ్యవసాయం గురించి తెలుసుకుం దామని తరగతులకు వచ్చా. పద్ధతి అయితే బాగుంది. అచరణ సాధ్యమా కాదో వేచి చూడాలి.



- జంగా బసివిరెడ్డి, నిడమర్రు

ప్రేమోత్సాహంతోనే కార్యసిద్ధి

దివిసీమ శతక పుస్తకావిష్కరణలో చాగంటి



జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న చాగంటి, బుద్ధప్రసాద్ దంపతులు

అవనిగడ్డ, జనవరి 2 : ఏ కార్యక్రమం చేపట్టినా ఆ కార్యక్రమంపై పూర్తిస్థాయిలో ప్రేమతో కూడిన ఉత్సాహం ఉండాలని, అప్పుడే కార్యం సిద్ధిస్తుందని ప్రవచన సార్వభౌమ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. సినీకవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు 108 పద్యాలతో కూడిన దివిసీమ శతకం పుస్తకావిష్కరణ కార్యక్రమం మంగళవారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడాప్రాంగణంలో ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చాగంటి అనుగ్రహ ప్రవచనం చేస్తూ పుస్తక పఠనంతోపాటు నిత్యం కొద్దిసేపైనా సంస్కృతీ, సాంప్రదాయాలకు సంబంధించిన పుస్తకాలను చదివితే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఉద్బోధించారు. రచయిత జొన్నవిత్తుల మాట్లాడుతూ తరతరాలకు తెలుగుభాష జీవనదిలా ప్రవహించాలన్న తపనతోనే నేడు పలువురు కవులు ఆశిస్తున్నారని, ఆ తపనతోనే తాను గతంలో పలు పద్యాలను రచించినప్పటికీ దివిసీమ వైభవాన్ని తెలుసుకున్నానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రీడ, యువజనల ముఖ్య కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం, కూచిపూడి నాట్యారామ ఛైర్మన్ కూచిభొట్ల ఆనంద్, అమెరికాకు చెందిన డా.తోటకూర ప్రసాద్, యక్కా వెంకట్, వామరాజు సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఐఈఏ సమావేశాలతో వర్సిటీకి ఖ్యాతి

● ఇది ఏఎన్‌యూ చరిత్రలోనే ఓ మైలురాయి ● సమష్టి కృషితోనే విజయవంతం ● వైస్ చాన్సలర్ రాజేంద్రప్రసాద్





మాట్లాడుతున్న వీసీ ఎ.రాజేంద్రప్రసాద్, హాజరైన అధ్యాపకులు, పరిశోధకులు

ఏఎన్‌యూ, జనవరి 2: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం చరిత్రలో భారత ఆర్థిక సంఘం సమావేశాలు ఓ మైలురాయిగా మిగిలిపోతాయని వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. డైక్‌మెన్ ఆడిటోరియంలో మంగళశారం ఐఈఏ విజయవంత సమావేశం జరిగింది. వీసీ మాట్లాడుతూ సమష్టి కృషితోనే ఈ సమావేశాలు విజయవంతం అయ్యాయన్నారు. వర్సిటీకి ఎనలేని ఖ్యాతి లభించిందన్నారు. గత ఏడాది నాక్ ఎ గ్రేడ్, జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులు రావడం జరిగిందన్నారు. జాతీయ స్థాయిలో క్రీడల నిర్వహణలో ఉత్తమ వర్సిటీగా నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఐఈఈ సమావేశాల వియవంతంలో కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఐఈఏ సమావేశాల విజయవంతానికి కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య ఎస్.విజయరాజ్, వైస్ ఛైర్మన్ ఆచార్య పి.నరసింహారావు, కార్యదర్శి డాక్టర్ వరదరాజన్, ఐఈఏ నోడల్ అధికారి పాండదాస, జిల్లా కలెక్టర్ కోన శశిధర్, ఎస్పీ విజయరావుకు కృతజ్ఞతలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ మాట్లాడుతూ సమావేశాలకు నియమించిన కమిటీలు, సభ్యులు నియమ నిబద్ధతతో పని చేశారని కొనియాడారు. లోకల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎం.కోటేశ్వరరావు, వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఎంవిఎన్ శర్మ, గుంటూరు జిల్లా ఎకనామిక్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, నూటా అధ్యక్షులు డాక్టర్ జి.రోశయ్యలు మాట్లాడారు. అనంతరం జిల్లా ఎకనామిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆచార్య కె.రోశయ్య, ప్రిన్సిపాల్స్, ఆచార్య నూర్‌బాషా అబ్దుల్, ఆచార్య చందన్, ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఆచార్య జానకీ రామ్, వర్సిటీ పాలక మండలి సభ్యులు ఆచార్య కోడెల వెంకట్రావు, సీడీఈ డైరెక్టర్ ఆచార్య శంకరపిచ్చయ్య, ఎకనామిక్స్ విభాగపు కో ఆర్డినేటర్ కె.మధుబాబు, అన్ని కమిటీల కన్వీనర్‌లు, సభ్యులు పాల్గొన్నారు. వర్సిటీ పాలక మండలి సభులు, ఐఈఏ లోకల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎం.కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.

ఉప కారాగారం హుళక్కే!

మంగళగిరి ఉపకారాగారం మూతపడి ఎనిమిదిన్నరేళ్లు కావొస్తోంది. శిథిలావస్థకు చేరిందనే కారణంగా మూసివేసిన ఈ ఉపకారాగారానికి తిరిగి ఆధునిక భవనసముదాయాన్ని నిర్మించాలన్న యోచన ఏళ్లు గడుస్తున్నా కార్యరూపం దాల్చడం లేదు. ఇన్నేళ్లుగా తగినన్ని నిధులు లేకనే జైళ్లశాఖ మంగళగిరి సబ్‌జైలు పునర్నిర్మాణాన్ని దాటవేస్తుందని అంటున్నారు.

● ఎనిమిదిన్నరేళ్ల క్రితం మూతపడిన సబ్ జైలు ● నిరుపయోగంగా విలువైన స్థలం ● ఈ స్థలం వినియోగంపై జైళ్ల శాఖ మల్లగుల్లాలు




మూతపడిన సబ్‌జైలు ప్రధానగేటు

మంగళగిరి, జనవరి 2: మంగళగిరి.. గుంటూరు నార్త్‌జోన్ పోలీసు సబ్ డివిజన్ కేంద్రంగా వుంది. దీనికితోడు, సీనియర్ సివిల్ జడ్జి హోదా కలిగిన కోర్టులను కలిగివుంది. మంగళగిరితో పాటు తాడేపల్లి, తుళ్లూరు, తాడికొండ మండలాలకు సంబంధించిన కేసులన్నింటినీ ఈ కోర్టులలోనే విచారించాల్సివుంది. దీంతో మంగళగిరి ఉప కారాగారంలో నిత్యం యాభై మందికి తగ్గకుండా రిమాండ్ ఖైదీలు వుండాల్సి వస్తుంది. ఇంతటి ప్రాధాన్యం కలిగివున్న ఉప కారాగారాన్ని మూసివేసి ఎనిమిదిన్నరేళ్లుగా గుంటూరు జిల్లా జైలుకు తరలించేసి వూరుకున్నారు. దీంతో కక్షిదారులు, వారి తాలూకు బంధువులు, పోలీసు సిబ్బంది అనేక వ్యయప్రయాసలకు లోనుకావల్సివస్తుంది.

మంగళగిరి ఉప కారాగారం 1920 నుంచి కొనసాగుతూ వుండేది. దీనిని ఎనిమిదిన్నరేళ్ల క్రితం మూసివేశారు. ఈ కారాగారానికి సంబంధించిన 43 సెంట్ల స్థలాన్ని ఏరీతిగా ఉపయోగించుకోవాలన్న అంశమై జైళ్ల శాఖ మల్లగుల్లాలు పడుతోంది. ఇక్కడ తిరిగి నూతన భవనసముదాయంతో కూడిన ఉప కారాగారాన్ని నిర్మించాల్సిన అవసరం వున్నప్పటికీ అధికారులు ఆ యోచనను పూర్తిగా పక్కన పెట్టేశారనిపిస్తోంది. రాజధాని ఆవిర్భావం సందర్భంగానైనా ఇక్కడ తిరిగి ఉపకారాగారాన్ని యుద్ధప్రాతిపదికన నిర్మించాల్సిన ఆవశ్యకత కనిపిస్తుంది. కానీ ప్రభుత్వ ఉన్నతాధికారులు మాత్రం సబ్‌జైలు నిర్మాణం పట్ల అంతగా ఆసక్తి చూపడంలేదనిపిస్తుంది.

1920లో నాటి బ్రిటీషు ప్రభుత్వం ప్రస్తుత తహశీల్దారు కార్యాలయ ఆవరణలో చతురస్రాకార పెంకుభవనాన్ని నిర్మించి.. అందులోనే అన్ని ముఖ్య కార్యాలయాలను ఏర్పాటు చేశారు. తహశీల్దారు, ఉప ఖజానా, పోలీసుస్టేషన్, ఉప రిజిస్ట్రారు కార్యాలయాలతో పాటు భవనానికి పూర్తి ఉత్తరంగా ఉపకారాగారాన్ని ఏర్పాటుచేశారు. అప్పట్లో దీనిలో 16మంది ఖైదీలు వుండేలా ఎనిమిది సెల్‌లకు స్థానం కల్పించారు. 1988లో సిబ్బంది కోసం మరో రెండు చిన్న గదులను నిర్మించారు. వందేళ్ల చరిత్రను చేరుకునే క్రమంలో ఉపకారాగార భవనం పైకప్పుతో పాటు గోడలు కూడ శిథిలమైపోయాయి. 2009లో దీనిని సందర్శించిన న్యాయ సేవాధికారసంస్థ ప్రతినిధులు ఉపకారాగారం దుస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ దానిని మూసేయాలని సిఫారసు చేశారు. దరిమిలా 2009 మే 31న ఉపకారాగారాన్ని మూసివేసి ఖైదీలను గుంటూరు జిల్లా కారాగారానికి తరలించారు. అప్పటికే ఇక్కడి రిమాండ్ ఖైదీల సంఖ్య రమారమి 50కి చేరింది. మంగళగిరి ఉపకారాగారానికి సంబంధించి ఎప్పుడూ 40 మందికిపైగా రిమాండ్ ఖైదీలు వుంటూనే వుంటారు. వీరిని విచారణ నిమిత్తం గుంటూరు జిల్లా కారాగారం నుంచి మంగళగిరి కోర్టులకు తీసుకువచ్చి తిరిగి తీసుకువెళ్లడం భద్రత దృష్ట్యా పోలీసులకు తలకుమించిన భారంగా మారింది. దీనిని పునర్నిర్మించాలని భావించిన జైళ్లశాఖ నూతన భవన నిర్మాణానికి రూ1.05కోట్లు ఖర్చు కాగాలవని అంచనాలను తయారుచేయించి ప్రభుత్వానికి నివేదించింది. ఆ తర్వాత దీనికి 2011లో రూ.15 లక్షల వ్యయంతో మరమ్మతులు జరిపించి పునఃప్రారంభించాలని కూడ అధికారులు నిర్ణయించారు. అంతలోనే ఉమ్మడిరాష్ట్రంలో మంగళగిరితో పాటు మరో నాలుగు చోట్ల ప్రత్యేక మహిళా సబ్‌జైళ్లను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. అనివార్యమైన రాష్ట్ర విభజనతో ఆ ప్రతిపాదనలు తిరిగి బుట్టదాఖలయ్యాయి. రెండు, మూడు నెలల కిందట ఈ స్థలంలో జైళ్లశాఖ రాష్ట్రపరిపాలనా కార్యాలయం కోసం నాలుగు అంతస్తుల భవనం నిర్మించాలని ప్రతిపాదించారు. తాజాగా ఆ ప్రతిపాదనలను ఉపసంహరించుకుని దానిని విజయవాడలో నిర్మిస్తున్నారు. ఎప్పటికప్పుడు ఏదోకదానిని నిర్మించాలని ప్రతిపాదించడం... మళ్లీ వాటిని విరమించుకోవడం మామూలైపోయింది. ఈ విలువైన స్థలాన్ని ఏరీతిగా వినియోగించుకోవాలనే విషయమై జైళ్లశాఖ ఇంకా తర్జనభర్జనలు పడుతూనే వుంది. కానీ ఇక్కడ తిరిగి ఉపకారాగారాన్నే నిర్మిస్తే సబబుగా వుంటుందని కక్షిదారులు కోరుతున్నారు.





చరిత్రకు తాళాలు..

మొగల్రాజపురం(విజయవాడ), జనవరి 2: మొగల్రాజపురంలోని గుహలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. సిద్దార్థ కళాశాల జంక్షన్ వద్ద, బోయపాటి మాధవరావు రోడ్డు మలుపులో, శివగిరి కొండకువెళ్లె దారిలో, మధు కళామండపం వద్ద, రెడ్ సర్కిల్ వద్ద ఉన్న గుహలు ఎప్పుడు చూసినా తాళాలు వేసే ఉంటున్నాయి. ఈ గుహలు కేంద్ర పురావస్తు శాఖ పరిధిలో ఉండడం వల్లే ఈ పరిస్థితి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ గుహలు ఏ కాలం నాటివి, సందర్శన వేళలు ఎప్పుడు అనే వివరాలతో బోర్డులు ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని సందర్శకులు కోరుతున్నారు.



పుస్తక మహోత్సవంలో నేడు

● సీవీ సాహిత్యవేదికపై..
◆ మధ్యాహ్నం 3.00 గం. :
● సాహితీ సదస్సు
'సాహితీ సృజనలో స్త్రీలు' ప్రసంగాలు
◆ సాయంత్రం 6 - 7 గం. మధ్య :
తెలుగు భాషా చరిత్ర సదస్సు, శతవసంతాల తెలుగు కథ
◆ రాత్రి 7-8 మధ్య : 'పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకావిష్కరణ
● అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై..
◆ సా. 6 గంటలకు : విద్యార్థులకు చిత్రాల ఆధారంగా కథా రచన పోటీలు


క్రిస్టల్స్ ఖనిజాలు


క్రిస్టల్స్ పిరమిడ్లు


భలే భలే క్రిస్టల్స్

క్రిస్టల్ ఖనిజాలను ఎప్పుడైనా చూశారా? స్టాల్ నెంబర్ 5లో శ్రీ క్రిస్టల్స్ వారు వీటిని అందుబాటులో ఉంచారు. ఇవి వజ్రాల వలే ధగధగలాడుతున్నాయి. క్రిస్టల్ ఖనిజాలను సానబెట్టి తయారు చేసిన బాల్స్, పిరమిడ్లను ప్రదర్శించారు.



క్రిస్టల్ పొడితో తయారు చేసిన బొమ్మలను చూపిస్తున్న నిర్వాహకురాలు

చే జీవిత పుస్తకాలు

చే బొమ్మలంటే యువతకు ఒక క్రేజ్. అందుకే టీ షర్టులు మొదలు బైకుల వరకు అన్నింటి మీదా చే బొమ్మలు కనిపిస్తుంటాయి. అయితే చే గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. చే గువేరా.. లాటిన్ అమెరికా విప్లవ వీరుడు.. స్ఫూర్తినిచ్చే ఈయన జీవిత కథ సులభంగా అర్థమయ్యేలా మినీ పుస్తకాలు పుస్తక మహోత్సవంలో సందడి చేస్తున్నాయి.



ఆంధ్రజ్యోతి
కృష్ణా
బుధవారం 3, జనవరి 2018




మళ్లీ మళ్లీ తెరిచి చూసుకునే కానుక పుస్తకం మాత్రమే..
- గ్యారిసన్ కైలర్

పుస్తక పరిచయం

యశోబుద్ధ

మనకు తెలియని యశోధర కథ



యశోధర సిద్ధార్థుని భార్య. ఆమె బాలింతగా ఉండగా ఓ రాత్రి.. ఏడు రోజుల పసివాడు రాహులుడితో నిద్రిస్తుండగా సిద్ధార్థుడు బుద్ధత్వం కోసం మహాభినిష్క్రమణం చేశాడు. మనకు యశోధర గురించి తెలిసింది ఇంత వరకే. ప్రపంచంలోని జీవులన్నింటి పట్లా దయగలవాడు.. శత్రువులను సయితం ప్రేమించగల సిద్ధార్థుడు తాను ప్రేమగా ప్రేమించే యశోధరను, లోకమే చూడని పసిబిడ్డను వదిలి వెళ్లడం సాధ్యమేనా?.. ఈ ప్రశ్నల నుంచి పుట్టినదే 'యశోబుద్ధ' నవల. ఈ లోకమంతా నిండి ఉన్న దుఃఖానికి హేతువును కనుగొనేందుకు సత్యాన్వేషణ సాధించినవాడు, నాలుగు గోడల మధ్య మగ్గిపోతున్న స్త్రీలు ఆధ్యాత్మిక మార్గంలో ప్రవేశించేందుకు అవకాశం కల్పించినవాడు బుద్ధుడు. ఇదంతా యశోధర సహకారం లేకుండానే సాధ్యమ యిందా? అతడు ఆ మార్గంలో నడిచేందుకు ఆమె ఎలా సహకరించింది? శాంతిని కాంక్షించే బుద్ధుడు కత్తులు దూసుకుంటున్న శత్రువుల మధ్య నిలబడి భయంకరమైన యుద్ధాన్ని నిలువరించడం వెనుక యశోధర చూపిన తెగువ ఎటువంటిది? సమస్త భోగాల మీదా అసహనంతో ఉన్న బుద్ధుడు భార్యా బిడ్డల బంధం గురించి ఆలోచనలో పడినపుడు ఆమె ఏమి చెప్పి అతనిని జ్ఞానాన్వేషణలో సాగమని ప్రోత్సహించింది? తెలుసుకోవాలంటే యశోధర వ్యక్తిత్వాన్ని పరిచయం చేస్తూ, ఆద్యంతం ఆసక్తిగా సాగే 'యశోబుద్ధ' నవల చదివి తీరాల్సిందే. స్త్రీవాద కోణం నుంచి ఎన్నో నవలలను, కథలను.. మనకు అందించిన ప్రముఖ రచయిత్రి ఓల్గా రచించిన ఈ నవల పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని **ప్రజాశక్తి, విశాలాంధ్ర, నవోదయ** మరికొన్నిస్టాల్స్‌లో ఈ నవల లభ్యమవుతోంది.

ధర : రూ.100

-సిటీడెస్క్, విజయవాడ

29వ విజయవాడ పుస్తక మహోత్సవం
నవ్యాంధ్ర పుస్తక సంబరాలు




పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని స్టాల్స్‌లో విద్యార్థులు





రెండో రోజూ అదే ఆదరణ

▸▸ పుస్తక మహోత్సవాన్ని సందర్శిస్తున్న వారిలో విద్యార్థులు, యువకులే ఎక్కువ

విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : 29వ పుస్తక మహోత్సవంలో రెండోరోజైన మంగళవారం కూడా విద్యార్థులు, యువతీ యవకుల అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయత్రం ఐదు గంటల నుంచి విద్యార్థులు స్టాల్స్ వద్ద బారులు తీరారు. వీరితో పాటు 40 నుంచి 50 సంవత్సరాల లోపు వారు అధికంగా కనిపిస్తున్నారు. తొలిరోజు 35 వేల నుంచి 40 వేల మంది సందర్శకులు రాగా, రెండో రోజు 60 వేల మంది వరకు వచ్చి ఉంటారని అంచనా వేస్తున్నారు.

గతంలో కంటే ఈ సారి విద్యార్థులు, వివిధ రకాల పోటీ పరీక్షలకు హాజరయ్యే వారు పెరగారు. వివిధ రకాల పోటీ పరీక్షలకు శిక్షణ పొందే వారు ఈ పుస్తక ప్రదర్శనకు వచ్చి చరిత్ర, విజ్ఞానం, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను కొనుగోలు చేయడం పట్ల ఆసక్తి కనపరుస్తున్నారు. ఇక్కడ కొలువు తీరిన విభిన్న పుస్తకాలు వారిలో పుస్తకాభిమానం పెంచడానికి దోహద పడుతున్నాయి. ప్రధానంగా పుస్తక మహోత్సవంలో కేజీ నుంచి పీజీ వరకు అకడమిక్ బుక్స్ కొలువుతీరాయి. సులభ తరమైన విశ్లేషణతో వేలాది పుస్తకాలు అందుబాటులోకి రావడంతో వాటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి కనపరుస్తున్నారు. ఇక ప్రాంగణంలో దాదాపు 300 స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండో రోజు కూడా సందర్శకుల్లో అధిక భాగం యువతే కనిపించారు.

సాహిత్య విమర్శను అభ్యుదయ మార్గం పట్టించిన సీవీ

▸▸ ప్రజాసాహితి సంపాదకులు రవిబాబు

విజయవాడ కల్చరల్, జనవరి 2 : తెలుగు కవిత్వాన్ని, సాహిత్య విమర్శను అభ్యుదయ మార్గంలో పునరుజ్జీవింపజేసిన కవి సీవీ (చిత్తజల్లు వరహాలరావు) అని ప్రజాసాహితి సంపాదకులు కొత్తపల్లి రవిబాబు అన్నారు. పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని సీవీ సాహిత్య వేదికపై మూడో సదస్సుగా సీవీ సాహిత్యంపై సమీక్ష జరిగింది. సీవీ మార్క్సిజం, లెనినిజం, ప్రపంచ దృక్పథం కలిగిన రచయిత అన్నారు. ఒక భావ విప్లవం కోసం హేతువాద, నాస్తిక వాద రచనలు, దళిత రచనలు, స్త్రీ వాద రచనలు చేశారన్నారు. ఆయన రచనలు ముఖ్యంగా 1960-70లలో భావ విస్ఫోటనంలా వెలవడ్డాయన్నారు. సుమారు 30 వరకు పుస్తకాలు వెలవరించిన సీవీ చరిత్ర పరిశోధకుడుగా భారతదేశంలో వర్ణ, కుల వ్యవస్థలపైన, మనుధర్మ శాస్త్రంపైన రచనలు చేశారన్నారు. ఆయన నాస్తిక వాదని కొందరు, హేతువాదని కొందరు, దళిత వాదని కొందరు అంటారని, అవేవీ సరైనవి కాదని, ఆయన మార్క్సిస్టు అనేది మాత్రమే నిజమన్నారు. ఈ సదస్సులో ఉషారాణి, ప్రొఫెసర్ ఎన్.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


సీవీ సాహిత్య సదస్సులో మాట్లాడుతున్న కొత్తపల్లి రవిబాబు, అంజయ్య, ఉషారాణి తదితరులు

సందర్శకుల మాట

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : పుస్తకాలు చక్కటి వ్యక్తిత్వానికి దోహదపడతాయని విద్యార్థులను ఆ దిశగా తీర్చిదిద్దటానికి పుస్తక మహోత్సవం ఎంతగానో బీజం వేస్తోందని సందర్శకులు అభిప్రాయపడుతున్నారు. పుస్తక పండగ ప్రారంభం కావటంతోనే సందర్శకుల సంఖ్య పెరిగింది. విద్యార్థులు, అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. వారితో కలసి పాఠశాలల ఉపాధ్యాయులూ వస్తున్నారు. వారిని ఆంధ్రజ్యోతి పలకరించగా.. తమ అభిప్రాయాలను ఇలా వ్యక్తీకరించారు.

చక్కటి వ్యక్తిత్వానికి పుస్తకాలు



పిల్లలు చక్కటి వ్యక్తిత్వాన్ని అలవరుచుకునేందుకు పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయి. పిల్లల్ని బుక్ ఫెస్టివల్‌కు తీసుకువెళితే ప్రయోజనకరంగా ఉంటుందని భావించి మా స్టూడెంట్స్‌ను ఇక్కడికి తీసుకు వచ్చాం. ఇక్కడ ఉన్న పుస్తకాలన్నింటి గురించి తెలుసుకోవటానికి ప్రతి బుక్ స్టాల్ వద్దకూ తీసుకువెళుతున్నాం. అప్పుడే వారికి నచ్చిన పుస్తకాలను ఎంపిక చేసుకుంటారు. స్టాల్స్ అన్నీ తిరగటం వల్ల వారికి ఆసక్తి కూడా పెరుగుతుంది.

- ఏ నాగిని, టీచర్

లైబ్రరీ ఏర్పాటుకు అవసరమైన పుస్తకాలు కొంటున్నాం



పుస్తకం పట్ల పిల్లలకు ఇప్పటి నుంచే జిజ్ఞాసను కల్పించాల్సిన అవసరం చాలా ఉంది. మంచి చదువు నేర్పించటమే కాదు ! చక్కటి వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నప్పుడే ఆ చదువుకు సార్థకత లభిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని పిల్లల కోసం ఎంతో దూరం నుంచి మరీ వచ్చాం. ఈ ఎగ్జిబిషన్‌లో మొత్తం మేము 400 వరకు పుస్తకాలను కొనాలని నిర్ణయించాం. వీటిలో చాలా వరకు ఏమేమి కొనాలో టీచర్లను సంప్రదింపులు చేసి పాఠ్యాంశాలు, చారిత్రక అంశాలకు సంబంధించిన పుస్తకాలను ఎంపిక చేశాం. విద్యార్థులకు ఇష్టమైన పుస్తకాలను, వారు ఎంపిక చేసిన పుస్తకాలను కూడా కొనుగోలు చేస్తాం. వీటన్నింటితో మా స్కూల్‌లో ఒక లైబ్రరీ ఏర్పాటు చేస్తాం.

- సీతాంజలి, ఎన్టీఆర్ స్కూల్ ప్రిన్సిపల్, చల్లపల్లి

సంస్కృత భాష పట్ల ఆసక్తితో వచ్చా



నేను గ్రాడ్యుయేషన్ చేశాను. పుస్తక మహోత్సవం ఏర్పాటు చేసిన విషయం తెలుసుకుని వచ్చాను. సంస్కృత స్టాల్ ఆకట్టుకుంది. పది రోజుల్లో సంస్కృత భాషలో మాట్లాడటం అన్నది చిన్న విషయం కాదు. సంస్కృత భాష నేర్చుకోవటం అంటే సామాన్య విషయం కాదని అంటారు. కానీ సులభంగా నేర్చుకోవచ్చని తెలిసి నేనే ఆశ్చర్యపోయాను.

- బి.దుర్గ సందర్శకురాలు

సినీ ప్రముఖుల చరిత్రపై మరిన్ని పుస్తకాలు రావాలి



సినీ ప్రముఖులకు సంబంధించిన చరిత్రపై మరిన్ని పుస్తకాలు రావాలి. కథల పుస్తకాలు, నవలలు, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు తెలుగులో ప్రచురించి తీసుకురావాలి. ఆటపాటల పుస్తకాలు, ఆడుతూ, పాడుతూ చదువుకునే పుస్తకాలు వస్తే చిన్న పిల్లలకు చదువు పట్ల ధ్యాస పెరుగుతుంది.

- మనోజ్ఞ, ఏడవ తరగతి, విజయవాడ

డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలి



విజయవాడ పుస్తక ప్రదర్శనలో ఏ స్టాల్ ఎక్కడ ఉంది.. అందులో ఎలాంటి పుస్తకాలు ఉన్నాయో వివరాలు తెలిపే డిస్‌ప్లే బోర్డులు స్టాల్స్ వారీగా ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేస్తే మంచిది. నేషనల్ ట్రస్టు బుక్ స్టాల్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరం. అందులో వివిధ భాషల్లో తర్జుమా చేసిన పుస్తకాలు చాలా ఉంటాయి. అవి ధర కూడా తక్కువగా ఉంటాయి. ఎక్కువ మంది కొని చదవగలుగుతారు. అటువంటి పుస్తకాలు ఏర్పాటు చేసే దిశగా పుస్తక మహోత్సవ కమిటీ కృషి చేయాలి.

- డాక్టర్ విమల, డాక్టర్ పద్మలత

మనసులో మాట

యువతను ఆలోచింపజేసే సాహిత్యం రావాలి

▸▸ ఆంధ్రజ్యోతితో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు వెంకట నారాయణ



విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : సమాచారం తెలుసుకోవడానికి ఎన్నో రకాల ఆన్‌లైన్ మాధ్యమాలు వచ్చాయి. అయినా పుస్తక ప్రేమికులు తగ్గలేదు. నవలలు, టీవీలు రానప్పుడు విపరీతంగా అమ్ముడు పోయేవి. అది కాస్త దూకుడు తగ్గినా మేధావుల కథలు, చరిత్రకు సంబంధించిన అంశాలు, విజ్ఞానం, సాంఘిక శాస్త్రం, ప్రముఖ జాతీయ నేతల చరిత్ర, సినీ ప్రముఖుల జీవిత చరిత్రలు చదవడానికి ఇప్పటికీ, ఎప్పటికీ పాఠకులు ఇష్టపడుతున్నారు. పుస్తకం చదివితే వచ్చే జ్ఞానం ఎందులోనూ రాదు. పుస్తక ప్రేమికులను పెంచాలంటే ఇలాంటి పుస్తక ప్రదర్శనలు పల్లె వాతావరణానికి దగ్గరగా ఏర్పాటు చేయడం మంచిది. ఇటీవల కాలక్షేపం కోసం పుస్తకాలు చదివే వారు బాగా తగ్గిపోయారు. జ్ఞానం, సమాజ వికాసం గురించి తెలుసుకోవాలనే జిజ్ఞాస ఉన్న వారు సీరియస్‌గా పుస్తకాలు చదువుతున్నారు. మేధావి వర్గాలకు సంబంధించి వారి జీవిత చరిత్రలు తెలియజెప్పే పుస్తకాలు తెలుగులో విరివిగా రావాలి. సామాన్య భాషలో పల్లెటూరి ప్రజలకు అర్థమయ్యే భాషలో వివిధ రకాల పుస్తకాలను ప్రచురించి తీసుకొస్తే ఎవ్వరైనా చదవడానికి ఆసక్తి కనపరుస్తారు. ఇప్పటికీ చే గువీరా మీద ఎన్నో ప్రచురణలు వచ్చినా పాఠకుల్లో ఆదరణ తగ్గలేదు. విపరీతంగా అమ్ముడుపోతున్నాయి. యువత సమాజం వైపు ఆలోచించే విధానం రావాలి. నవలలు చదవడంలో క్రేజ్ తగ్గింది.

ఆంగ్ల సాహిత్య భాండాగారం 'జైకో'


జైకో పబ్లిషింగ్ హౌస్ స్టాల్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఆంగ్ల సాహిత్యానికి కేంద్రం జైకో పబ్లిషింగ్ హౌస్. మనకు స్వాతంత్ర్యం రాక పూర్వమే ప్రచురణ సంస్థగా ఆవిర్భవించిన జైకో పబ్లిషింగ్ హౌస్ ఈ ఏడాది కూడా బుక్ ఫెస్టివల్‌లో స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ప్రాపంచిక ఆంగ్ల సాహిత్యం అంతా ఈ స్టాల్‌లో లభ్యమవుతోంది. 1946లో ఈ ప్రచురణ సంస్థ ఏర్పడింది. జై అంటే విక్టరీ అని హిందీలో అర్థం. ఈ సంస్థ వ్యవస్థాపకులు జమన్ షా. ఈ సంస్థను బుక్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీగా తీర్చిదిద్దింది ఆయనే. ఈ సంస్థ వెలువరించిన పుస్తకాలు స్టాల్ నెంబర్ 157లో లభిస్తాయి. కశ్మీర్ నామా, మోర్యా రే, ట్రస్ట్ మీ నాట్, యోధా, వెనిజెన్స్ ఆఫ్ ఇంద్ర, ది డార్క్‌నెస్ బిఫోర్ డాన్, ఆఫ్ నోబు ల్ బ్లడ్, మామా తందూరి, షేర్‌లాక్ హోమ్స్ వంటి రచన లు ఇక్కడ ప్రముఖంగా ఉన్నాయి. సెల్ఫ్‌హెల్ప్ కేటగిరీలో అసుర మార్గ్, దస్ స్పోక్ చాణక్య, రామాయణ, దిస్ వే ఈజ్ ఈజీయర్ డాడ్, ది గోల్డెన్ కోడ్, ఛేంజ్ మీ, ఆఫ్ ది కార్పొరేట్ బస్, ఫ్యూచర్ మల్టిప్లయర్, బ్రేక్ ఫ్రీ ట్రస్ట్, ఫ్రీడమ్, లెజండరీ, వర్క్ లెస్ డూ మోర్, వై పాజిటివ్ థింకర్స్ హావ్ ది పవర్, డిస్కవర్ యువర్ ట్రెజర్ వంటి పుస్తకాలు లభిస్తున్నాయి. ఇవి కాక నిత్య జీవితంలో మానవ సంబంధాలకు సంబంధించిన రచనలు కూడా ఇక్కడ కొలువు తీరాయి. పాపులర్ సైన్స్, బిజినెస్ పుస్తకాలు కూడా బుక్ స్టాల్‌లో హల్‌చల్ చేస్తున్నాయి.



సదస్సులో మాట్లాడుతున్న డొక్కా మాణిక్యవరప్రసాద్

సామాన్యుల్లో తెలుగు సజీవం

▸▸ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్

విజయవాడ కల్చరల్, జనవరి 2 : తెలుగు భాష దళిత, పేదవర్గాల్లో బతికి ఉన్నదని ఎమ్మెల్సీ డొక్కామాణిక్య ప్రసాద్ అన్నారు. స్వరాజ్య మైదానంలోని పుస్తక మహోత్సవ వేదికపై మంగళవారం నిర్వహించిన 'తెలుగుభాష-వికాసం' సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేస్తూ, ఉన్నత ధనిక వర్గాల్లో ఆంగ్ల భాష ప్రభావం అధికంగా ఉందన్నారు. అచ్చమైన తెలుగుభాష వాగ్గేయకారుల సాహిత్యంలో బతికి ఉన్నదని, సంగీతాభ్యాసం ద్వారా వారి శిష్యపరంపర అచ్చ తెలుగును బతికిస్తున్నారన్నారు. తెలుగుభాష చనిపోయిందని, శవం చుట్టూ చేరి మనం బతకాలి, బతకాలి అంటూ బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు భాషాభివృద్ధి అంటూ చేసే ప్రసంగాలు నమ్మవద్దన్నారు. వాటిని సాధించుకునే దిశగా ప్రజలు కృషి చేయాలన్నారు. మరో వక్త చోరగుడి జాన్సన్ 'తెలుగు భాషావికాసానికి మీడియా / జర్నలిజం చేయూత' అనే అంశంపై ప్రసంగిస్తూ, దృశ్యం కంటే వార్త, వ్యాఖ్య అధికంగా ఉండకూడదనేది సిఎన్‌ఎన్ నియమం అన్నారు. పాఠ్యాంశాల కంటే పత్రికలు, మీడియాలో వచ్చే కథనాలే విద్యార్థులను అధికంగా ప్రభావితం చేస్తాయన్నారు. తెలుగు భాషాభివృద్ధి, భాషా వికాసం మీడియాపై చాలావరకు ఆధారపడి ఉందన్నారు. రచయిత వాసిరెడ్డి నవీన్ తెలుగు భాష వికాసంలో సాహిత్య పాత్రపై ప్రసంగించారు. ఆధునిక భావజాలానికనుగుణంగా, భావవ్యక్తీకరణ చేసే స్థాయికి భాష ఎదగాలన్నారు. 1800 సంవత్సరాల క్రితం రచనలకు, నేటి రచనలకు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. నేడు వ్యవహారిక భాషలో రచనలు రావాలనేది అందరి ఆకాంక్ష అని, పరభాష పదాలు తెలుగుభాషలోకి ఎన్ని తెచ్చుకుంటున్నామో, పరభాషల్లో ఎన్ని తెలుగుపదాలు నిలిచిఉన్నాయో గమనించాలన్నారు. రావిశారద 'గ్రంథాలయ పునరుద్ధరణ ఆవశ్యకత' అంశంపై ప్రసంగించారు. స్వాతంత్ర్యం రాకముందు గ్రంథాలయాల వైభవం గొప్పగా ఉండేదన్నారు. గ్రంథాలయాలపైన నేడు ప్రభుత్వానికి ఆసక్తిలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకంటే ముందు ప్రజలే పట్టించుకోని పరిస్థితి ఉందన్నారు. నానాటికి గ్రంథాలయాల స్థితి దిగదుడుపుగా మారిందన్నారు. మళ్లీ గ్రంథాలయ ఉద్యమం రావాలన్నారు. ప్రతి ఊర్లో పౌరగ్రంథాలయం ఏర్పాటు కావాలన్నారు. డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి 'తెలుగుభాష-శాసన సాహిత్యం'పై మాట్లాడుతూ తెలుగుశాసనాలు, శాసన లిపికి సంబంధించి ప్రతితరగతిలో పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టాలన్నారు. ప్రముఖ రచయిత బండ్ల మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సామల రమేష్ బాబు కూడా ప్రసంగించారు.

మహనీయుల జీవితం ఆదర్శం కావాలి

విజయవాడ కల్చరల్, జనవరి 2 : మనిషి తనని తాను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడం కోసం వివేకానంద, బుద్ధుడు లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ రచయిత గుమ్మా సాంబశివరావు అన్నారు. వి.శ్రీనివాసరావు రచించిన ఏ థింకింగ్ హార్ట్ ఆంగ్ల రచనను తాడికొండ ఎమ్మెల్యే శ్రావణకుమార్ ఆవిష్కరించారు. అనంతరం గుమ్మా సాంబశివరావు పుస్తకాన్ని సమీక్షిస్తూ, వివేకానంద, జిడ్డు కృష్ణమూర్తి వంటి మహనీయుల భావాల సారాంశాన్ని ఈ పుస్తకంలో ఉంచారన్నారు. ఒక వ్యక్తి తనని తాను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కావల్సిన సూత్రాలు, ఆరోగ్య ఉన్నతి కోసం, ధన సంపాదన కోసం, జ్ఞాన సంపాదన కోసం చేయవల్సిన కర్తవ్యాన్ని ఈ పుస్తకం చెప్తోందన్నారు. విశాఖపట్నం ఆదాయ శాఖ కమిషనర్ మధువాణి, జిల్లా ఉపాధి కల్పనాధికారిణి హిమబిందు, సామాజికాధికారి రమేష్ చంద్ర బెనర్జీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


ఏ థింకింగ్ హార్ట్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తాడికొండ శ్రావణ్ కుమార్, గుమ్మా సాంబశివరావు, మధువాణి తదితరులు

[redacted] వార్తలు

ఎన్‌ఎంసీని సమ్మతించం

- కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గంట పాటు ఓపీలు బంద్
- ఐఎంఏ వైద్యులు, ప్రభుత్వ వైద్యులు, జూనియర్ డాక్టర్ల ర్యాలీ

విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ)కు బదులు నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్‌ఎంసీ)ను కేంద్రం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ విజయవాడలో మంగళవారం పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమయింది. ప్రభుత్వ వైద్యుల సంఘం, ఇండియన్ మెడికల్,



ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఎన్‌ఎంసీ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న మెడికల్ విద్యార్థులు

జూనియర్ డాక్టర్ల అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఐఎంఏ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో విజయవాడ చాప్టర్ అధ్యక్షుడు ఎంఎస్‌సీ బోస్ మాట్లాడుతూ, కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఎన్‌ఎంసీ విధానంలో పేదలకు వైద్యం కరువవుతోందని స్పష్టం చేశారు. నాలుగున్నర సంవత్సరాలు ఎంబీబీఎస్‌ను చదివిన వైద్య విద్యార్థులు కూడా ఎంతో నష్టపోనున్నారని చెప్పారు. ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పి.వి. రమణమూర్తి మాట్లాడుతూ, ప్రస్తుతం కేంద్రం ప్రవేశపెడుతున్న ఎన్‌ఎంసీ విధానంలో ఆయుర్వేద, హోమియో చదివిన వారు ఒక ఏడాది బ్రిడ్జ్‌కోర్సు చదివితే, ఎంబీబీఎస్‌తో సమానంగా పరిగణించి సర్టిఫికెట్లు ఇవ్వనున్నారని, జూనియర్ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ స్వామి మాట్లా డుతూ, కొత్త విధానంలో ఎంబీబీఎస్ సీట్లు ప్రభుత్వం నుంచి ప్రైవేట్ పరమవు తాయన్నారు. ఈ బిల్లును ప్రజాప్రతి నిధులు వ్యతిరేకించాలని ప్రభుత్వ వైద్యుల సంఘం డిమాండ్ చేసింది. ఐఎంఏ నాయకులు రసిక్ సంఘ్వి, ఎం రవీంద్రనాథ్, బోయపాటి మల్లిక, బి.రామ్ ప్రసాద్, పీఎంసీ నాయుడు. విద్యార్థి సంఘం నాయకులు మౌళికృష్ణ , అనురాగ్‌రెడ్డి, బద్రి పాల్గొన్నారు.



గరుడ వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు



శ్రీవారి కల్యాణంలో పాల్గొన్న దంపతులు



ఆయుర్‌హోమం నిర్వహిస్తున్న వేదపండితులు



జేసీపీ రమణకుమార్‌ను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

నిత్యోత్సవ మూర్తికి సువర్ణ పాదపద్మారాధన

- గరుడ వాహనంపై దర్శనమిచ్చిన స్వామి వారు
- రెండో రోజు కల్యాణంలో వెయ్యి మంది దంపతులు

విజయవాడ కల్చరల్, జనవరి 2: నిత్యోత్సవ మూర్తి వేంకటేశ్వరస్మామి గరుడ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. పటమట రైతు బజారు ఎదురు గా ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శ్రీలక్ష్మి శ్రీనివాస వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాలలో భాగంగా రెండవ రోజు పల్లకీని గరుడ వాహనం ఉంచి ఆ వాహనంపై సర్వాలంకరకృతుడైన వైకుంఠ నాథున్ని అధిష్టించారు.

● సువర్ణ అష్టాదశ పాదపద్మారాధన

తిరుమలలో మంగళవారం ఆరు గంటలకు రెండవ అర్చనగా 108 బంగారు అష్టదళ పద్మాలతో విరాట్టుకు ప్రత్యేక అర్చన నిర్వహించారు. విష్ణు సహస్రనామాలతో స్వామి వారిని పూజిస్తూ 108 పుష్పాలతో స్వామివారికి ఈ కైంకర్యం నిర్వహించారు. ఈ సేవలో భక్తులు నయనానందకరంగా శ్రీస్వామిని దర్శించుకుని తరించారు. కార్యక్రమంలో గరిమెళ్ల నాని, దూపగుంట్ల శ్రీనివాస్, కృష్ణారావు, ఉదయగిరి శ్రీనివాసులు, మానేపల్లి లక్ష్మికుమారిలు పాల్గొన్నారు.

● సహస్ర దీపాలంకరణ సేవ

సర్వాలంకార భూషితులై ఉభయదేవేరి సమేత శ్రీమలయప్ప స్వామి సాయంత్రం కొలువు మంటపంలో సహస్రదీపకాంతులు మధ్య ఊంజల్ సేవ జరుపుకున్నారు. శ్రీవారికి మొదటిగా "పంచకజ్జాయం" నివేదన చేసి తరువాత వేదపారాయణ పఠనం, అన్నమాచార్య, పురందరదాసు కీర్తనల ఆలాపన, నాదస్వర సంగీతం, నర్తకీమణుల నృత్యాంశాల మధ్య స్వామివారికి నాద, వేద, నాట్యార్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీవారికి నక్షత్ర హారతి, కర్పూర నీరాజన సమర్పణ చేశారు. ప్రాంగణం ఎనిమిది దిక్కులలోనూ కర్పూర నీరాజనాన్ని సమర్పించారు.

● తోమాల సేవ

అర్చకులు తులసి మాలలతో ప్రబంధానుసంధానం చేస్తూ "సాయిత్తురుళా శ్రీశైలేశ దయపాత్రం" అని ప్రారంభించగా, శయన మంటపంలో ఉన్న అధ్యాపకులు సుస్వరంగా ప్రబంధ సేవాకాలం పారాయణ చేశారు. ఉదయం తోమాల సేవలో శ్రీఆండాళ్ విరచితమైన 'తిరుప్పావై' తోండరడిప్పొడి ఆళ్వార్ రచించిన "తిరుప్పళ్లియెళ్లుచ్చి" "తిరుప్పళ్ళాండు" (పెరియాళ్వార్) తదితర పాశురాలను పఠించారు. లైఖానస అర్చకస్వామి సన్నిధిలో శ్రీవారికి వేదమంత్ర పురస్కారంగా తోమాల సేవకు సంబంధించిన ఉపచారాలు సమర్పించారు. గర్భాలయంలోని శ్రీవారి పంచమూర్తులకు ఇతర దేవతామూర్తులకు పూల దండలతో అలంకరణ నిర్వహించారు.

● తెల్లజిల్లేడుతో ఆయుర్హోమం

ఆరోగ్యానికి సూర్యుడు కారణభూతుడు. అందుకే సూర్యునికి ప్రీతికరమైన అర్కపత్రం (తెల్లజిల్లేడు)ను ప్రధాన ద్రవ్యంగా వినియోగించి ఆయుర్హోమం నిర్వహించారు. ఆయుర్ దైవత్సంతో హవనం (హోమం) చేసి దిగ్దేవాతాహవనం, అనంతరం పార్వకామికాహవనం నిర్వహించారు. మోదుగా, రావి, వరిపేలాలు, బియ్యపు పిండి, మంగళ ద్రవ్యాలతో ఈ హోమం నిర్వహించారు. వీటితో పాటు నిత్యోత్సవంలో భాగంగా శ్రీదేవి భూదేవితో శ్రీవారికి కల్యాణం నిర్వహించారు. రెండో రోజు వెయ్యి మంది దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక ప్రసాదాలను పుచ్చుకున్నారు. అన్న సంతర్పణ నిర్వహించారు.

శ్రీవారిని దర్శించుకున్న జాయింట్ సీపీ

లోక హితం కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని జాయింట్ సీపీ బి.వి.రమణకుమార్ అన్నారు. ధార్మిక కార్యక్రమాల వలన సమాజంలో మంచి ప్రవర్తన పెరుగుతోందన్నారు. రాజధాని అభివృద్ధికి ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితులు ఆశీర్వచనలు అందించారు.

ఆధ్యాత్మిక వైభవం... దివిసీమ శతకం

- 108 పద్యాలను బెలూన్లపై రాసి ఆకాశంలోకి ఎగురవేసి ఆవిష్కరించిన చాగంటి కోటేశ్వరరావు

అవనిగడ్డ, జనవరి 2: దివిసీమ సంస్కృతీ, ఆధ్యాత్మిక వైభవాన్ని కళ్లకు కట్టినట్లుగా దివిసీమ శతకం రూపుదిద్దుకున్నట్లు ప్రవచన సార్వభౌమ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రముఖ సినీ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వ రరావు రచించిన 'దివిసీమ శతకాన్ని' ఆయన ఆవిష్కరించారు. అవనిగడ్డ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో దివిసీమ శతకంలో రచించిన 108 పద్యాలను బెలూన్లపై రాసి వాటిని ఆకాశానికి అంకితం చేశారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఘంటారావం చేస్తుండగా, చాగంటి కోటేశ్వరరావు బెలూన్లు



అవనిగడ్డలో అనుగ్రహభాషణ చేస్తున్న ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు



దివిసీమ శతకం పద్యాలను ఆకాశానికి అంకితం చేస్తున్న చాగంటి, జొన్నవిత్తుల, బుద్ధప్రసాద్, సుబ్రహ్మణ్యం

ఆకాశానికి ఎగురవేసి ఆవిష్కరించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న చాగంటి పుస్తకంలోని శతక విశ్లేషణ అర్థవివరణ చెప్పి సభికులను ఆకట్టుకున్నారు. జొన్నవిత్తుల దివిసీమపై అద్భుతమైన శతక పద్యాలను రాసి ఎనలేని కీర్తి ప్రతిష్టలు మూటగట్టుకున్నారన్నారు. దివిసీమలోని మోపిదేవి క్షేత్రాన్ని శతకంలో అత్యద్భుతంగా వర్ణించి ఈ ప్రాంత వైభవాన్ని బాహ్య ప్రపంచానికి చాటారన్నారు. ఇలాంటి శతక గ్రంథానికి ప్రేరకులైన ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ధన్యుడయ్యారన్నారు. జొన్నవిత్తుల రాసిన చివరి పద్యంలో తాను ఓంకారంగా మారతానని అనటం కవి అంతర్యాన్ని ఆవిష్కరిస్తుందన్నారు. జొన్నవిత్తుల కలం నుంచి మరెన్నో రచనలు రావాలని ఆయన ఆకాంక్షించారు.

కార్యక్రమంలో శతక రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ తరతరాలకు తెలుగు భాష జీవనదిలా ప్రవహించాలన్నారు. ఈ శతకాన్ని పౌర్ణమి రోజున ఆవిష్కరిస్తున్నందుకు ఆనందం, ఆహ్లాదానికి సంకేతమన్నారు. చాగంటి కోటేశ్వరరావు అమృతహస్తాలతో శతకాన్ని ఆవిష్కరించినందుకు నా జీవితం ధన్యమైందన్నారు. దివిసీమపై శతకం రాయమని మండలి బుద్ధప్రసాద్ కోరినప్పుడు ఆసువుగా నాలుగు పద్యాలు చెప్పానన్నారు. ఆ శతకాన్ని ఆకాశానికి అంకితమిస్తానని చెప్పగా, మండలి సంతోషించి తనను వెన్నుతట్టారన్నారు. దివి అంటే ఆకాశమని, నేను రాసిన పద్యాలు భువి నుంచి దివికి పంపటం కొత్త ఊహగా భావించానన్నారు. ఉత్తరాంధ్ర శతకాన్ని రాసి సముద్రుడికి, కృష్ణానదిపై శతకం రాసి కృష్ణానదికి, కోనసీమపై శతకం రాసి వాయుదేవునికి అంకితమిచ్చానన్నారు. ఇప్పుడు సరికొత్తగా దివిసీమపై శతకం రాసి ఆకాశానికి అంకితమివ్వటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దివిసీమలో పుట్టిన కళాకారులు, మహాత్ముల దివిసీమ ఘన చరిత్రకు అక్షర రూపమిచ్చి శతక పద్యాలతో అందించటం, ఆకాశానికి అంకితమివ్వటం జొన్నవిత్తులకే సాధ్యమైందన్నారు.

రాష్ట్ర క్రీడ యువజన శాఖ ముఖ్యకార్యదర్శి ఎల్.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు దివిసీమ శతకాన్ని రాయటం నూతన సంవత్సరం చక్కని కానుకగా అందించారన్నారు. కూచిపూడి నాట్యారామ ఛైర్మన్ కూచిభొట్ల ఆనంద్ మాట్లాడుతూ ఈ శతకం ఆవిష్కరణలో పాల్గొనటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. డాక్టర్ తోటకూర ప్రసాద్ (అమెరికా), యక్కా వెంకట్ (అమెరికా), వామరాజు సత్యమూర్తి (సింగపూర్), అన్నవరపు రామస్వామి (అమెరికా), ప్రముఖ శతావధాని డాక్టర్ పాలపర్తి శ్యామలా నంద ప్రసాద్, కోడూరు రామ్మూర్తి (ఆస్ట్రేలియా), డాక్టర్ అజయ్ (ఆస్ట్రేలియా), ఉపసభాపతి సతీమణి విజయలక్ష్మీతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, సాహితీ ప్రియులు హాజరయ్యారు. కొండవీటి ఈశ్వరరావు, సనకా పూర్ణచంద్రరావు, దుట్టా ఉమామహేశ్వరరావులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

బర్ధన్ స్ఫూర్తితో లౌకికవాద పరిరక్షణ

- ద్వితీయ వర్ధంతి కార్యక్రమంలో రామకృష్ణ

గవర్నర్‌పేట, జనవరి 2: దేశంలో లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగతనేత ఏబీ బర్ధన్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ప్రతిజ్ఞ చేశారు. సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం దాసరి భవన్‌లో బర్ధన్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమం జరిగింది. పార్టీ నగర సమితి కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షత వహించారు. బర్ధన్ చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామకృష్ణ మాట్లాడుతూ ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన బర్ధన్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి వామపక్ష పార్టీలు బయట నుంచి మద్దతు తెలియజేసిన సమయంలో సమన్వయ కమిటీలో బర్ధన్ కీలకపాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో నేతలు జల్లి విల్సన్, రావుల వెంకయ్య, జి.ఓబులేసు, కేవీవీ ప్రసాద్, ఎం. యలమదరావు, పి. దుర్గాభవాని, అక్కినేని వనజ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశంలోకి డి.వై దాస్

- చాలాకాలంగా కాంగ్రెస్‌కు దూరం
- వైసీపీలో చేరేందుకు ప్రయత్నించి విఫలం
- పామర్రులో పలు ప్రాంతాల్లో పచ్చ జెండాలతో

దాస్‌కు స్వాగతం పలుకుతూ బ్యానర్లు

తోట్లవల్లూరు, జనవరి 3: పామర్రు మాజీ ఎమ్మెల్యే డీవై దాస్ టీడీపీలో చేరేందుకు దాదాపు రంగం సిద్ధం అయినట్లు ఆయన అనుచరులు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్‌లో ఆయన చాలా కాలంగా క్రియాశీలక బాధ్యతలు నిర్వహించక పోవడంతో పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా తోట్లవల్లూరు మండలం మాజీ ఎంపీపీ మొవ్వా మోహన్‌రావుని నియమించిన విషయం విదితమే. ఆయన టీడీపీ లేదా వైసీపీలో చేరతారని అనేక ఊహాగానాలు బయలుదేరాయి. వైసీపీలో చేరేందుకు చేసిన ప్రయత్నాలను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె. పార్థసారథి అడ్డుకున్నారని ప్రచారం జరిగింది. దీంతో ఆయన టీడీపీలో చేరేందుకు గట్టి ప్రయత్నాలు చేసి పార్టీ పెద్దలతో చర్చలు జరిపారని, పార్టీ 90 శాతం లైన్ క్లియర్ అయ్యిందని దాస్ అనుచరులు చెపుతున్నారు.



తోట్లవల్లూరులో పసుపు రంగులో డీవై దాస్ అనుచరులు ఏర్పాటు చేసిన బ్యానర్

దాస్ ఈజ్ బ్యాక్ అంటు పసుపు రంగు బ్యానర్లు

దాస్ ఈజ్ బ్యాక్ పేరుతో డిసెంబర్ 31న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పామర్రు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బ్యానర్‌లు ఏర్పాటు చేశారు. ఈ బ్యానర్‌లు పసుపు రంగుతో ఉన్నాయి. మండలంలోని ఆయన అనుచరులు యాకమూరు, తోట్లవల్లూరు గ్రామాల్లో ఈ బ్యానర్‌లను ఏర్పాటు చేశారు.

ఆయన టీడీపీలో చేరటం ఖాయమని అనుచరులు చెపుతున్నారు. ఒకవేళ దాస్ టీడీపీలో చేరితే ఆయనకు ఎటువంటి స్థానం కల్పిస్తారోనని ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. రాబోయే ఎన్నికల్లో పామర్రుకు టికెట్ ఇచ్చే విషయంలో కల్పనకు దాసు పోటీ ఇచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కల్పన భర్త దేవీప్రసాద్‌కు బాపట్ల ఎంపీ టికెట్ ఇస్తే, దాస్‌కు పామర్రు టికెట్ ఇచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులంటున్నారు. తోట్లవల్లూరులో పసుపు రంగులో డీవై దాస్ అనుచరులు ఏర్పాటు చేసిన బ్యానర్లతో ఆయన టీడీపీలో ప్రవేశిస్తారనే విషయం స్పష్టమవుతోందని పామర్రు వాసులు భావిస్తున్నారు.

రాష్ట్రంలో 175 సీట్లు టీడీపీవే

- ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆశాభావం



గుడివాడ టౌన్, జనవరి 2 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫలితాలు తెలుగుదేశంకు అనుకూలంగా ఉంటాయని రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు 25 పార్లమెంట్ సీట్లు కైవసం చేసుకుంటుందని ప్రభుత్వ విప్ జన్మభూమి - మా ఊరు నియోజకర్గ పరిశీలకుడు ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. దొండపాడు సభలో పాల్గొన్న అనంతరం జడ్పీ అతిథి గృహంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ పేదరికం లేని సమాజ నిర్మాణమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. చంద్రన్న కానుకలు, చంద్రన్న బీమా, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వివాహాలకు ప్రభుత్వం రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం టీడీపీ అన్నారు. రైతాంగానికి ఉపయోగపడే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఆపడానికి కేంద్రానికి లేఖలు రాశారని, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలను రొచ్చుగొట్టారని ఆరోపించారు. నదుల అనుసంధానం ప్రపంచరీతిలో మైలు రాయన్నారు.. విధానాలపై మాట్లాడాలని ప్రతి అభివృద్ధిని అడ్డుకుంటూ ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా విమర్శించడమే జగన్ పనిగా పెట్టుకున్నారన్నారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టెకించే సత్తా ఉన్న నేత చంద్రబాబునాయుడేనని ప్రజలు నమ్ముతున్నారని గుడివాడ అర్బన్‌బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి) అన్నారు. 45 లక్షల మందికి పెన్షన్‌లు ఇస్తున్నారనీ, ఐదో విడత జన్మభూమిలో మరో 3 లక్షలు పెన్షన్‌లు ఇవ్వనున్నామన్నారు. సమావేశంలో జోగా బాలకృష్ణ, మహ్మద్‌ఖాశిం తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ రద్దు యోచన అనైతికం

- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు పాట్లూరి గంగాధరరావు

గుడివాడ, జనవరి 2 : వైద్య విధాన ప్రక్రియలో పెనుమార్పులు చేసేందుకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రద్దు చేసి దాని స్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసేందుకు కేంద్రం యత్నించడం అనైతిక చర్య అని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొట్లూరి గంగాధరరావు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఐఎంఏ హాల్‌లో మంగళవారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ ప్రభుత్వ కాలంలో ఏర్పడిన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడిందన్నారు. 1956లో చేసిన కొన్ని మార్పులతోనే ఇప్పటికీ దేశంలో మెడికల్ కౌన్సిల్ పనిచేస్తుందన్నారు. కొంతమంది రాజకీయ ప్రముఖుల లబ్ధికోసమే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దుచేసి నేషనల్ మెడికల్ కమిషన్ ఆఫ్ ఇండియాను 25 మంది సభ్యులతో ఏర్పాటు చేసి పార్లమెంట్‌లో చట్టం చేయడానికి ప్రయత్నించడంపై ఐఎంఏ తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తోందన్నారు. సమావేశంలో ఐఎంఏ వైద్యుడు ఎం భవానిశంకర్, సోమూరి వెంకట్రావు, వల్లూరిపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి శిక్షణ కోర్సులు 18 నుంచి

ఉంగుటూరు, డిసెంబరు 2 : ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఈనెల 18 నుంచి కొత్తగా మూడు స్వయం ఉపాధి శిక్షణ కోర్సులను ప్రారంభించనున్నట్లు స్వశక్తి డైరెక్టర్ పి.శివకుమార్ తెలిపారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్ ఆవరణలో ఆంధ్రాబ్యాంకు, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సం యుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వశక్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతీ, యువకులకు కొత్తగా మూడు కోర్సులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సుకు మహిళలు 18 నుంచి 35 ఏళ్లు, పదో తరగతి అర్హత కలిగిన వారు అర్హులన్నారు. శిక్షణ కాలం 45 రోజులు. సెల్‌ఫోన్ సర్వీసింగ్ కోర్సుకు పదో తరగతి అర్హత ఉండాలన్నారు. గార్మెంట్ మేకింగ్ కోర్సుకు ఐదో తరగతి, ఆపై అర్హత కలిగిన యువతులు అర్హులన్నారు.

దివ్యాంగులకు శుభవార్త

ఉచితంగా కాళ్లు, చేతుల అమరిక

పటమట, జనవరి 2 : నిరుపేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులకు నూతన పరిజ్ఞానంతో తయారు చేసిన తేలికపాటి విదేశీ కృత్రిమ కాళ్లు, చేతులు ఉచితంగా అమరుస్తారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల నాలుగో తేదీ ఉదయం 9 గంటలకు గవర్నర్‌పేటలోని పుచ్చలపల్లి సుందరయ్య పార్టీ ఆఫీసులో జరుగుతుంది. ఓఎన్‌జీసీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా వీరవసంత అంగ వికలాంగుల యువజన సంఘం అధ్యక్షుడు మల్లెల లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిబిరానికి వచ్చేవారు తమ రేషన్, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్లు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

ఇక్కడ ఐరిస్ ఉత్తుత్తే

- ఐరిస్ ఆధారంగా జీతాల బిల్లులు రాయడం లేదు
- సమయ పాలన పాటించని సిబ్బంది
- చోద్యం చూస్తున్న అధికారులు
- ప్రభుత్వాసుపత్రిలో పరిస్థితి ఇది

ప్రభుత్వాసుపత్రి, జనవరి 2 : విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది సమయపాలన కోసం ప్రవేశపెట్టిన ఐరిస్ నామ్‌కే వాస్తేగా మారింది. పర్యవేక్షణ లేక ఎవరిష్టం వచ్చినట్లు వారు వస్తున్నారు. కొందరు సిబ్బంది ఐరీస్ వేసి బయట పనులు చక్కబెట్టుకుంటున్నారు. పలు వార్డుల్లో రోగులకు సేవలు సకాలంలో అందడం లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి.. రోగులకు వైద్య సేవలందుతున్నాయో లేదో పర్యవేక్షించాల్సిన ఒక అధికారి వేరొకరిని తనిఖీలకు పంపిస్తున్నారు. వారు ఇచ్చిన రిపోర్టులనే తన రిపోర్టులుగా చూపడం పరిపాటిగా మారింది. ఒకసారి ఐరిస్ వేసిన తరువాత మరలా బయటకు వెళితే చర్యలు తీసుకుంటామని అధికారులు గతంలో చెప్పారు. అందుకు అనుగుణంగా ప్రతి ప్రవేశ ద్వారం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నెలలు గడుస్తున్నా ఇది అమలు కాలేదు. ఇప్పటికైనా అధికారులు సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని, రోగులకు సకాలంలో సేవలందేలా కృషి చేయాలని పలువురు రోగుల సహాయకులు కోరుతున్నారు.


ఐరిస్ ఇలా నమోదు చేయాలి (ఫైల్)

అమలు జరుగుతోంది

ఐరిస్ విధానం ఆసుపత్రిలో అమలు జరుగుతోంది. దీనిని పర్యవేక్షించేందుకు ఒక నోడల్ ఆఫీసరును నియమించాం. ఐరిస్ హాజరు ప్రకారం జీతాలు రాయడం లేదు. రాయమని ప్రభుత్వ ఉత్తర్వులు ఏమీ లేవు.

- చక్రధర్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్

[redacted] **క్రీడా వార్త**

దక్షిణ మండల క్రికెట్ చాంపియన్‌కు కృష్ణా వర్సిటీ జట్టు


ఆర్గనైజింగ్ సెక్రటరీ నయ్‌శేఖర్, కోచ్ సాంబశివరావుతో ఎంపికైన జట్టు

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 2 : ఆంధ్రా వర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల మూడో తేదీ నుంచి విశాఖలో జరగబోయే దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనేందుకు కృష్ణా వర్సిటీ, ఎన్టీఆర్ యూనివర్సిటీ జట్లు సిద్ధమయ్యాయి. ఈ విషయాన్ని కృష్ణా విశ్వవిద్యాలయం క్రీడల కార్యదర్శి ఎన్ .శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వర్సిటి స్పోర్ట్స్ బోర్డు సెక్రటరి ఇ.త్రిమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణా వర్సిటీ జట్టుకు ఎల్. వినయ్‌శేఖర్, ఎం. సాంబశివరావులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, కోచ్‌లుగా కె. చంద్రశేఖర్ మేనేజర్‌గా వ్యవహరించ నున్నారని శ్రీనివాసరావు తెలిపారు. జట్టులో పాల్గొనే క్రీడాకారుల వివరాలను ఆయన వెల్లడించారు.

జట్టు వివరాలు


సిహెచ్. కౌశిక్, వై.ప్రమోద్, పి. సాయిపూర్ణ, కె.ఆకాష్ (పిబిఎస్ కళాశాల, విజయవాడ), టి.శివకుమార్, ఎం.ఎస్. నిఖిల్ నాయుడు, ఎం.శ్రీనివాస్, ఎ.సుసన్ కీర్త్, డి.ఉత్తమ్‌సాయి (నలంద డిగ్రీ కళాశాల, విజయవాడ), జి.అవినాష్ బాబు (కె.వి.ఆర్.స్పోర్ట్స్, విజయవాడ), ఎస్. సాయిపవన్ (ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ డిగ్రీ కళాశాల, విజయవాడ), పి.రవితేజ, కె.లవరాజా (కేబీఎన్ కళాశాల, విజయవాడ), డి.విక్టర్ ప్రభాకర్ (కె.వి.ఎస్.ఆర్. స్పోర్ట్స్, విజయవాడ), ఎం.సోమశేఖర్ (ఎఎన్ఆర్ కళాశాల, గుడివాడ), బి.ఎన్. రంగా (నోబెల్ కళాశాల, మచిలీపట్నం)లు ఎంపికయ్యారు.

ఎన్టీఆర్ వర్సిటీ క్రికెట్ జట్టు


వర్సిటీ సిబ్బందితో ఎంపికైన క్రికెట్ జట్టు

ఎన్టీఆర్ వర్సిటీ క్రికెట్ జట్టు జట్టుకు సిబర్ డెంటల్ సైన్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్.ఎం.ఇర్ఫాన్ కోచ్‌గా వ్యవహరించనున్నారని ఎన్టీఆర్ వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరి ఇ.త్రిమూర్తి తెలిపారు.

● కె.వెంకటసాయిరామ్, కె.ఆకాష్ (సిదార్థ మెడికల్ కళాశాల, విజయవాడ), ఆర్. గౌతమ్, ఎస్..వి.ఎస సందీప్, జి.హర్ష సాయికృష్ణ (ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల, చినకాకాని), ఎం.మహేష్, సిహెచ్. పాండురంగారెడ్డి (ఆలం మెడికల్ కళాశాల, ఏలూరు) ఎంపికయ్యారు. పి.ఆర్. రోహిత్ (రంగరాయ మెడికల్ కళాశాల, కాకినాడ), జె.ఎఫ్.ప్రిజన్ రోజ్ (కస్తూరి మెడికల్ కళాశాల, అనంత ఫురం), ఎల్.గోఖల్ సాయి బాలాజీ, కె.అశ్విత్ (జిఎస్ఎల్ మెడికల్ కళాశాల, రాజమండ్రి), జి.సంతోష్‌రావు (కోనసీమ మెడికల్ కళాశాల, అమలా పురం), ఆర్. హరిచరణ్, కె.సాయి గోపినాధ్ (కాటూరి మెడికల్ కళాశాల, చినకోడూరు పాడు), ఎస్.వి.ఎస్.షణ్ముఖ్ (ఆంధ్రా మెడి కల్ కళాశాల, విశాఖపట్నం), ఎంపికయ్యారు.



రోబో స్పెషల్ పోలీస్

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నపుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మర్రివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మర్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్‌అథ్‌మ ▶ ....
2. ర్‌నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్‌బ ▶ ....
4. అథ్‌మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథ : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్ వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू

ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



[redacted] వార్తలు


దగ్ధమైన పూరిల్లు

పోలిశెట్టిపాడులో పూరిల్లు దగ్ధం

ఎ.కొండూరు, జనవరి 2: మండలంలోని పోలిశెట్టిపాడు గ్రామంలో పొయ్యిలో నుంచి వచ్చిన మంటలు అంటుకొని ఇల్లు, బడ్డీకొట్టు పూర్తిగా దగ్ధమయ్యాయి. పులిచర్ల పుల్లారావు గ్రామంలో చిరుహోటల్ పెట్టుకుని అక్కడే నివాసం ఉంటున్నాడు. వంట కోసం ఏర్పాటు చేసిన కట్టెపుల్లల పొయ్యిని ఆర్పకపోవడంతో సోమవారం రాత్రి సమయంలో మంటలు ఎగసి వారు నివాసం ఉంటున్న తాటాకు ఇంటికి అంటుకుంది. ఇల్లు దగ్ధం కావడంతో పాటు బడ్డీకొట్టులోని సామాన్లు, ఇతర వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకుని తిరువూరు ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

షార్ట్ సర్క్యూట్‌తో ధనుర్మాస పందిరి దగ్ధం

గుడివాడ టౌన్, జనవరి 2: గుడివాడ మునిసిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ధనుర్మాస పందిరికి మంగళవారం నిప్పంటుకుని ఒక్కసారిగా మంటలు పైకి ఎగశాయి. మునిసిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుకు ప్రమాదం విషయం తెలియడంతో సమాచారాన్ని అగ్నిమాపక అధికారులకు అధికారులకు ఫోన్‌లో తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. పందిరి పాక్షికంగా దగ్ధమైంది. 70 ఏళ్లగా మునిసిపల్ కార్యాలయం వద్దగల రామాయలయం దగ్గర ధనుర్మాస మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రమాదం జరగలేదని పలువురు పేర్కొన్నారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు.

మద్యం మత్తులో ఘర్షణ ఒకరికి గాయాలు


గాయపడిన రాజేష్

జగ్గయ్యపేటరూరల్, జనవరి 2: మండలంలోని గౌరవరం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి మద్యం దుకాణం వద్ద జరిగిన ఘర్షణలో గ్రామానికి చెందిన రాజేష్‌కు తీవ్ర గాయమైంది. తాగిన మైకంలో ఘర్షణ పడటంతో రాజేష్‌పై కొందరు బీరుబాటిల్‌తో దాడి చేయడంతో మెడకు తీవ్ర గాయమైంది. అతడిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. దీనిపై చిల్లకల్లు పోలీసులకు ఫిర్యాదు అందింది.

మహిళ ప్రాణం తీసిన అతివేగం

- జిల్లకుంట వద్ద రోడ్డుపక్క స్తంభాన్ని ఢీకొని మామిడి తోటలోకి దూసుకుపోయిన కారు
- కారులోని మహిళ మృతి, బెలూన్లు తెరుచుకుని భర్త, ఇద్దరు పిల్లలు క్షేమం

ఎ.కొండూరు, జనవరి 2: అతివేగంతో వస్తున్న కారు అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ఒక మహిళ మృతిచెందగా ఎయిర్‌బెలూన్స్ తెరుచుకోవడంతో మరో ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారు. ఎ.కొండూరు ఎస్సై జె.వి.వెంకట రమణ తెలిపిన వివరాల ప్రకారం, ఖమ్మం జిల్లా కల్లూరుకు చెందిన మిట్టపల్లి రామకృష్ణ, అతని భార్య అరుణ, ఇద్దరు పిల్లలతో నూతన సంవత్సరం సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయానికి వెళ్లారు. సోమవారం రాత్రి సమయంలో సొంత కారులో కల్లూరు బయలుదేరారు. మండలంలోని జిల్లకుంట బస్టాప్ సమీపంలోని ప్రమాదకరమైన మలుపు వద్ద వారు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా రోడ్డు పక్కనే ఉన్న స్తంభాన్ని ఢీకొని సమీపంలోని మామిడితోటలోకి దూసుకెళ్లి చెట్లను ఢీకొని పల్టీకొట్టింది. కారులో ఉన్న అరుణ (27) అక్కడికక్కడే మృతిచెందగా కారు నడుపుతున్న రామకృష్ణ, ఇద్దరు పిల్లలు ఎయిర్‌బెలూన్స్ ఓపెన్ కావడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. కారు నుజ్జునుజ్జు అయింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.


ధ్వంసమైన కారు

ప్రజల్లో మార్పు రావడం లేదు: సీఐ


సీఐ రామచంద్రరావు

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జాతీయ రహదారి 30పై పోలీసు వారు ఎన్ని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా, స్టాపర్స్ పెట్టినా వాహనాలను అతివేగంగా నడుపుతూనే ఉన్నారని, మానవతప్పిదం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని మైలవరం సీఐ రామచంద్రప్రావు అన్నారు. జిల్లకుంట వద్ద జరిగిన కారు ప్రమాదాన్ని ఆయన పరిశీలించిన అనంతరం పోలీసు స్టేషన్‌లో విలేఖరులతో మాట్లాడారు. మైలవరం సర్కిల్ పరిధిలో ఎక్కువగా జాతీయ రహదారి ఉందని, ఇక్కడ అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులను, డ్రమ్‌లను స్టాపర్లను ఏర్పాటు చేయించామన్నారు. కొందరు అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రస్తుత రహదారి 2వగా ఉన్నందున వాహనదారులు వేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. తాము డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, అవగాహన సదస్సులు ఎన్ని పెట్టినా వాహనాలు నడిపే వారిలో మార్పు రావడం లేదని, వేగాన్ని నియంత్రించుకోవాలని వాహనదారులలో ఆలోచన వస్తే తప్ప ఈ ప్రమాదాలకు పరిష్కారం దొరకదని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన రెండు, మూడు ప్రమాదాలకు కేవలం మానవతప్పిదం, అతివేగమే కారణమని సీఐ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో తాపీ మేస్త్రి మృతి

గుణదల, జనవరి 2: తాపీ మేస్త్రి అనుమానాస్పద స్థితిలో చనిపోయినట్లు మాచవరం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కేంద్ర ప్రభుత్వ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇక్కడ పనిచేసేందుకు బీహార్ నుంచి కొంత మంది తాపీమేస్త్రీలు వచ్చారు. వీరిలో ఒకరైన మమ్మద్ జాసిన్ (38) ఒకటో తేదీ అర్ధరాత్రి వరకు టీవీ చూసి పడుకున్నాడు. మంగళవారం ఉదయం ఎంతకీ లేవకపోవడంతో తోటి కార్మికులు పోలీసులకు తెలియజేశారు. పోలీసులు వచ్చి జాసిన్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు వెల్లడించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. భవననిర్మాణ పనులకు పర్యవేక్షకుడు అద్దంకి కృష్ణ భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మాచవరం పోలీసులు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలి

పోస్టుమార్టంను అడ్డుకుని గ్రామస్థుల ధర్నా

నూజివీడు, జనవరి 2: అల్లుడి చేతిలో హతమైన ముసునూరు మండలం గోపవరానికి చెందిన చాటరాతి లక్ష్మి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ గోపవరం గ్రామస్థులు నూజివీడు సీఐ కార్యాలయం వద్ద దర్నాకు దిగారు. మూడు సంవత్సరాల క్రితం గోపవరంకు చెందిన మనీషాకు ఆగిరిపల్లి మండలం ఎం.సూరవరానికి చెందిన జక్కుల ఏసుబాబుకు వివాహం జరిగింది. నాటినుంచి తన కుమార్తెది కలహాల కాపురమేనని, ఈ విషయమై మాట్లాడేందుకు వెళ్లిన తన భార్య లక్ష్మిని అల్లుడు హత్యచేశాడని అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమార్తె మనీషా, మనుమడు రత్నాకర్‌కు న్యాయం చేయాలని నూజివీడు సీఐ రామ్‌కుమార్, డీఎస్పీ వి.శ్రీనివాసరావుకు అతడు విజ్ఞప్తి చేశాడు. అంతకు ముందు గోపవరం గ్రామస్థులు బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితుడు జక్కుల ఏసుబాబును కఠినంగా శిక్షించడంతో పాటు అతని కుమారుడి పేర ఆస్తిని బదలాయించాలని డిమాండ్ చేస్తూ లక్ష్మి పోస్టుమార్టంను అడ్డుకుని ధర్నాకు దిగారు. దీంతో సీఐ కార్యాలయం వద్ద కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. చివరికి నూజివీడు డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సీఐ రామ్‌కుమార్ తదితరులు పట్టణ పోలీసుస్టేషన్ వద్ద గ్రామస్థులతో చర్చలు జరిపారు. చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటున్నామని, బాధితులు చట్టప్రకారం ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆస్తుల విషయంలో తమపాత్ర ఏమీ ఉండదని, పోస్టుమార్టంను అడ్డుకోవద్దంటూ పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా నిందితుడు ఏసుబాబు తప్పించుకునే అవకాశం లేదని డీఎస్పీ వి.శ్రీనివాసరావు బాధిత కుటుంబసభ్యులకు హామీ ఇవ్వడంతో చివరికి ఆందోళన విరమించారు.


బాధిత కుటుంబ సభ్యులతో చర్చిస్తున్న నూజివీడు సీఐ రామ్‌కుమార్, డీఎస్పీ శ్రీనివాసరావు

బారులు తీరిన బియ్యం లారీలు

కూలి పెంచాలని హమాలీల సమ్మె

కర్రగ్రహారం గిడ్డంగి లారీలను చిలకలపూడి గిడ్డంగికి మళ్లించిన అధికారులు

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: హమాలీలు సమ్మెకు దిగడంతో దిగుమతులు నిలిచిపోయి చిలకలపూడి సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ గిడ్డంగి వద్ద బియ్యం లారీలు బారులు తీరాయి. బందరు మండలం కర్రగ్రహారం గిడ్డంగికి చెందిన హమాలీలు కూలి పెంచాలని సమ్మెకు దిగారు. దీంతో కర్రగ్రహారం గిడ్డంగికి వెళ్లవలసిన పౌర సరఫరాల బియ్యాన్ని చిలకలపూడి గిడ్డంగికి మళ్లించారు.

సామాన్యంగా బందరు పట్టణంలోని 35 రైస్ మిల్లుల నుంచి చిలకలపూడి సీడబ్ల్యూసీ గిడ్డంగికి బియ్యం వస్తాయి. ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని రైసుమిల్లులకు పంపుతారు. రైస్‌మిల్లర్లు ధాన్యాన్ని మర ఆడించి బియ్యాన్ని పౌరసరఫరాల అధికారులు నిర్దేశించిన గిడ్డంగులకు పంపుతారు. చిలకలపూడి సీడబ్ల్యూసీ గిడ్డంగికి 35 రైసుమిల్లుల నుంచి రోజుకు 160 లారీల బియ్యం వస్తుంది. కర్రగ్రహారానికి దివిసీమలోని 20 రైసు మిల్లులకు చెందిన 40 లారీల బియ్యం వస్తుంది. ప్రస్తుతం బందరుతో పాటు దివిసీమ బియ్యంతో 150 నుంచి 200 వరకు లారీలు చిలకలపూడి గిడ్డంగికి వస్తున్నాయి. పెద్దసంఖ్యలో లారీలు రావడంతో హమాలీలకు పని ఎక్కువైంది. చిలకలపూడి సీడబ్ల్యూసీ గిడ్డంగికి 49,030 మెట్రిక్ టన్నుల కెపాసిటీ ఉంది. ప్రస్తుతం 120 మంది హమాలీలు ఇక్కడ ఎగుమతి, దిగుమతులు చేస్తుంటారు. ఊహించని రీతిలో బియ్యం బస్తాలు రావడంతో హమాలీలకు పని పెరిగి లారీలు బారులు తీరుతున్నాయి. దీంతో అక్కడ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.



బందరు చిలకలపూడి సెంటర్‌లో బారులు తీరిన బియ్యం లారీలు

హమాలీలు ఎక్కువ సమయం పనిచేస్తున్నారు



అధికారుల సూచనల మేరకే కర్రగ్రహారానికి వెళ్లే లారీలను ఇక్కడకు పంపారు. ఎక్కువ లారీలు వస్తుండటంతో హమాలీలతో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేయిస్తున్నాం

- చెన్నూరి సాంబశివరావు, సీడబ్ల్యూసీ గిడ్డంగి మేనేజరు

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు

చల్లపల్లి, జనవరి 2: మద్యం తాగి మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వెంకటాపురంలో డిసెంబరు 31 సాయంత్రం చిర్లపాలెంకు చెందిన పేరి శివనాగరాజు మద్యం మత్తులో ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నాగరాజును అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కాలిన గాయాలతో మృతి

పాయకాపురం, జనవరి 2: రాజీవ్‌నగర్ వడ్డెరకాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. బాధిత లక్ష్మి(65) వడ్డెరకాలనీలో ఉంటోంది. గత నెల 20న కట్టెలపొయ్యిపై వేడినీళ్లు కాస్తున్న ఆమె చీరకు నిప్పంటుకోవడంతో తీవ్ర గాయాలపాలైంది. ఆమెను బంధువులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఆమె మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
   a) Network b) Design
   c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
   a) C b) Pascal c) Both of Above
   d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
   a) Networks b) Modules
   c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
   a) Object - Any entity that has state and behavior is known as an object.
   b) Class - Collection of objects is called class. It is logical entity.
   c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
   d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
   a) A class is simply a representation of the type of object.
   b) It is blueprint or plan or template that describes the details of an object.
   c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
   a) Object b) Inheritance
   c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:**
   a) Object b) Interface
   c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
   a) Inheritance b) Object
   c) Package d) None of These
9. **SRP stands for:**
   a) Server Responsibility Principle
   b) Single Responsibility Principle
   c) Standard Responsibility Principle
   d) None of These
10. **OCP stands for:**
   a) Open Closed Principle
   b) Open Class Principle
   c) Organized Closed Principle
   d) None of These
11. **LSP stands for:**
   a) Local Substitution Principle
   b) Liskov Substitution Principle
   c) Labeled Substitution Principle
   d) None of These
12. **DIP stands for:**
   a) Domain Inversion Principle
   b) Diodic Inversion Principle
   c) Dependency Inversion Principle
   d) None of These
13. **ISP stands for:**
   a) Interface Segregation Principle
   b) Internet Segregation Principle
   c) Informal Segregation Principle
   d) None of These
14. **OOP was practiced in the:**
   a) 1970s b) 1980s
   c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
   a) 1930s b) 1960s
   c) 1950s d) None of These
16. **Full form of DOS:**
   a) Disk Operating System
   b) Disk Operating Software



   c) Digital Output System
   d) None of These
17. **DOS file names are restricted to:**
   a) 5 Characters
   b) 6 Characters
   c) 8 Characters
   d) None of These
18. **OLE stands for:**
   a) Operational Linking and Enabling
   b) Object Linking and Enabling
   c) Object Linking and Embedding
   d) None of These
19. **Which shows the name of file:**
   a) Title Bar b) Menu Bar
   c) Standard Tool Bar
   d) None of These
20. **Open, Print and Save display on:**
   a) Menu Bar b) Standard Tool Bar
   c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
   a) Menu Bar b) Formatting Tool Bar
   c) Standard Tool Bar
   d) None of These
22. **Presentations made on:**
   a) MS Word b) MS Excel
   c) MS Power Point
   d) None of These
23. **Slides prepares in:**
   a) MS Word b) MS Power Point
   c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
   a) Data Base Management System
   b) Document Base Management System
   c) Digital Base Management System
   d) None of These
25. **RDBMS means:**
   a) Relational Data Base Management System
   b) Reliable Data Base Management System
   c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
   a) World Wire Web
   b) World Wide Web
   c) World Width Web
   d) None of These
27. **Full form of IP:**
   a) Internet Programming
   b) Internet Protection
   c) Internet Protocol
   d) None of These
28. **PPP stands for:**
   a) Point Power Protocol
   b) Point to Point Protocol
   c) Power Point Presentation
   d) None of These
29. **URL is:**
   a) Uniform Resource Locator
   b) Universal Region Locator
   c) Uninterrupted Resource Locator
   d) None of These
30. **KVM stands for:**
   a) Keyboard Verstality in Mouse
   b) Keyboard, Video, Mouse
   c) Keyboard, Video, Music
   d) None of These
31. **SAN refers to:**
   a) Storage Area Network
   b) Sample Annual Numbers
   c) Search Access Network
   d) None of These
32. **Full form of COMPUTER is:**
   a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
   b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
   c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
   d) None of These
33. **COBOL is:**
   a) Common Business Oriented Language
   b) Computer Basics in Other Language
   c) Computer Business Oriented Language
   d) None of These
34. **Ctrl + A is for:**
   a) To Save b) To Select Whole Area
   c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
   a) To Italic b) To Redo
   c) To Save d) None of These
36. **SIM means:**
   a) Speed In Mobile
   b) Special Identity Module
   c) Subscriber Identity Module
   d) None of These
37. **CPU is:**
   a) Control Processing Unit
   b) Computer Programming Unit
   c) Central Processing Unit
   d) None of These
38. **Cable TV network is example of:**
   a) MAN b) LAN
   c) VAN d) None of These
39. **RAM stands for:**
   a) Read Access Memory
   b) Random Access Memory
   c) Rewritable Access Memory
   d) None of These
40. **ROM stands for:**
   a) Read Operating Memory
   b) Random Oriented Memory
   c) Read Only Memory
   d) None of These
41. **Which device connects LAN to Internet :**
   a) HTML b) Bridge
   c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
   a) Drawing a Picture
   b) Talking On the Phone
   c) Writing a Letter
   d) None of These
43. **What do you do to start the slide show:**
   a) Click on Go
   b) Click on Slide Show Icon
   c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
   a) Ctrl + K b) Ctrl + T
   c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
   a) Ctrl + = b) Ctrl + -
   c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
   a) Ctrl + = b) Ctrl + -
   c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
   a) Ctrl + H b) Ctrl + K
   c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
   a) Press Shift + F7 b) Press F7
   c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
   a) Ctrl + F b) Ctrl + G
   c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
   a) Ctrl + H b) Ctrl + F
   c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్


టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

Describe Darwin's theory of evolution

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:


1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.


The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)

With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them. The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

10th Biology

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution. Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

సినిమాలు

నటరాజ్	: 10
రేవతి	: మళ్ళీరావా
మినీ రేవతి	: జూలియట్ లవర్ఆఫ్ ఇడియట్
వినాయక్	: టు కంట్రీస్
సిరికృష్ణ	: ఒక్కక్షణం
సిరి వెంకట్	: ఎంసీఏ
వెంకటేశ్వర	: టైగర్ జిందాహై
రామ్‌శాంతి	: సీతరామునికోసం
బృందావన్	: తొలిపరిచయం
రామరాజు	: హలో

ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి'

మంత్రి కొల్లు రవీంద్ర ›› 1, 2 వార్డుల్లో జన్మభూమి సభలు

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: జన్మభూమి ప్రజా సమస్యలకు పరిష్కార వేదికగా నిలిచిందని, ప్రజల వద్దకే పాలన తీసుకుని వెళ్లే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాలు చేపట్టారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పట్టణంలోని 1, 2 వార్డుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి రవీంద్ర పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం సామాజిక పించన్లకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,100 కోట్లు ఖర్చు పెడితే టీడీపీ ప్రభుత్వం రూ.6 వేల కోట్లు ఖర్చుపెడుతోందన్నారు. బందరు నియోజకవర్గంలో 21,616 పింఛన్లు అందిస్తున్నామన్నారు. బందరు చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా పేదలకు 8,800 ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని, మొదటి విడతగా ఎన్టీఆర్ ఇళ్లు 1,200, రెండో విడతగా వెయ్యి ఇళ్లు మంజూరయ్యాయని, వీటిలో కొందరు ఇళ్లు నిర్మించుకుంటున్నారన్నారు. 6,400 మందికి జి+3 ఇళ్లు నిర్మించి ఇస్తామని, త్వరలో వీటికి శంకుస్థాపన చేస్తామన్నారు. పట్టణంలో 13, 14 ఆర్థిక సంఘ నిధులతో పాటు అమృత పథకం కింద రిజర్వాయర్లు నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో కాలం చెల్లిన పైపు లైన్ల స్థానంలో కొత్త పైపులైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రూ.18 కోట్ల పుష్కర నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ మూడేళ్లలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.150 కోట్లు వినియోగించామన్నారు. మార్చిలో ఎట్టి పరిస్థితుల్లో పోర్టు పనులు ప్రారంభిస్తామని, జనవరిలో 13 కోట్లతో స్టేడియం నిర్మాణం చేపడతామన్నారు. ఎంపీ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ, గతంలో జన్మభూమి కార్యక్రమాలు కేవలం ఒక రోజు మాత్రమే జరిగేవని, ఇప్పుడు పది రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తగా 5 వేలు పింఛన్లు ఇచ్చామని, ఈ జన్మభూమిలో మరో 2వేల పింఛన్లు అందిస్తామన్నారు. వైస్‌చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, కౌన్సిలర్లు బత్తిన దాసు, శేషుబాబు, వెంకట్రావు, లక్ష్మీమాధురి, అనీల్‌కుమార్, స్పెషల్ ఆఫీసరు డా.పి.వి. రమేష్‌కుమార్, మునిసిపల్ కమిషనర్ జస్వంత రావు, డీఈ గుప్తా, సిటీమిషన్ కో ఆర్డినేటర్ విజయ్‌కుమార్, నాయకులు ఇలియాస్‌పాషా, కాసాని భాగ్యారావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ఒకటో వార్డు జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర. చిత్రంలో ఎంపీ కొనకళ్ల, చైర్మన్ బాబాప్రసాద్ తదితరులు

మంత్రికి వినతులు

జన్మభూమి కార్యక్రమంలో మంత్రి రవీంద్రకు కొందరు మహిళలు తమ సమస్యలను వివరించారు.

దేవుడి చెరువుకు చెందిన మహిళలు తమకు పట్టాలు ఇప్పించాలని కోరారు. రామ్‌నగర్ కాలనీలో రోడ్లు వేయించాలని కాలనీవాసులు కోరారు.

వార్తలు


విద్యార్థుల సంతకాలు సేకరిస్తున్న సికినం కాళిదాసు

పింగళి వెంకయ్యకు భారత రత్న ఇవ్వాలి

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారత రత్న ఇవ్వాలని కోరుతూ పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు సంతకాలు చేశారు. జనజాగృతి సంస్థ కన్వీనర్ సికినం కాళిదాసు ఆధ్వర్యంలో మంగళవారం చింతగుంటపాలెం స్వాతి స్కూలు, గురుకుల విద్యాలయం విద్యార్థుల సంతకాలు సేకరించారు.


గొడుగుపేటలో స్వామి ఊరేగింపు

శివాలయాల్లో వైభవంగా అర్చనలు, అభిషేకాలు

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: ఆర్ద్ర నక్షత్రం సందర్భంగా పట్టణంలోని శివాలయాల్లో మంగళవారం పరమ శివునికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. బిల్వదళాలతో సహస్ర నామ అర్చనలు జరిపారు. బచ్చుపేట మల్లేశ్వర స్వామి ఆలయం, కొజ్జిలిపేట నాగేశ్వరస్వామి ఆలయం, రాబర్టుసన్‌పేట రామలింగేశ్వరస్వామి ఆలయం, గొడుగుపేట శివాలయంలో స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. గొడుగుపేటలో స్వామిని పురవీధుల్లో ఊరేగించారు.


కానుకలు అందజేస్తున్న బాబాప్రసాద్

చంద్రన్న సంక్రాంతి కానుక అందజేత

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: పట్టణంలోని 14వ వార్డు చాకిరేవుపాలెం సెంటర్‌లో మంగళవారం మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. నాయకుడు దింటకుర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్వీహెచ్‌లో 'సెస్టా 2కె 18'

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: చిలకలపూడి ఎస్వీహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్సు విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ స్థాయిలో సదస్సు జరుగుతుందని హెచ్‌వోడీ ఎల్.చంద్రజిత్‌యాదవ్ తెలిపారు. ఈ సదస్సులో వివిధ కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. విద్యార్థులు పరిశోధనా పత్రాలను, పోస్టర్లను సమర్పిస్తారన్నారు. ఈ సందర్భంగా జరగనున్న టెక్నికల్ సింపోజిసంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శిస్తారన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.


రోడ్డు పక్క చెత్తాచెదారం తొలగిస్తున్న గ్రామస్థులు

భోగిరెడ్డిపల్లిలో 'స్వచ్ఛ భారత్'

వీధులను శుభ్రం చేసిన గ్రామస్థులు

మచిలీపట్నం - రూరల్, జనవరి 2: మండల పరిధిలోని భోగిరెడ్డిపల్లిలో ఊరంతా కలిసి మంగళవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. గ్రామ వీధులు, ప్రధాన రహదారుల్లో ఉన్న చెత్తా చెదారాలను తొలగించి ట్రాక్టర్లలో దూర ప్రాంతానికి తరలించి తగులబెట్టారు. గ్రామం స్వచ్ఛతకు మారుపేరులా ఉండేలా కృషి చేస్తామని గ్రామ టీడీపీ నాయకుడు తమ్మన మురళి అన్నారు. స్వచ్ఛ భోగిరెడ్డిపల్లి రెండో రోజు గ్రామంలో పారిశుధ్య పనులతో పాటు, ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత కోసం తామంతా కలిసి పని చేస్తామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ రిపేరింగ్‌పై శిక్షణా తరగతులు

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: పట్టణంలోని పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల రెండో వారంలో సెల్‌ఫోన్ రిపేరు, సర్వీసింగ్‌పై శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్టు సంస్థ డైరెక్టర్ దిట్టకవి శ్రీనివాసాచార్యులు మంగళవారం తెలిపారు.

శిక్షణ పొందేందుకు ఆసక్తిగల, పదో తరగతి ఉత్తీర్ణులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.


సుల్తానగరంలో జన్మభూమి ర్యాలీ చేస్తున్న సర్పంచ్ వెంకటదాసు, తదితరులు


గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సుల్తానగరం సర్పంచ్ వెంకటదాసు ›› గ్రామంలో జన్మభూమి ర్యాలీ

మచిలీపట్నం - రూరల్, జనవరి 2: జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కృషి చేస్తోందని సుల్తానగరం గ్రామ సర్పంచ్ మట్టా వెంకటదాసు అన్నారు. మండల పరిధిలోని సుల్తానగరంలో మంగళవారం జరిగిన జన్మభూమి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటదాసు మాట్లాడుతూ, జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. పేదలకు పింఛన్లు, రేషన్ కార్డులతో పాటు ఎన్‌టీఆర్ వైద్యసేవ తదితర సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మురాల దేవి, ఉపాది హామీ ఫిల్డ్ అస్టిసెంట్ అనిత, కార్యదర్శి నరసింహారావు, ఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు కరుమారి అమ్మవారి ఉత్సవాలు

మచిలీపట్నం-కల్చరల్, జనవరి 2: బందరు బచ్చుపేటలో వేంచేసియున్న శ్రీకరుమారి అమ్మవారి ఉత్సవాలను ఈనెల 4న నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆలయ సప్తమ వార్షిక మహోత్సవాలలో భాగంగా అమ్మవారి జన్మనక్షత్రమైన పుష్యమీ నక్షత్రం సందర్భంగా గురువారం ఉదయం వీరంగం, చండీ హోమం నిర్వహిస్తారన్నారు. అదే రోజు రాత్రి వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శాంతి కల్యాణం జరుగుతుందన్నారు. 7వ తేదీన బాలాజీ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి భజన కార్యక్రమం, అనంతరం అన్నసమారాధన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.


కరుమారి అమ్మవారు

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	94, 102, 113
చికెన్ విత్ స్కిన్	182
చికెన్ స్కిన్‌లెస్	192

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	91
రిటైల్ ధర	113
చికెన్ విత్ స్కిన్	164
చికెన్ స్కిన్‌లెస్	186

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,04,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.75

పరుగు చాంపియన్ బిందులత



బిందులతతో ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ

మేడూరు (పమిడిముక్కల), జనవరి 2: పమిడిముక్కల మండలం మేడూరు వైవీఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మేకల బిందులత (10వ తరగతి) పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి చాంపియన్ షిప్ సాధించింది. ఇటీవల అవనిగడ్డ ప్రభుత్వ హైస్కూల్ క్రీడామైదానంలో జరిగిన 81వ జిల్లా స్థాయి సీనియర్ బాలికల గ్రిగ్ పోటీలలో మేకల బిందులత 800, 1500, 3000 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానంలో నిలిచింది. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని రోజ్‌మేరి మాట్లాడుతూ లాంగ్ రన్నింగ్ ఈవెంట్స్ మూడింటిలో తమ పాఠశాల విద్యార్థిని గెలుపొందటం గర్వకారణంగా ఉందన్నారు. పీఈటీ రామారావు మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలలో తాను శిక్షణ ఇచ్చిన విద్యార్థి పరుగుపందెంలో చాంపియన్ కావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చాంపియన్ షిప్ సాధించిన బిందులతకు రూ. 5వేల నగదు బహుమతిని ఇవ్వనున్నట్టు దాతలు అవనిగడ్డ డిగ్రీ కళాశాల లెక్చరర్ సాంబిరెడ్డి, తులసిమ్మ దంపతులు ప్రకటించారని తెలిపారు. ఉత్తమ శిక్షణ ఇచ్చిన పీఈటీ అప్పికట్ల రామారావును, ప్రతిభ కనపరిచి పాఠశాలకు పేరుతెచ్చిన బిందులతను సర్పంచ్ గుళ్ళపల్లి స్వాతి, హెచ్‌ఎం గురజాల రోజ్‌మేరి, పాఠశాల మేనేజిమెంట్ కమిటీ చైర్మన్ కూనపురెడ్డి శ్రీనివాసరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యలమంచి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

బాల్‌బాడ్మింటన్‌లో రాయవరం విద్యార్థినుల ప్రతిభ



బాల్‌బాడ్మింటన్ విజేతలతో పాఠశాల హెచ్‌ఎం మధుసూదనరావు, ఉపాధ్యాయులు

గూడూరు, జనవరి 2 : బాల్‌బాడ్మింటన్ పోటీల్లో రాయవరం ఉన్నత పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. జూనియర్, సీనియర్ విభాగాల రెండింటిలోను విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో మండల పరిధిలోని రాయవరం విద్యార్థినులు జూనియర్, సీనియర్ విభాగాల్లో విజయం సాధించారు. విద్యతో పాటు క్రీడల పట్ల కూడా మక్కువ పెంచుకున్న రాయవరం విద్యార్థినులు రాయవరం ఖ్యాతిని రాష్ట్రస్థాయికి తీసుకెళ్ళారని గ్రామసర్పంచ్ తమ్మిశెట్టి వరలక్ష్మి, ప్రముఖులు శ్రీనివాసరావు కొనియాడారు. పాఠశాల హెచ్‌ఎం మధుసూదనరావు, అధ్యాపక బృందం విద్యార్థినులను అభినందించారు.

ఓవరాల్ చాంపియన్స్‌కు అభినందనలు



విజేతలను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు పద్మజ తదితరులు

పామర్రు, జనవరి 2 : విద్యతో పాటు క్రీడా రంగంపట్ల ఆసక్తితో విద్యార్థులు ముందుకు సాగాలని పామర్రు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.పద్మజ పిలుపునిచ్చారు. గత నెలలో అవనిగడ్డలో నిర్వహించిన సెంట్రల్ జోన్ బాలికల ఆటల పోటీల్లో స్థానిక జడ్పీ పాఠశాల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించారు. ఈ సందర్భంగా విజేతలను, పీఈటీ ఎ.జవహర్‌లాల్‌ను ఆమె అభినందించారు.



స్వర్ణ కిరీటధారిణి పైడమ్మతల్లికి భక్తుల పూజలు

వైభవంగా పైడమ్మ సంబరం

పెడన, జనవరి 2 : పెడన పైడమ్మ నెల సంబరం మంగళవారం వైభవోపేతంగా జరిగింది. జాతర ఉత్సవాలు ముగిసిన అనంతరం వచ్చే తొలి పౌర్ణమి రోజున పైడమ్మ నెల సంబరం నిర్వహించడం ఆనవాయితీ. తొలుత స్థానిక పోలవరపుపేటలోని అమ్మవారి అత్తింటివారైన దాసు వారి ఇంటి నుంచి మహా నైవేద్యాన్ని ఊరేగింపుగా కొత్తపేటలోని పైడమ్మ దేవస్థానానికి తీసుకొచ్చారు. అనంతరం భక్తులు జై పైడమ్మతల్లి అంటూ జయజయధ్వానాలు చేస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ పైడమ్మతల్లికి మహానైవేద్యం సమర్పించారు. నెల సంబరాన్ని పురస్కరించుకుని అమ్మవారికి స్వర్ణకిరీటం అలంకరించారు. స్వర్ణకిరీట ధారిణి అయిన అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో జక్కా ధర్మారాయుడు వ్యవస్థాపక ధర్మకర్త దాసు ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు దాసరి నాగు, పడవల పైడేశ్వరరావు, శ్రీకాకుళపు సుబ్బారావు, మురాల ప్రసాద్, బొడ్డు వీరజపమాల, ఎక్స్ అఫీషియో సభ్యుడు తోట రామారావు, అభివృద్ధి కమిటీ సభ్యులు తోట పైడేశ్వరరావు, తోట హరిబాబు, చెన్నకేశవుల రాంబాబు, మోటమర్రి రమేష్, తోట మహశ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గీతం ఆలపించేవారులేక సభ ఆలస్యం

ముదినేపల్లి, జనవరి 2 : మా తెలుగుతల్లి గీతం ఆలపించేవారు లేక మునేపపల్లి మండలం వి.రావిగుంట గ్రామంలో మంగళవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం చాలాసేపు ఆగిపోయింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన జన్మభూమి సభ రెండుగంటలకు పైగా ఆలస్యంగా ప్రారంభమైంది. తొలుత ఎంపీడీవో కె.మణికుమార్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మా తెలుగు తల్లి గీతం పాడేవారిని పిలిచారు. ఎవరూ రాకపోవడంతో దీనిపై ఆరా తీయగా వి.రావిగుంటలో పాఠశాలలేక విద్యార్థులులేరని పలువురు తెలిపారు. దీంతో మండల విద్యాధికారి బి.శ్రీనివాసుకు ఫోన్ చేయగా ఆయన బంటుమిల్లి మండలం మల్లపరాజు గూడెంకు చెందిన జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి విద్యార్థినులను తీసుకువచ్చి గీతాలాపన చేయించారు.

సంతకం పెట్టు.. బహుమతి కొట్టు



సంకర్షణపురంలో బహుమతి అందజేస్తున్న సర్పంచ్ హైమవతి

ముదినేపల్లి, జనవరి 2 : ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మంగళవారం ముదినేపల్లి మండలంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. మరుగుదొడ్ల వినియోగంపై మహిళలను ఆహ్వానించి తమ మరుగుదొడ్లను తామే వాడుకుంటామని సంతకాలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లక్కీడిప్ నిర్వహించి విజేతలకు ప్లాస్టిక్ బకెట్‌లు, బ్రష్‌లు, సోప్‌బాక్స్‌లను బహుమతులుగా అందజేశారు. సంకర్షణపురంలో సర్పంచ్ సంకుల హైమావతి, మహిళలకు బహుమతులు అందజేయగా గురజలో ఈవోపీఆర్‌డీ వెంకటేశ్వరావు, ఈవో వెంకటరత్నం లక్కీడిప్ నిర్వహించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అరటి సాగుతో అధికాదాయం



పిలకలు చూపుతున్న రైతు రామ్మోహనరావు

▸▸ మాగాణిలో ప్రయోగాత్మకంగా ... ▸▸ ఎకరానికి రూ.లక్ష రాబడి

▸▸ కూలీల కొరత అధిగమించవచ్చు ▸▸ వర్షాకాలంలో అనుకూలం



సాగు చేసిన అరటితోట

పెదపారుపూడి, జనవరి 2 : మాగాణి భూముల్లో సైతం అరటి సాగుచేసి సిరులు పండించవచ్చునని, అధిక ఆదాయం పొందవచ్చునని మండలంలోని జమీదింటకుర్రు గ్రామానికి చెందిన రైతు అక్కినేని రామ్మోహనరావు రుజువు చేశారు. గ్రామంలో ఎకరం విస్తీర్ణంలో అరటిసాగు చేసి మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా రైతు రామ్మోహనరావు మాట్లాడుతూ ఎకరానికి 1200 మొక్కలు పెట్టామన్నారు. ఈ పంటను సాగుచేయడానికి రూ. 60 వేల ఖర్చు అవుతుందని, ఖర్చులు పోను లక్ష రూపాయల రాబడి పొందవచ్చన్నారు. మార్కెట్‌లో అరటిగెల ఒక్కొక్కటి రూ. 100- 250 రూపాయల వరకు ఉంటుందన్నారు. సీజన్‌ను బట్టి రేటు వస్తుం దన్నారు. పసీస్ అనే రకాన్ని కొలవెన్ను గ్రామం నుంచి తీసుకువచ్చి పెట్టానన్నారు. వ్యవసాయ అధికారులు, ఆర్టికల్చర్ అధికారులు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారని రైతులు తెలిపారు.

నీటి వాడకం తక్కువ

మాగాణిలో వేసే అరటికి నీటి వాడకం కూడా తక్కువగా ఉంటుందన్నారు. వర్షాకాలంలో అయితే ఎక్కువగా నీటిని పెట్టాల్సిన పని ఉండదని, అవసరాన్ని బట్టి నీళ్లు పెట్టాలన్నారు.

ఎకరానికి లక్ష మిగులు

ఒక సీజన్‌కు వచ్చి అరటి సాగుతో ఎకరానికి ఖర్చులు పోను లక్ష రూపాయల ఆదాయం వస్తుందన్నారు. ఎకరానికి ఖర్చు రూ. 60 వేలు అయింది. మినుము పంటకు సరైన గిట్టుబాటు రాక అరటి సాగువైపు చూస్తు న్నారు. కూలీల ఖర్చు కూడా ఎక్కువ ఉండదు. కూలీల కొరతను అధిగమించవచ్చు.

సాగు విధానం

ఎకరానికి 1200 మొక్కలు నాటాలి వెయ్యి గెలల దిగుబడి వస్తుంది. నాటే ముందు 10 ట్రాక్టర్ పెంటపోగు వేయాలి. ఎకరానికి 5 డీఏపీ, 6 యూరియా కట్టలను వేసుకోవాలి.

తెగుళ్ల నివారణ

ఆకు పురుగు ఎక్కువగా కనిపిస్తుంది. దీని నివారణకు క్లోరిఫైరిఫాస్ వాడాలన్నారు.

అవగాహన కల్పించాలి

అరటి పంటను మార్కెట్ కూడా చేయాల్సిన పనిలేదు. మార్కెట్ వాళ్లే ముందుకు వచ్చి కొనుగోలు చేసి వెళుతున్నారు. ఒక్కసారి పంట వేస్తే రెండుకోతలు కోయవచ్చు. అంతర పంటలు కూడా సాగు చేయవచ్చు. తోట తీసే ముందు రోటోవేటర్ చేస్తే చేనుకు బలం పెరుగుతుంది. వ్యవసాయాధి కారులు, హార్టికల్చర్ అధికారులు ఈ పంటపై అవగాహన కల్పిస్తే మరింత మంది రైతులు ముందుకు వచ్చే అవకాశం ఉంది.



రహదారిపైనే వరి నూర్పిడులు

● వాహనచోదకుల ఇబ్బందులు

కారకంపాడు (కూచిపూడి), జనవరి 2 : వరి నూర్పిడులు రహదారులపైనే చేపట్టడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. కారకంపాడు గ్రామంలో నిడుమోలు - మచిలీపట్నం రహదారిపైనే రైతులు నూర్పి డులు చేపట్టారు. ప్రధాన రహదారి కావటం వల్ల వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పలు గ్రామాల్లో రైతులు రహదారులపైనే నూర్పిడులు చేపట్టడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.



యూజీసీ గుర్తింపు చూపిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్, అకడమిక్ డైరెక్టర్ చిరంజీవి, వివిధ విభాగాధిపతులు

అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలకు యూజీసీ గుర్తింపు

కంచికచర్ల, జనవరి 2: కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో గల అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ) 12 (బీ) గుర్తింపు ఇచ్చింది. కళాశాలలో ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలు, అత్యాధునిక ఇంజనీరింగ్ ప్రయోగశాలలు, ఫ్యాకల్టీ, బోధనాంశాలు, ఇక్కడ నిర్వహించిన సెమినార్లు, జాతీయ సెమినార్లలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులకు వచ్చిన బహుమతులు, క్రీడలలో గెలుచుకున్న వివిధరకాల మోడల్స్, విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌తో ఇస్తున్న శిక్షణ, ప్రాంగణ ఎంపికలు తదితర అంశాలను యూజీసీ క్షుణ్ణంగా పరిశీలించింది. సంతృప్తి చెంది కళాశాలకు 12 (బీ) గుర్తింపు నిచ్చినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



నాగలక్ష్మిని సత్కరిస్తున్న ఎస్‌టీయూ నేతలు

అవార్డు గ్రహీతకు అభినందనలు

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 2 : సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలిగా జిల్లా నుంచి స్కూల్ అసిస్టెంట్ కేటగిరిలో ఎంపికైన ఎకెటిపిఎంజిహెచ్ స్కూల్ హెచ్‌ఎం పుట్టి నాగలక్ష్మిని మంగళవారం పాఠశాలలో పలువురు అభినందించారు. ఉపాధ్యాయురాలిగా, రామనపూడి ఫిలాటలిస్టుగా, తెలుగు భాషాభిమానిగా భారతి సమితి ఉపాధ్యక్షురాలిగా ఆమె చేస్తున్న సేవల్ని అభినందించారు. నాగలక్ష్మి విశాఖపట్నం ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఈ నెల 3న అవార్డు అందుకోనున్నారు.

డిసెంబరుకు గుడిమెట్ల-3 ఎత్తిపోతల పూర్తి

మంత్రి దేవినేని ఉమా



సర్వే పనులను పరిశీలిస్తున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

చందర్లపాడు, జనవరి 2: గుడిమెట్ల-3 ఎత్తిపోతల పథకాన్ని డిసెంబరు నాటికి పూర్తి చేసి రైతులకు నీటిని అందిస్తామని జల వనరుల శాఖా మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని గుడిమెట్లలో 43 కోట్లతో నిర్మించ నున్న ఎత్తిపోతల పథకం సర్వేను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో గుడిమెట్ల-3 ఎత్తిపోతలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. దీని నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేసి డిసెంబరు నాటికి నీటిని అందిస్తామన్నారు. నందిగామ నియోజకర్గంలో 137 కోట్లతో మరో ఐదు పథకాల నిర్మాణం చేపట్టిన నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీటిని అందించడమే లక్ష్యమన్నారు. ఎత్తిపోతల పథకాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కొత్త చట్టాలు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఐదేళ్లకోమారు పాలకవర్గాలను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. వైకుంఠపురం, దాములూరు మధ్య అమరావతి బ్యారేజ్ నిర్మాణం చేపట్టి పులిచింతల వరకు నీటిని నిల్వ చేస్తామన్నారు. దీని వల్ల ఎత్తిపోతలకు సమర్థవంతంగా నీరందనుందన్నారు. మెట్ట ప్రాంత రైతులకు వరప్రదాయిని అయిన చింతలపూడి నిర్మాణం చేపట్టిన తనకు, తన సోదరుడుకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన నందిగామ నియోజక వర్గంలోని కంచికచర్ల, వీరులపాడు మండలాలకు పుష్కలంగా నీటిని అందించనున్నట్లు తెలిపారు. ముక్త్యాల వద్ద భారీ ప్రాజెక్టు చేపట్టి నందిగామ ప్రాంతానికి నీటిని అందిస్తానన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో 2019 నాటికి రైతుల ఆశల సౌధం పోలవరం నిర్మాణం పూర్తిచేసి తీరుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఐడీసీ ఎస్‌ఈ షేక్ ఖాలీషావలి, ఈఈ ఎన్ రంగనాథం, డీఈ వి.వి.జగదీష్, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, ఏఎంసీ చైర్మన్లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పంటను వర్షం నుంచి కాపాడే యంత్రం

రూపొందించిన విద్యార్థులకు ప్రశంసలు

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతి

జగ్గయ్యపేట, జనవరి 2: స్థానిక జీవీజే బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన వర్షం నుంచి పంటలు తడవకుండా కాపాడే యంత్రానికి గన్నవరంలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతి లభించింది. పంట కోసి ఇంటికి తోలే క్రమంలో పంటను ఆరబెట్టినపుడు అకాలవర్షాల వల్ల తడిసి పాడైపోతున్న క్రమంలో రైతాంగ సమస్యలను దృ ష్టిలో ఉంచుకుని ఫిజిక్స్ ఉపాధ్యాయుడు జి.చంద్రశేఖర్ మార్గ దర్శకత్వంలో విద్యార్థులు ప్రదర్శించిన క్రాప్ ప్రొటె క్టర్ ఫ్రమ్ రైన్‌కు బహుమతితో పాటు ప్రశంసలు లభించాయి. వర్షపు జల్లులను గుర్తించే సెన్సార్లకు స్పందించి పంట తడవకుండా పట్టాలతో పంటను కప్పివేసేలా యంత్రం పనిచేస్తుంది. ఒక్కొక్క సందర్భంలో రైతులు వచ్చి పట్టాలు వేసే లోపు పంట తడిసిపోతుంది. ఈ ప్రమాధం లేకుండా సెన్సర్లు వెంటనే పంటను పట్టాతో కప్పివేస్తాయి. రైతులు ఎక్కడ ఉన్నా నిశ్చింతంగా ఉండవచ్చని ఈ యంత్రాన్ని తయారు చేసిన 9వ తరగతి విద్యార్థులు డి.మోహన్ స్వరాజ్, మోహనకృష్ణలు చెప్పారు. సాంకేతికతను వ్యవసాయానికి జోడించి యంత్రాన్ని రూపొందించినందుకు విద్యార్థులు, వారికి మార్గదర్శనం చేసిన ఉపాధ్యాయుడు జి. చంద్రశేఖర్‌లను, హెచ్ఎం జ్యోతి, సీనియర్ టీచర్లు అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



విద్యార్థులు రూపొందించిన ఆరబెట్టిన పంటను కాపాడే యంత్రం



రూపొందించిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం జ్యోతి



స్వామికి ఉంజల్ సేవ చేస్తున్న ఆలయ పర్యవేక్షకుడు మధుసూదనరావు

వైభవంగా సుబ్బారాయుడి ఆరుద్రోత్సవం

మోపిదేవి, జనవరి 2 : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆరుద్రోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. పరమశివుని జన్మనక్షత్రమైన ఆరుద్రాన్ని పురస్కరించుకుని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, పంచామృతాలతో అభిషేకాలు, ఉంజల్ సేవ కన్నులవిందుగా జరిపారు. ప్రధాన అర్చకులు బుద్దు పవన్‌కుమార శర్మ, వేదపండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మల ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామికి విశేష పూజలు జరిపారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన మయూర వాహనంపై స్వామిని ఆశీసులను గావించి విశేష అలంకరణ చేశారు. భక్తజనుల జయజయ ధ్వానాల నడుమ మంగళవాయిద్యాలతో స్వామి గ్రామోత్సవానికి బయలుదేరారు. ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావు కొబ్బరికాయలు కొట్టి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. మయూర వాహనంపై ఊరేగింపుగా వెళ్తున్న స్వామికి గ్రామస్థులు పసుపు, కుంకుమలు, కొబ్బరికాయలు సమర్పించారు. ఆలయ సిబ్బంది భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

జన్మభూమిపై వార్డుల్లో ప్రచారం

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ నాయకులు బాజానీ తదితరులు కోరారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో వారు పర్యటించారు. జన్మభూమిలో ప్రజలు తమ సమస్యలను అధికారులకు చెప్పుకునేందుకు వీలు కల్పించారని వారు పేర్కొన్నారు.



3, 4 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాలు

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: పట్టణంలోని 3, 4 వార్డుల్లో మంగళవారం సాయంత్రం జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. 3వ వార్డులో కౌన్సిలర్, ఉప ప్రతిపక్ష నాయకుడు శీలం బాబ్జీ సభకు అధ్యక్షత వహించారు. పలు సమస్యలను ప్రజలు ప్రస్తావించారు. 4వ వార్డులో కౌన్సిలర్ చలమలశెట్టి లక్ష్మీమాధురి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు తాడికొండ పూర్ణ, కమిషనర్ జస్వంతరావు తదితరులు పాల్గొన్నారు. మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్ పర్యవేక్షించారు.


పెదపట్నంలో జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర. చిత్రంలో పరిశీలకుడు శ్రీధర్ తదితరులు, అభివృద్ధిపై కళాకారుల బుర్రకథ

రూ.1,560 కోట్లతో అభివృద్ధి పనులు

పెదపట్నం, కానూరు, గోకవరం జన్మభూమి సభల్లో మంత్రి రవీంద్ర

మచిలీపట్నం - రూరల్, జనవరి 2: గత మూడున్నరేళ్లలో నియోజకవర్గంలో రూ.1,560 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మండల పరిధిలోని పెదపట్నం, కానూరు, గోకవరంలో మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమాలలో మంత్రి మాట్లాడారు.

రేషన్ షాపుల్లో బియ్యంతో పాటు, పంచదారను సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు. చంద్రన్న మాల్స్‌లో 500 రకాల వస్తువులను 10 నుంచి 20 శాతం మార్కెట్ కంటే తగ్గింపు ధరతో అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 21,626 పించన్లు అందించామన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 5 వేల పించన్లు అందించామని, ఐదో విడత జన్మభూమిలో మరో 2 వేల మందికి పించన్లు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక లోటు ఉన్నా 84 వేల కోట్ల రూపాయల మేర రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పెదపట్నంకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, దీంతోపాటు మంగినపూడి బీచ్ రోడ్డు విస్తరించి నాలుగు లైన్ల రహదారి నిర్మిస్తున్నామని, బీచ్‌ను టూరిజం స్పాట్‌గా చేస్తామన్నారు.

ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జన్మభూమి కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిస్తామనే ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తామన్నారు.

జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్ మాట్లాడుతూ, రూ.15 కోట్లతో పెదపట్నంను అభివృద్ధి చేయడం టీడీపీ ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. గ్రామ ప్రముఖుడు, టీడీపీ సీనియర్ నాయకుడు మీనవల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ, పెదపట్నంలో ఆక్వా సాగుకు అనుమతుల విషయంలో సమస్యలు తొలగిపోవడం లేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతోపాటు పంటల బీమా కూడా అందడం లేదన్నారు. కానూరులో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, పేదలకు ఇళ్ల స్థలాలను టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, మరుగుదొడ్లు, ప్రజారోగ్యంపై బుర్రకథలు గ్రామస్థులను ఆకట్టుకున్నాయి.

పెదపట్నం, కానూరు గ్రామ సర్పంచులు గడిదేశి సంధ్య, గోపు వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ చేబోయిన అరుణకుమారి, మండల టీడీపీ అధ్యక్షుడు కుంచే నాని, ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ, మండల ప్రత్యేకాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా ఆసుపత్రి వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు తలారి సోమశేఖరరావు, తహసీల్దారు నారదముని, ఎంఈవో దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వార్తలు


పట్టణంలో నిరసన ర్యాలీ చేస్తున్న వైద్యులు

బందరు వైద్యుల నిరసన ర్యాలీ

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం నిబంధనలను తోసిపుచ్చి వైద్యులతో సంప్రదించకుండా నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం తగదని ఐఎంఏ బందరు పట్టణ అధ్యక్షుడు డా.బి.శ్రీనివాసాచార్యులు అన్నారు. కౌన్సిల్ ఏర్పాటుపై నిరసనగా మంగళవారం బందరు వైద్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ, అల్లోపతి వైద్యులకు వైద్య విద్యను నిర్దేశించే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసే లక్ష్యంతోనే నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. డా.శివప్రసాద్, డా.కేశవకృష్ణ, డా.సాయిప్రసాద్, డా.రామప్రభు, డా.శైలజ, డా.లక్ష్మీకుమారి, డా.వాణికుసుమ తదితరులు పాల్గొన్నారు. బస్టాండ్ నుంచి కోనేరుసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

రైతుబజార్ ధరలు



టమాటో 10.00, వంగ 19.00 బెండ 24.00, పచ్చిమిర్చి 20.00, కాకర 21.00, బీర 26.00, క్యాబేజి 12.00, క్యారెట్ 40.00, దొండ 15.00, బంగాళాదుంప 13.00, ఉల్లిపాయలు 39.00, గోరుచిక్కుళ్ళు 20.00, దోస 20.00, సొర 10, పొట్ల 13, అరటి 6, చిక్కుడుకాయలు 26, చామ 30.00, మునగ 10, ఆకుకూరలు కట్ట 2.00, కంద 26.00, బీట్‌రూట్ 36.00, కీరదోస 14.00, బీన్స్ 40.00, కాప్సికం 44.00, అలచంద 34.00, విడిగోంగూర కేజి 40.00, చిలకడదుంప 24.00, నిమ్మకాయలు 12.00, బొప్పాయి 20.00, కొత్తిమీర 6, పొదీనా 9, మామిడి 10, కొబ్బరికాయలు 20, అల్లం కేజి 34.00, వెల్లుల్లి కేజి 48.00, ముల్లంగి 7.00

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 2 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 2 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 2 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 2 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

సామూహిక సీమంతం


నాలుగో వార్డులో మంగళవారం రాత్రి సామూహిక సీమంతం కార్యక్రమంలో మంత్రి రవీంద్ర పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు - **మచిలీపట్నం-టౌన్**

పశు వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: పంటల తరువాత పాడిపరిశ్రమకే రైతులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, పశు వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి పశుసంవర్ధకశాఖ రూపొందించిన ప్రగతి పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షీరసాగర పథకం, సునందిని పథకం పశు గ్రాస క్షేత్రాల పథకం, గొర్రెలు, మేకల యూనిట్ల రుణ సౌకర్యాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొనకళ్ల నారాయణరావు, చైర్మన్ బాబాప్రసాద్, పశు సంవర్ధక శాఖ ఏడీ హరిప్రసాద్, స్పెషలాఫీసర్ రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పశుసంవర్ధక శాఖ ప్రగతి పత్రాలను విడుదల చేస్తున్న మంత్రి రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు, మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్ తదితరులు

ఉద్యాన రైతులకు రాయితీలు

మోపిదేవి, జనవరి 2: కూర గాయలు సాగుచేస్తున్న రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీపై విత్తనాలు, యంత్ర పరికరాలు అందజేస్తున్నట్లు ఉద్యానశాఖాధికారి రాజశేఖర్ తెలిపారు. ఎకరాకు రూ.1200 చొప్పున ఐదు ఎకరాల వరకు రాయితీ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కూరగాయ పంటలు సాగు చేసే రైతులు సంఘాలుగా ఏర్పడినట్లైతే వారికి రూ.4 లక్షల విలువ చేసే టాటా ఏసీ వాహనం 50 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు చెప్పారు. దొండ రైతులు కాంక్రీట్‌తో పందిరి వేసుకున్నట్లైతే రూ.లక్ష, వెదురు కర్రలతో పందిరివేస్తే రూ.30 వేలు అందిస్తున్నామన్నారు.

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

ఘంటసాల, జనవరి 2: మినుము పంటపై ఆశించి తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏవో మురళీకృష్ణ రైతులకు సూచించారు. మంగళవారం ఘంటసాలపాలెం, కొత్తపల్లి, తాడేపల్లి గ్రామాలలో సాగు చేస్తున్న మినుము పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రస్తుతం మినుముపైరును లద్దె పురుగు ఆశించిందన్నారు. దీని నివారణకు క్లోరోపైరిఫాస్ 500 ఎం.ఎల్ లేదా ట్రైజోఫాస్ 400 ఎం.ఎల్ ఏదొక మందును పిచికారి చేయాలన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న అనంతకుమార్

విద్యార్థులు, మహిళలకు కౌన్సెలింగ్ సెంటర్


మచిలీపట్నం-టౌన్, జనవరి 2: విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులకు కౌన్సెలింగ్ ఇస్తూ వారిలో ఆత్మవిశ్వాసం కల్పిస్తామని కౌన్సెలింగ్ సైకాలజిస్టు అనుమకొండ అనంత్‌కుమార్ అన్నారు. రాజా సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ ఇన్‌స్పైర్ ఆవరణలో మంగళవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల యువత ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, భార్యాభర్తల మధ్య విభేదాలు పెరుగుతున్నాయని, వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొనేందుకు, ఆత్మస్థైర్యం కల్పించేందుకు ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు. ఈ నెల 4న ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు కేంద్రాన్ని ప్రారంభిస్తారన్నారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, ప్రొగ్రెసివ్ సైకాలజిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా.వింజనపు జనార్దనం, మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని, చైర్మన్ బాబాప్రసాద్ తదితరులు పాల్గొంటారన్నారు.

Describe Darwin's theory of evolution

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.
Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.
According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.
1.Population remains fairly constant even though all species produce a large number of off springs.
2. This is due to 'competition' or struggle for existence between same and different species.
3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.
4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.
Variations are beneficial to the species because:
1. They enable the organisms to adapt themselves in changing environment.
2. Variations form the basis of heredity.
3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:
1. Sexual reproduction results into variations.
2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.
3. Genetic drift provides diversity without any adaptation.
4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.
Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.
Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.
The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:
1. DNA studies.
2. Number of chromosome is same,
3. All have a common ancestor.
4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.


11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.
The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)
పెదపారుపూడి, జనవరి 2: గ్రామాలు స్వచ్ఛత దిశగా ఉండేందుకు ప్రజలందరూ సహకరించాలని నాగాపురం సర్పంచ్ కర్రె చిట్టిబాబు అన్నారు. మండలంలోని నాగాపురం గ్రామంలో మంగళవారం ఆత్మగౌరవ దీక్షలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంట్లో చెత్తను రోడ్లపై వేయకుండా పంచాయతీ కేటాయించిన స్థలంలోనే వేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగదేశి సునీత పాల్గొన్నారు.

నేడు గురజాడలో జన్మభూమి

పమిడిముక్కల, జనవరి 2: మండలంలో బుధవారం ఉదయం 8-30 గంటలకు గురజాడ, మధ్యాహ్నం 12-30కి తాడంకిలో ఎంపీడీవో విద్యాధరి ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ జరుగుతుంది. ఉదయం 8-30 గంటలకు హనుమంతపురం, మధ్యాహ్నం 12-30 గంటలకు వేల్పూరు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరుగుతాయి.



వ్యవసాయ పరికరాలు అర్హులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తున్న గ్రామస్థులు



గూడపాడులో అధికారులను నిలదీస్తున్న ప్రజలు



ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వివరిస్తున్న కార్యదర్శి ప్రభుకుమార్

సమస్యలపై నిలదీత

పెదపారుపూడి: సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి-మా ఊరు కార్యక్రమం అని ఎంపీపీ కాజ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీషలు అన్నారు. మండలంలోని భూషణగుళ్ళ, గురువిందగుంట గ్రామాల్లో మంగళవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. భూషణగుళ్ళలో జరిగిన కార్యక్రమంలో వివిధ సమస్యలపై గ్రామస్థులు అధికారులను నిలదీశారు. రుణమాఫీ కోసం అర్జీలు పెట్టినా ఇప్పటి వరకు అందలేదని రైతులు ప్రశ్నించారు. రైతుబంధు పథకం కింద సబ్సిడీపై ట్రాక్టర్లకు పెట్టుకుంటే అర్హులకు ఇవ్వకుండా అనర్హులకు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లకోసం అడిగితే అధికారులు ఇంకా రాలేదని, కొన్ని రోజులలో అందజేస్తామని చెప్పడంపై గ్రామస్థులు మండిపడ్డారు. అలాంటప్పుడు ఈ సభలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. దాంతో అధికారులు పెన్షన్లు మంజూరుకు కాకపోయినా తాత్కాలిక పేర్లను సభలో ప్రకటించారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు మాట్లాడారు.

గురువిందగుంట గ్రామంలో గంగిరెద్దుల ఎల్లబల్ల ప్రదర్శన, గొబ్బెమ్మలు, రంగవల్లులు సంక్రాంతి శోభను తెచ్చాయి. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్‌ల సందేశాలను చదివి వినిపించారు.

కార్యక్రమంలో జడ్పీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి శ్రీదేవి, ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎస్. బుల్లిబాబు, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, ఎంపీటీసీ సభ్యురాలు చేబ్రోలు సుజాత, కూచిపూడి జ్యోతి, సర్పంచ్ గోగం వరలక్ష్మి, నాగదేశి దమయంతిరాజు, నీటి సంఘం అధ్యక్షులు కొల్లి రమణకుమార్, జన్మభూమి కమిటీ సభ్యుడు రాజా, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో...

జన్మభూమి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మెరసనమెట్ల దుర్గమ్మ ప్రజలను కోరారు. పమిడిముక్కల మండలంలో మంగళవారం జన్మభూమి-మాఊరు గ్రామ సభలు జరిగాయి. మర్రివాడలో సర్పంచ్ ఒంపుగడల హేమలత అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో మెరక భూముల రైతులు తమ పొలాలకు సాగునీరు సకాలంలో అందటం లేదని విన్నవించారు. గోపువానిపాలెం గ్రామంలో సర్పంచ్ యార్లగడ్డ శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామంలోకి వచ్చే రహదారి అధ్వానంగా ఉందని, దానిని బాగుచేయాలని కోరారు. మర్రివాడ, గోపువానిపాలెంలో ఎంపీపీ మెరసనమెట్ల దుర్గమ్మ, ఎంపీడీవో విద్యాధరి టీము సభ్యులు పాల్గొన్నారు.

- వీరంకిలో సర్పంచ్ దారం కుమారి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో బందరు కాలువగట్టు వాసులు తమకు మరుగుదొడ్లు కట్టించాలని కోరారు.
- అమీనపురంలో సర్పంచ్ నరాలశెట్టి నాంచారయ్య అధ్యక్షన జరిగిన గ్రామసభలో పలువురు రైతులు తమ పొలాల్లోని చెరకు చెత్తను తగులబెట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. తహసీల్దార్ రాజకుమారి స్పందిస్తూ జిల్లా అధికారుల నుంచి అనుమతి తెచ్చుకోవాలని, లేకుంటే కాల్చివేతను అడ్డుకుంటా మని సూచించారు. మండల ప్రత్యేకాధికారి పెంటోజీరావు జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్నారు. ఎంపీడీవో విద్యాధరి, తహసీల్దార్ రాజకుమారి టీములకు చెందిన అధికారులు జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్నారు.

పెన్షన్ల వివరాలు చెప్పరేంటి?

గూడపాడు (కూచిపూడి), జనవరి 2: గ్రామంలో మంజూరైన పెన్షన్ల వివరాలు తెలపాలని గూడపాడు పంచాయతీ పాలకవర్గ సభ్యులు లుక్కా నాగేశ్వరరావు అధికారులను నిలదీశారు. మంగళవారం గూడపాడు, మొవ్వపాలెం గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులు వివరిస్తూ ఉగాది నాటికి పెన్షన్లు అందిస్తామని తెలపటంతో పాలకవర్గ సభ్యులు లుక్కా నాగేశ్వరరావు మనుష్యులు చనిపోయాక పెన్షన్లు అందిస్తారా అంటూ ఆగ్రహంగా ప్రశ్నించారు. సీపీఎం నేతలు కూరపాటి కృష్ణమూర్తి, శీలం ప్రకాశరావులు గత జన్మభూమిలో వచ్చిన అర్జీలు, అధికారులు చూపించిన పరిష్కారాలను సభలో వివరించాలని అనేక పర్యాయాలు పట్టుబట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు పెన్షన్లు, రేషన్‌కార్డుల గురించి ప్రశ్నించారు. కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలారపు మంగమ్మ, సర్పంచ్ బొప్పన స్వర్ణలతాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు కంభం రామలక్ష్మి, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎండీవో ఆనందరావు, తహసీల్దార్ రామానాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

యాకమూరు(తోట్లవల్లూరు): సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అధికారులు పరిష్కరించాలని ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మండలంలోని యాకమూరు, గరికపర్రు గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. యాకమూరు ఎంపీయూపీ పాఠశాలలో సర్పంచ్ గాదె కనకదుర్గ అధ్యక్షతన ఏర్పాటైన గ్రామసభలో అధికారులు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎప్పటి నుంచో జన్మభూమి కార్యక్రమం ఉందని తెలిసినప్పటికీ పింఛన్ లబ్ధిదారుల జాబితాలను తయారు చేయకపోవటం బాధాకరమన్నారు. రేషన్ కార్డులు నామమాత్రంగా ఇచ్చి ఇతర సమస్యలను పక్కన పెట్టటం శోచనీయమన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడారు.

గరికపర్రులో 32 అర్జీలు

గరికపర్రులో సర్పంచ్ నడకుదురు రాజేంద్ర అధ్యక్షతన జరిగిన సభలో ఇళ్లస్థలాలు కావాలని 32 మంది చెరువుకట్ట, దళితవాడ ప్రజలు అధికారులను కోరారు.

గ్రామసభల్లో మండల ప్రత్యేకాధికారి జి. నాగేశ్వరరావు, ఎంపీడీవో ఎస్ఈ పద్మసుధ, తహసీల్దార్ జి. భద్రు, ఎంపీటీసీ సభ్యులు బొమ్మారెడ్డి కోటిరెడ్డి, ఆరేపల్లి శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ ఎ అరుణకుమారి, డాక్టర్లు గోపాలనాయక్, పద్మజ పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మాట్లాడే అవకాశమేది

ఇదిలా ఉండగా గ్రామసభల్లో కేవలం అధికారులు మాత్రమే ప్రసంగిస్తున్నారు. అధికారులు తమ శాఖల ప్రగతి నివేదిక తెలిపిన తరువాత ప్రజలకు మాట్లాడే అవకాశం ఇవ్వటం లేదు. గతంలో గ్రామంలో సమస్యలుంటే తెలపమని కోరేవారు. ఇపుడు కేవలం అర్జీలు మాత్రమే స్వీకరిస్తున్నారని, తమకు మాట్లాడే అవకాశం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



తోట్లవల్లూరు మండలం యాకమూరులో కార్డులు అందిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ కనకదుర్గ, ఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్ గురుమూర్తి, ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, ఎంపీడీవో పద్మసుధ, తహసీల్దార్ భద్రు

గ్రిగ్ మెమోరియల్ పోటీలకు బరి సిద్ధం

కపిలేశ్వరపురం (పమిడిముక్కల) జనవరి 2: కపిలేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 81వ గ్రిగ్ మెమోరియల్ బాలుర సబ్‌జోన్ ఆటల పోటీలకు సిద్ధమవుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు, వ్యాయామోపాధ్యాయులు, క్రీడా పరిశీలకులకు తగిన వసతి, ఆట స్థలాలను సక్రమ నిర్వహణకు తగు చర్యలు చేపట్టారు. ఆటస్థలాన్ని లెవల్ చేసి, రబ్బీసు వేసి చదునుగా ఉండేందుకు రోలర్‌తో రోలింగ్ చేయిస్తున్నారు. ఆటస్థలం సరిహద్దులో ఉన్న ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారు. పంట కాలువ పూడికతో పాటు ముళ్లపొదలు తొలగించే పనిని చేపట్టారు. రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో ఆట స్థలం క్రీడాకారులకు అందుబాటులో ఉంచేందుకు నిర్వాహకులు తగు చర్యలు తీసుకుంటున్నారు. చాలాకాలం తర్వాత కపిలేశ్వరపురం హైస్కూల్‌కు గ్రిగ్ పోటీలు నిర్వహించే అవకాశం రావటంతో స్థానిక పెద్దలు తమ వంతు సహకారం అందజేస్తున్నారు. క్రీడలు సుహృద్భావ వాతావరణంలో, అందరికీ అన్ని సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక పెద్దలతో పాఠశాల సిబ్బంది కమిటీలను వేసి పనులను వేగంగా నిర్వహిస్తున్నారు.



పిచ్చికంప తొలగించి ఆవరణను, పంటబోదెను శుభ్రం చేస్తున్న నిర్వాహకులు.

శివాలయంలో శివ ముక్కోటి

తోట్లవల్లూరు: తోట్లవల్లూరులో మంగళవారం శివ ముక్కోటి సందర్భంగా స్థానిక శ్రీమద్భ్రమరాంబ చెన్నమల్లికార్జునస్వామి ఆలయంలో భక్తులు ఉత్తర ద్వారం నుంచి దైవదర్శనం చేసుకు న్నారు. తెల్లవారుజామున 5 గంటలకు భక్తులు భారీగా తరలి వచ్చి ఆర్అండ్బీరోడ్డు వైపున ఉత్తర ద్వారం వద్ద బారులు తీ రారు.



చెన్నమల్లికార్జునస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

జన్మభూమికి తాటాకు పందిరి

ముఖ్యమంత్రి స్ఫూర్తితో...

కృష్ణాపురం (పమిడిముక్కల) జనవరి 2: జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని పది రోజుల పాటు పండుగలా జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు అందుకు తగిన ఏర్పాట్లు చేపట్టారు కృష్ణాపురం సర్పంచ్ మంటాడ వీరరాఘవులు. గురువారం కృష్ణాపురం గ్రామ పంచాయతీలో జన్మభూమి గురువారం కార్యక్రమం జరుగ నుంది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఆవరణ అంతా తాటాకు తెచ్చి చలువ పందిరి వేసారు. కార్యాలయ ఆవరణ పరిశుభ్రం చేశారు. ప్రధాన గేట్, నేమ్‌బోర్డు, పంచాయతీ భవనానికి రంగులు వేశారు. పెళ్లి పందిరిని తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఏ కార్యక్రమమైన రెండు గంటల టెంట్ వేసి, తాత్కాలికంగా పాటు కార్యక్రమం పూర్తయ్యాక వెంటనే తీసివేస్తున్నారు. ఇలాంటి పరి స్థితిలో చలువ పందిరి వేయాలనే ఆలోచన రావడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సర్పంచ్ ఆంధ్రజ్యోతితో మాట్లా డుతూ గురువారం గ్రామసభ జరిగే నాటికి పందిరిని పూర్తిగా అలంకరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు ఈ విధంగా చేయాలనే ఆలోచన వచ్చినట్టు ఆయన చెప్పారు. కార్యదర్శి పి. సత్యనారాయణరాజు చలువ పందిరికి కావలసిన ఏర్పాట్లను



ఫిజియోథెరపీ ప్రతిరోజూ చేయించాలి

12 మందికి చికిత్స

పెదపారుపూడి, జనవరి 2: ప్రతిరోజు వ్యాయమం చేయడం ద్వారా అంగవైకల్యం త్వరగా దూరమవుతుందని ఫిజియోథెరపీ వైద్యులు శ్యాంప్రసాద్ అన్నారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం ఫిజియోథెరపీ క్యాంపులను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగవైకల్యం కలిగిన 12 మంది చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. తల్లిదండ్రులు ఇంటి వద్ద కూడా వ్యాయామం చేయిస్తే అంగవైకల్యం త్వరగా తగ్గుతుందన్నారు. ప్రభుత్వం వీరిని అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఐఈఆర్టీ హరిబాబు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా...

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ ముఖ్య కమిషనర్ హరిజోహార్‌లాల్

పామర్రు, జనవరి 2: వ్యవసాయ రంగం రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో అభివృద్ధి చెంది ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకం కావడం శుభపరిణామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ ముఖ్య కమిషనర్, పామర్రు నియోజకవర్గ జన్మభూమి ప్రభుత్వాధికారి హరిజోహార్‌లాల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పసుమర్రు గ్రామంలో మంగళవారం జరిగిన ఐదవ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని మన రాష్ట్ర రైతాంగం వినియోగించుకుని గణనీయమైన ఫలితాలు సాధిస్తుందన్నారు. యువ ఇంజనీర్లు ముందుకు రావడమే రాష్ట్రానికి గర్వకారణమన్నారు. దీంతోపాటు ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు ఆసక్తి చూపి ముందుకు సాగుతూ ప్రజారోగ్య పరిరక్షలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మండల ప్రత్యేకాధికారి కె. సుబ్రహ్మణ్యం, పామర్రు జడ్పీటీసీ సభ్యురాలు పి. శశి, ఎంపీపీ దగ్గుబాటి ఉషా, సాంఘిక సంక్షేమాధికారి శోభరజనీ ప్రసంగించారు. సర్పంచ్ బొప్పన కుసుమకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామంలో అర్హులైన వారికి రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా చెక్కులు, రూ. 1,43,600 విలువైన ఉపకార వేతనాలు మొదటిరోజు జన్మభూమి - మా ఊరు సభల ద్వారా అందించామని వెలుగు ఏపీఎం వసంతరావు తెలిపారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఎన్. జానకిదేవి, తహసీల్దార్ మట్టా పద్మకుమారి, వ్యవసాయాధికారి బి. రంగనాథబాబు, కనకదుర్గ దేవస్థానం బోర్డు సభ్యులు పామర్తి విజయశేఖర్, ఎస్ఈ పి రాంబాబు, హౌసింగ్ విద్యుత్ ఏఈలు భవానీశంకర్, నాగేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, ఇరిగేషన్ ఏఈ బేగ్ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న హరిజోహార్‌లాల్, పక్కన సుబ్రహ్మణ్యం, ఎంపీపీ ఉష, ఎంపీడీవో, తహసీల్దార్



సభలో మాట్లాడుతున్న హరిజోహార్‌లాల్, పక్కన సుబ్రహ్మణ్యం, ఎంపీపీ ఉష, ఎంపీడీవో, తహసీల్దార్

ఆరోగ్య పరిస్థితులపై ఆరా

జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొనే సిబ్బంది, అ ధికారుల ఆరోగ్య పరిస్థితులపై స్పెషల్‌ఆఫీసర్ హరిజోహార్‌లాల్ పేరుపేరున ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణ ఎంత ముఖ్యమో ఆరోగ్యం పట్ల జాగ్రత్త కూడా అంతే ముఖ్యమని ఆకాంక్షించారు. ఇదే విధంగా పెరిశేపల్లి, జుమువరంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మండలస్థాయి టీమ్ సభ్యులు పాల్గొన్నారు. సంబంధిత గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పెరిశేపల్లి, జురువరం సర్పంచ్‌లు చపాల నాగవల్లి, జన్ను మురళీలు పాల్గొన్నారు.

పండుగలా జన్మభూమి...

పండుగ వాతావరణంలో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో బిళ్ళపాడు కళాజాత నిర్వాహకులు శేఖర్ బృందం నిర్వహించిన కళాజాత ప్రదర్శనలు, మహిళలు వేసిన రంగవల్లులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్, వీరంకి మోహన్‌రావు, బొప్పన కోటేశ్వరరావు, వల్లూరిపల్లి గణేష్ జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూ.1,560 కోట్లతో అభివృద్ధి పనులు

పెదపట్నం, కానూరు, గోకవరం జన్మభూమి సభల్లో మంత్రి రవీంద్ర

మచిలీపట్నం - రూరల్, జనవరి 2: గత మూడున్నరేళ్లలో నియోజకవర్గంలో రూ.1,560 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మండల పరిధి లోని పెదపట్నం, కానూరు, గోకవరంలో మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్ర మాలలో మంత్రి మాట్లాడారు.

రేషన్ షాపుల్లో బియ్యంతో పాటు, పంచదా రను సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు. చంద్రన్న మాల్స్‌లో 500 రకాల వస్తువులను 10 నుంచి 20 శాతం మార్కెట్ కంటే తగ్గింపు ధరతో అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 21,626 పింఛన్లు అందించామన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 5 వేల పింఛన్లు అందించామని, ఐదో విడత జన్మభూ మిలో మరో 2 వేల మందికి పింఛన్లు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక లోటు ఉన్నా 84 వేల కోట్ల రూపాయల మేర రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పెదపట్నంకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, దీం తోపాటు మంగినపూడి బీచ్ రోడ్డు విస్తరించి నాలుగు లైన్ల రహదారి నిర్మిస్తున్నామని, బీచ్‌ను టూరిజం స్పాట్‌గా చేస్తామన్నారు.

ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లా డుతూ, జన్మభూమి కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిస్తామనే ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తామన్నారు.

జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్ మాట్లా డుతూ, రూ.15 కోట్లతో పెదపట్నంను అభివృద్ధి చేయడం టీడీపీ ప్రభుత్వానికే సాధ్యమైందన్నా రు. గ్రామ ప్రముఖుడు, టీడీపీ సీనియర్ నాయ కుడు మీనవల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ, పెదపట్నంలో ఆక్వా సాగుకు అనుమతుల విష యంలో సమస్యలు తొలగిపోవడం లేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతోపాటు పంటల బీమా కూడా అందడం లేదన్నారు. కానూరులో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లా డుతూ, పేదలకు ఇళ్ల స్థలాలను టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సాంస్కృ తిక కార్యక్రమాలు, మరుగుదొడ్లు, ప్రజారోగ్యంపై బుర్రకథలు గ్రామస్థులను ఆక ట్టుకున్నాయి.

విద్యార్థులకు బహుమతులు

చల్లపల్లి, జనవరి 2: 2016-17 విద్యాసంవత్సరంలో స్థానిక ఎస్ఆర్‌వైఎస్పీ హైస్కూల్‌లో 6-10వ తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఎల్ఐసీ అవనిగడ్డ వారు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. మంగళవారం మధ్యాహ్నం బహుమతి ప్రదానోత్సవం జరిగింది.

ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నారాయణ రావు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా శ్రమించాలని కోరారు. ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు, హైస్కూల్ ఇన్‌చార్జ్ భూపాల్, ఏబీఎం శ్రీకాంత్, డీవోలు బాషా, సాయిరాం కిరణ్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

రెండు గ్రామసభల్లో 161 అర్జీలు



గరికపర్రు గ్రామసభ వద్ద అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

తోట్లవల్లూరు: మండలంలోని యాక మూరు, గరికపర్రు గ్రామాల్లో మంగళ వారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ప్రజల నుంచి 161 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. యాకమూరులో 57, గరికపర్రులో 104 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ జి. భద్రు తెలిపారు. యాక మూరులో రేషన్‌కార్డుల కోసం 25, ఇండ్ల స్థలాల కోసం 12, పక్కా గృహాల కోసం 10, పింఛన్ల కోసం 9 అర్జీలు, గరికపర్రులో ఇళ్ల స్థలాల కోసం 32, రేషన్‌కార్డుల కోసం 19, పక్కా గృహాల కోసం 27, పింఛన్ల కోసం 20, ఇతర సమస్యలపై ఆరు అర్జీలు అందాయని తెలిపారు. ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ ఏడుకొండలు తదితరులు అ ర్జీలు స్వీకరించారు.

పింఛన్ల కోసం వచ్చి రిక్తహస్తాలతో...



గరికపర్రు గ్రామసభకు వచ్చిన ప్రజలు

తోట్లవల్లూరు: జన్మభూమిలో కొత్త పింఛన్లు పంపిణీ చేస్తారని ప్రభుత్వం ప్రకటించగా తోట్లవల్లూరు మండలంలో మాత్రం ఒక్క కొత్త పింఛన్ కూడా మంజూరు కాని పరిస్థితి నెలకొంది. మంగ ళవారం యాకమూరు, గరికపర్రు గ్రా మాల్లో జరిగిన జన్మభూమిలో పింఛన్ల కోసం వచ్చిన లబ్ధిదారులు ఉసూరుమంటు తిరిగి వెళ్ళారు. మండలంలో 460 మంది పింఛన్ల కోసం దరఖాస్తులు చేశారు. అందరిపేర్లు ఆన్‌లైన్ చేశారు. జన్మభూ మిలో వీరికి కొత్త పింఛన్లు అందాల్సి ఉంది. అయితే ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన నియోజకవర్గానికి ప్రభుత్వం ఇచ్చిన పింఛ న్లను ఐదు మండలాలకు కేటాయించాల్సి ఉందని, కొన్ని అనివార్య కారణాలతో ఈ కేటాయింపులు జరపలేదని, అందువల్ల పింఛన్లు అందించలేకపోతున్నామని అధికారులు గ్రామసభల్లో వెల్లడించారు.

వైభవంగా శాంతి కల్యాణం


అవనిగడ్డ, జనవరి 2: స్థానిక సువర్చలా సమేత ఆంజనేయస్వామికి శాంతి కల్యాణం మంగళవారం జరిగింది. విజయరాఘవ పణికుమార్ బ్రహ్మత్వంలో కల్యాణ మహోత్సవాన్ని నిర్వ హించారు. ఈవో గోపాలరావు పర్యవేక్షించారు.

Describe Darwin's theory of evolution

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:

1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.


The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)

With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase

10th Biology

due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

దివ్యాంగులకు అన్నదానం

గుడ్లవల్లేరు, జనవరి 2 : లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటరేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ 102వ జయంతిని పురస్కరించు కొని "రీలివింగ్ హాంగర్" కార్యక్రమాన్ని ప్రపంచ వ్యాప్తంగా అన్ని లయన్స్ క్లబ్‌లు 11 రోజుల పాటు అన్నదానాలు నిర్వహిస్తున్నాయి. మంగళవారం గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక దివ్యాంగుల పాఠశాలలోని విద్యార్థులకు, ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు.



సంక్షిప్తం



మోటారును పంపిణీ చేస్తున్న నాగబాబు

అంగన్‌వాడీ కేంద్రానికి మోటారు వితరణ

గుడ్లవల్లేరు, జనవరి 2 : కూడార బాలాజినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి స్థానిక టీడీపీ సెక్రటరీ కళ్యాణపు నాగబాబు సొంత నిధులతో మోటారు అందజేశారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రానికి ఈ మోటార్‌ను అంగన్‌వాడీ టీచర్‌కు అందజేశారు. ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు నీటిని చేసే పైపులైన్‌లు, రూ. 6 వేల వ్యయంతో మోటారును అంద జేశామని నాగబాబు తెలిపారు.



పంచాయతీకి వాటర్ కూలర్ అందజేత

నందివాడ, జనవరి 2 : మండలంలోని తుమ్మలపల్లి గ్రామ పంచాయతీకి గూడపాటి రూ. 10 వేల విలువ చేసే వాటర్ కూలర్‌ను ఉచితంగా సర్పంచ్ రత్నప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుటుంబం తరపున సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాగర రాణి, గ్రామ ప్రముఖులు సాంబయ్య, ప్రసాద్, అమృతబాబు, రాధాకృష్ణ, బాబురావు పాల్గొన్నారు.

సినిమాలు

శ్రీలక్ష్మి	జ్యూమంజి
శ్రీబ్రహ్మ	2 కంట్రీస్
శ్రీరామ్	కుటుంబ కథాచిత్రం
భాస్కర్ 35 ఎం.ఎం	ఎంసీఏ
భాస్కర్ 70 ఎం.ఎం	ఒక్క క్షణం
సింధూర	ఎంసీఏ
బొమ్మరిలు	హలో
బొమ్మరిల్లు మినీ	సప్తగిరి ఎల్ఎల్‌బి
బాలాజి	ఉన్నది ఒక్కటే జిందగీ

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

చైర్మన్ యలవర్తి, మాజీ ఎమ్మెల్యే రావి, ఆర్డీవో చక్రపాణి

గుడివాడ టౌన్, జనవరి 2 : పండుగ వాతావరణాన్ని తలపించేలా జన్మభూమి - మా ఊరు గ్రామసభలను అధికారులు ఏర్పాటుచేశారు. నోడల్ అధికారి, ఆర్డీవో చక్రపాణి నాగవరప్పాడు 1వ వార్డులో జన్మభూమి - మా ఊరును ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్రజలచే జన్మభూమి ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సందేశాన్ని వివరించారు. మున్సిపల్ చైర్మన్ యలవర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించుకోవడానికి చక్కటి వేదిక జన్మభూమి అని అన్నారు. 2018లో మొదటి విడత 3,312 మందికి ముఖ్యమంత్రి చేతులమీదుగా గృహప్రవేశాలు జరిపిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం పెన్షన్లు, రేషన్ కార్డులు ఇళ్ళ స్థలాల మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, 19వ వార్డు కౌన్సిలర్ నండూరి ప్రసాద్ పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

● **గుడివాడ రూరల్, జనవరి 2 :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలు ఆర్థికంగా ఎదగడానికి చాలా పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని జిల్లా వైస్ చైర్మన్ శాయన పుష్పావతి అన్నారు. మంగళశారం బిళ్ళపాడు, సైదేపూడి గ్రామాల్లో 5వ విడత జన్మభూమి - మా వూరు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులు తొలిసారిగా ప్రారంభించిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వివిధ రకాల యంత్రాలు, యంత్ర పరికరాలు అందిస్తుం దన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కనకదుర్గ బిళ్లపాడ, ఎంపీడీవో కె.జ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ఒకటవ వార్డులో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్మన్ యలవర్తి



గ్రామసభలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి

● **నందివాడ, జనవరి 2 :** ప్రజల సమస్యల పరిష్కారానికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని గుడివాడ టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని అరిపిరాల, పుట్టగుంట, చినలింగాల, గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం సదస్సులు మంగళవారం జరిగాయి. టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ మార్కెట్ యార్డు చైర్మన్ ఆరేకపూడి రామశాస్త్రులు సదస్సులకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అరిపిరాల యూపీ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టాలని గ్రామస్థులు ఎంఈవో సుభాష్ చంద్రబోస్ కోరారు. దీనికి వెంటనే స్పందించిన ఎంఈవో ఉన్నతాధికారులకు ఈ విషయమై నివేదిక పంపామని బదులిచ్చారు. గ్రామంలో రొయ్యల చెరువులసాగు చెయ్యవద్దు అని, దీని వలన మంచినీటి వనరులు కలుషితమవుతాయన్నారు. చినలింగాలలో మంచినీటి చెరువు అడుగంటిపోయిందని కాలువలకు నీరు వదలకపోవడం వలన ఈదుస్థితి తలెత్తిందని సర్పంచ్ బోడి ఇంద్రకుమారి అధికారులకు ఫిర్యాదుచేశారు. అనంతరం అరిపిరాలలో నూతనంగా మంజూరైన కార్డులు, పట్టాదారు పాస్‌పుస్తకాలను యలవర్తి, ఆరేకపూడి పంపిణీ చేశారు. పుట్టగుంటలో రావి, యలమంచిలి అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్, ఎంఈవో సుభాష్‌చంద్రబోస్, సీడీపీవో సముద్రవేణి, టిడిపి నాయకులు కలవపాల నాగేశ్వరరావు, యలమంచిలి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



చంద్రాలలో చంద్రన్న కానుకలు అందజేస్తున్న నాయకులు, అధికారులు

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

గుడ్లవల్లేరు, జనవరి 2 : రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక పథకాలు రూపొందించి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారని జడ్పీ వైస్ చైర్మన్ సాయిన పుష్పావతి అన్నారు. మంగళశారం గుడ్లవల్లేరు మండలం చంద్రాల గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో కొబ్బరి ఆకుల పందిరిలో రంగు రంగుల కొబ్బరి ఆకులతో అలంకరించి జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలను కార్డుదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొసరాజు విజయభారతి, ప్రత్యేకాధికారి మధుసూదనరావు ఎంపీడీవో డాక్టర్ ఎ.వి.రమణ, తహసీల్దార్ స్వర్ణమేరి, సర్పంచ్ దేవకరుణ, కార్యదర్శి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జెండాల ఊరేగింపు

గుడివాడ, జనవరి 2 : గుడుల వాడగా పేర్గాంచిన గుడ్‌మెన్‌ఫేటలో 1880వ సంవత్సరం నుంచి చర్చ్‌ఫర్‌సౌత్ ఇండియా (సీఎస్ఐ) వారి ఆధ్వర్యంలో జనవరి 1వ తేదీన జెండాల ఊరేగింపు నిర్వహిస్తారు. ఈక్రమంలోనే సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు జెండాలు ఊరేగింపు నిర్వహించారు. గతంలో 1880లో లండన్ దేశం నుంచి వచ్చిన ఏఈ గుడ్‌మెన్ దొర గుడివాడ రైల్వేస్టేషన్ రోడ్డులోని సీఎస్ఐ చర్చి నిర్మించారు. అయితే ఆర్థికంగా వెనుకబడి ఉన్న పాత గుడివాడలోని చర్మకారులు నివసించే ప్రాంతంలో గంధం దేవదానం మాస్టారు తండ్రి గంధం సైమన్ మాస్టారు సిఎస్ఐ చర్చి స్థాపించారు. అందువల్ల గుడ్‌మెన్‌పేకు గుడ్‌మెన్ దొర పేరు పెట్టారు. అప్పటి నుంచి నేటి వరకు దాదాపుగా 138 ఏళ్ళుగా గుడ్‌మెన్‌పేట వాసులు జనవరి 15వ వార్షిక జెండాలలో గుడ్‌మెన్‌పేట వరకు సమైక్యతా ర్యాలీగా రైల్వేస్టేసన్ సీఎస్ఐ చర్చి వరకు వస్తారు.



జెండాలు ఊరేగింపులో పాల్గొన్న యువత

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

రైతుబజారులో కూరగాయల ధరలు

టమోటా-10, వంకాయ-18, బెండ-20, మిర్చి-20, కాకర-20, బీర-26, క్యాబేజి-12, క్యారెట్-40, దొండ-14, బంగాళదుంప-12, ఉల్లి-39, గోరుచిక్కుడు-20, దోస-18, చిక్కుడు-40, చేమదుంప-30, కంద-20, బీట్‌రూట్-22, కీరదోస-12, బీన్స్-26, క్యాప్సికం-40, అలసంద-20.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

గుడివాడ టౌన్, జనవరి 2 : ఆర్టీసీ హయ్యర్ బస్సు ఢీకొని తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. జనవరి 1వ తేదీ రాత్రి బస్టాండ్ వద్ద సెంటర్‌లో డివైడర్ పక్కన నిలుచుకున్న మరడాని నరేష్ అనే వ్యక్తిని ఆర్టీసి బస్సు ఢీకొందని టూటౌన్ పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాలైన ఇతడిని మెరుగైన చికిత్సకు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు టౌన్ ఎస్సై షబీర్‌అహ్మద్ చెప్పారు.

జగ్గయ్యపేట
నియోజకవర్గం

జగ్గయ్యపేట - పెనుగంచిప్రోలు - వత్సవాయి

సినిమాలు

కమల:	హలో
నటరాజ్ ఏ/సీ:	ఎంసీఏ
సాయికృప :	టు కంట్రీస్

బులియన్

బంగారం :
రూ. 30,450(24 క్యారెట్లు-10గ్రా)
రూ. 28,000(22 క్యారెట్లు-10గ్రా)
వెండి: రూ.40,000(కేజీ)

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ సరఫరా తేదీ-ఫోన్ నెం.-ఆన్‌లైన్ నెం.
జయసంతోషి 20.12.17వరకు 222359, 223492; 9848824365
అన్నపూర్ణ 22.12.17వరకు 225500, 225400; 9666023456
శ్రీరామసత్య 23.12.17వరకు 225666;9848824365

సంక్షిప్తం

ఉత్తరద్వార దర్శనాలు


ఉత్తరద్వార దర్శనం ఇస్తున్న కాశీవిశ్వేశ్వరుడు

జగ్గయ్యపేట, జనవరి 2: శివ ముక్కోటి సందర్భంగా పలు శివాలయాల్లో ఉత్తర ద్వార దర్శనాలు, పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రభూమిలో ఉన్న అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక అభిషేకాలు, అన్నాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. పెద్ద శివాలయం, మార్కండేశ్వర స్వామి దేవస్థానం, నాగలింగేశ్వరస్వామి దేవస్థానాలలో ప్రత్యేక పూజలు, ఉత్తర ద్వార దర్శనాలు ఏర్పాటు చేశారు.

సీతారామస్వామికి సహస్ర దీపాలంకరణ, ఉంజల్‌సేవ

జగ్గయ్యపేట, జనవరి 2: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలో పెద్ద రామాలయంలో సహస్ర దీపాలంకరణ ఉంజల్‌సేవను నిర్వహించారు. దేవస్థానం ప్రైవేట్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాం చినబాబు, ప్రభుత్వ ఆసుపత్రి సొసైటీ డైరెక్టర్ రాచర్ల సతీష్, దేవరశెట్టి కుటుంబీకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైష్ణవాలయాల్లో పౌర్ణమి ప్రత్యేక పూజలు


విశేషాలంకరణలో గోదాదేవి

జగ్గయ్యపేట, జనవరి 2: పట్టణంలో పలు వైష్ణవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా పుష్యమాస పౌర్ణమిని పురస్కరించుకుని పలు ప్రత్యేక పూజలు నిర్వహించి, విశేషాలంకరణలు గావించారు. బలుసుపాడు రోడ్డులో ఉన్న స్వయంవ్యక్త వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గోదాదేవికి ప్రత్యేక అలంకరణ గావించారు. ఆకులవారి వీధిలో ఉన్న వేణుగోపాలకృష్ణ మందిరంలో కృష్ణస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించి విశేషాలంకరణ గావించారు.


కృష్ణస్వామి

అభివృద్ధిని అడ్డుకుంటున్న వైసీపీ

» పేటలో పక్కాగృహాలకు వైసీపీ నేతల వల్లనే జాప్యం » జన్మభూమి సభలో ఎమ్మెల్యే తాతయ్య ఆగ్రహం

జగ్గయ్యపేట, జనవరి 2: వైసీపీ నేతల నిర్వాహకం వల్లనే ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో జాప్యం జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ధ్వజమెత్తారు. ఎలాగైన పేదలకు గూడు దక్కకూడదని వైసీపీ నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఒకటో వార్డులో జరిగిన జన్మభూమి మా ఊరు వార్డు సభలో రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను నేతృత్వంలో నిరసన తెలియజేయడంపై ఆయన స్పందించారు. వైసీపీకి చెందిన ఓ మహిళా కౌన్సిలర్ ఆమె భర్త, ఓ వీఆర్వో భార్యతో కలిసి పేదలకు బలుసుపాడు రోడ్డులో కేటాయించదలిచిన ప్రభుత్వ భూమికి పట్టాలు సృష్టించి కోర్టుకు వెళ్లి నిలిపివేశారని ఆరోపించారు. ఓవైపు ప్రభుత్వ పథకాలను అడ్డుకుంటూ మరోవైపు జన్మభూమిలో పేదలకు నివేశన స్థలాలు, పక్కాగృహాలు ఇవ్వటం లేదని ఆందోళన చేస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దేవాదాయశాఖ ఇనామ్ భూములపై నాలుగుసార్లు అసెంబ్లీలో సమస్యను ప్రస్తావించానని, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రిని, ముఖ్యమంత్రిని కలిసి వివరించానని, సమస్య ఓ కొలిక్కి వచ్చే దశలో రాజకీయ లబ్ధి కోసం వైసీపీ నేతలు ఆందోళన చేయటం సిగ్గుచేటు అన్నారు. రెండేళ్లుగా ఇనామ్ భూముల బాధితులు ఆందోళనలో ఒక్కరోజైనా పాలుపంచుకోని వైసీపీ నేతలు వారి కోసం ఇప్పుడు జన్మభూమిలో ప్రచారం కోసం ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో టీడీపీ ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవ, కౌన్సిలర్లు అనిల్, శౌరి, కొండలు, సిమ్మసత్తి తదితరులు పాల్గొన్నారు.

● **జగ్గయ్యపేటరూరల్‌లో...:** ప్రతి కుటుంబానికి సౌకర్యవంతమైన జీవనం సాగించేందుకు అడ్డంకిగా ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. చిల్లకల్లు, ధర్మవరప్పాడు తండా గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను అర్జీల రూపంలో అందించాలని, ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేకాధికారి చంద్రమోహన్‌రెడ్డి, జగ్గయ్యపేట మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా నరసింహారావు, ఆచంట సునీత, రాణి, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ నరసింహారావు, సర్పంచ్‌లు విజిత, ప్రసన్నలత, మాజీ జడ్పీటీసీలు శ్రీరాములునాయక్, దర్శి విజయ నరసింహారావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. బూచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని లైవ్‌లో తిలకించారు.


జగ్గయ్యపేట ఒకటో వార్డులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య


చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

● **పెనుగంచిప్రోలులో...:** మండలంలోని గుమ్మడిదుర్రు, శివాపురం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామసభలు మంగళవారం జరిగాయి. గుమ్మడిదుర్రులో సర్పంచ్ పొన్నం రంగారావు అధ్యక్షతన గ్రామసభ వాడివేడిగా జరిగింది. గ్రామంలో సుమారు రూ.70 లక్షల ఉపాధిహామీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, నెలలు గడుస్తున్నా పంచాయతీరాజ్ ఏఈ రామాంజనేయులు బిల్లులు చేయడం లేదని సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌కో మండల ఏఈ యలమంద కూడా తమ గ్రామంలో పోల్స్ వేయడానికి సహకరించడం లేదంటూ ఆయనపై విరుచుకుపడ్డారు. ఏఈ రామాంజనేయులు మాట్లాడుతూ చేసిన పనులకు బిల్లులు చెల్లించామని సమాధానం చెప్పారు. ఏఈ యలమంద మాట్లాడుతూ పైఅధికారుల ఆదేశాల మేరకు చేయాల్సిన పనులు పూర్తి చేశామన్నారు. అధికారుల తీరును నిరసిస్తూ సభ నుండి బయటకు వెళ్లడానికి ప్రయత్నించిన సర్పంచ్‌కు మండల ప్రత్యేక అధికారి ఈశ్వరరావు, ఎస్సై అవినాష్‌లు సర్ధిచెప్పి సభను పూర్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెల్ధి జ్యోతి, జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. శివాపురం గ్రామంలో సర్పంచ్ తేళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామసభ ప్రశాంతంగా జరిగింది. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రముఖులు పాల్గొన్నారు.


గుమ్మడిదుర్రు గ్రామసభ నుంచి బయటకు వెళుతున్న సర్పంచ్ రంగారావును బతిమలాడుతున్న ప్రత్యేక అధికారి ఈశ్వరరావు, ఎస్సై అవినాష్

● **వత్సవాయిలో...:** మండలంలో మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమాలు కాకరవాయి, మాచినేనిపాలెం, తాళ్లూరు గ్రామాల్లో జరిగాయి. గ్రామస్థులు వివిధ సమస్యలపై అడుగడుగున అడ్డంకులు సృష్టించడంతో అధికారులు ఖంగుతిన్నారు. కాకరవాయిలో మంచినీరు అందక నెలలతరబడి బోరు బావులు, వ్యవసాయ బావులను ఆశ్రయిస్తున్నా అధికారులు స్పందించడం లేదని గ్రామస్థులు సభను అడ్డుకున్నారు. ఎండీవో జయచంద్ర మాట్లాడుతూ రోడ్డు వెడల్పు సందర్భంగా మంచినీటి పైప్‌లు దెబ్బతిన్నాయని, కొత్త పైపులు వేయడం జరిగిందని, త్వరలోనే మంచినీటిని అందిస్తామన్నారు. పింఛన్లు, గృహాలు, ఇంటిస్థలాలు, మంజూరు చేయడంలో అధికారులు ద్వంద్వ వైఖరిని అవలంభిస్తున్నారని ఆందోళన చేశారు. ఉదయం 9గంటలకు సభ ప్రారంభం కావాల్సి ఉన్నా అధికారులు పదకొండు గంటల వరకు రాలేదు. 11.30 గంటలకు అధికారులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాకరవాయిలోనే రెండు గంటల వరకు సభ జరగడంతో మాచినేనిపాలెం, తాళ్లూరు గ్రామాల్లో తూతూ మంత్రంగా నిర్వహించి అధికారులు మమ అనిపించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని గర్భిణులకు అధికారులు సీమంతం నిర్వహించారు.

కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, వెంకటేశ్వరరావు, ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత, జడ్పీటీసీ సభ్యురాలు ఎల్.కమల, తహసీల్దార్ బి.బోజరాజు, సర్పంచ్‌లు ఏపూరి కృష్ణయ్య, పస్తం వెంకటమ్మ, ముక్తయ్య, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, ఏవో కిరణ్, హౌసింగ్ ఏఈ అప్పారావు, పీహెచ్‌సీ వైద్యాధికారి నరసింహానాయక్, తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.


సమస్యలను పరిష్కరించాలంటూ అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలి
రైతుల ఆవేదన

పెనుగంచిప్రోలు, జనవరి 2: వ్యవసాయానికి విద్యుత్‌సరఫరా సక్రమంగా జరగడం లేదంటూ అనిగండ్లపాడు గ్రామ రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలోని అనిగండ్లపాడులో బోరు పంపుల కింద రైతులు దాళ్వా వరి పంటను సాగు చేస్తున్నారు. కొంత మంది నాట్లు వేయగా మరి కొంత మంది రైతులు దమ్ములు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయానికి విద్యుత్ సక్రమంగా అందడటం లేదని రోజు విడిచి రోజు విద్యుత్ సరఫరా చేయడం వల్ల మాగాణి పంటకు ఇబ్బంది కలుగుతుందని వాపోతున్నారు. ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని తిరుపతమ్మ దేవస్థాన మాజీ ఛైర్మన్ నెల్లూరి గోపాలరావు, యానాల సైదేశ్వరరావుతోపాటు పలువురు రైతులు కోరుతున్నారు.


విద్యుత్ సరఫరా సక్రమంగా జరగడం లేదని ఆవేదన చెందుతున్న అనిగండ్లపాడు రైతులు

వృద్ధులకు క్యారమ్స్ పోటీలు

పెనుగంచిప్రోలు, జనవరి 2: మండలంలోని అనిగండ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో 50 సంవత్సరాల పైబడిన వారికి క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి షేక్ అజీజ్, పలువురు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


అనిగండ్లపాడులో క్యారమ్స్ పోటీల్లో పాల్గొన్న వృద్ధులు

సీపీఎస్ రద్దు చేయాలి

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వానికి సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టీ ఎల్ నరసింహారావు జన్మభూమి రెండో వార్డు సభలో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ జీవితం ఊహించుకోవటానికి భయంకరంగా మారటానికి కారణమైన సీపీఎస్‌ను రద్దు చేయాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

-జగ్గయ్యపేట



ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నాం

» తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా

వత్సవాయి, జనవరి 2: తెలుగుదేశం పార్టీలో ప్రజాప్రతినిధులుగా ఉంటూ ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేకపోవడం వల్ల భీమవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయ కులు మంగళవారం మూకుమ్మడిగా పదవులకు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగడం లేదన్నారు. ఇంటి స్థలాలు పించన్లు మంజూరు చేయడంలో తాము ప్రజ లకు న్యాయం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్టీ పెద్దలకు అన్నివిధాలుగా సమస్యలపై విన్నవించినా పట్టించుకోకపోవడంతో మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నామన్నారు. రాజీనామా చేసిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ నజీర్, నీటి సంఘం అధ్యక్షుడు ఇంజం రామారావు, పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు ఎస్‌కె ఖాశింఅలీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె సలీం, గ్రామపంచాయతీ రెండవ వార్డు సభ్యు డు తిక్కా లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ గొల్ల పల్లి పుల్లయ్య, నీటి సంఘం సభ్యుడు ఎస్‌కె మూసా, టీడీపీ సీనియర్ నాయకుడు సంగెపు స్వామి, గ్రామానికి చెందిన మరో 150 మంది సభ్యులు రాజీనామా చేసినట్లు తెలిపారు. పార్టీ అగ్రనాయకత్వం తాము చేసిన రాజీనామాలను ఆమోదించాలని కోరారు.



మాట్లాడుతున్న టీడీపీకి చెందిన భీమవరం ప్రజాప్రతినిధులు.

సంక్షిప్తం

ఉచిత వైద్య శిబిరం



రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యంలో రావిరాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంపెనీ వైద్యాధికారి కేశవప్రసాద్, రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. - జగ్గయ్యపేటరూరల్

మ్యూజికల్ చైర్స్ పోటీలు



జయంతిపురంలో మ్యూజికల్ చైర్ పోటీలు ఆడుతున్న చిన్నారులు

జగ్గయ్యపేటరూరల్, జనవరి 2: జన్మభూమిలో భాగంగా ఆయా గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతోపాటు విద్యార్థులకు, మహిళలకు మంగళవారం మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. జయంతిపురంలో జరిగిన కార్యక్రమంలో వీఆర్వో ఆర్ శ్రీనివాసరావు, గౌరవరంలో పంచాయతీ కార్యదర్శి మాధవి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లక్షతులసి పూజ నేడు

పెనుగంచిప్రోలు, జనవరి 2: పెనుగంచిప్రోలు తూర్పు బజారున ఉన్న కోదండ రామాలయంలో బుధవారం ఉదయం లక్షతులసి పూజ నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు చలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. భక్తులు ఉదయం 9గంటలకల్లా ఆలయం వద్దకు చేరుకుని కార్యక్రమంలో పాల్గొనాలని, స్వామి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.

అన్నం పొట్లాల పంపిణీ

జగ్గయ్యపేట, జనవరి 2: జగ్గయ్యపేట మున్సిఫ్ కోర్టు ఏపీపీ కాత్యాయని కుమారుడు అభిషేక్ పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్‌తో కలిసి అన్నం పొట్లాలు పంపిణీ చేశారు. క్లబ్ ప్రతినిధులు బండారు రవికుమార్, జి.సుబ్బారావు, ఎం.నరసింహారావు పాల్గొన్నారు.

గౌతమి స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు

జగ్గయ్యపేట, జనవరి 2: స్థానిక శ్రీ గౌతమి హైస్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలను మంగళవారం నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ ఈశ్వరి, అధినేత శ్రీనివాసరావులు కేక్ కట్ చేసి పిల్లలకు అందజేశారు.

పేద మహిళకు నిత్యావసర సరుకుల పంపిణీ



పేద మహిళకు ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువులను అందజేస్తున్న జగ్గయ్యపేట గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ బృందం

పెనుగంచిప్రోలు, జనవరి 2: మండలంలోని నవాబుపేట బీసీ కాలనీకి చెందిన పేదరాలు వేముల వీరమ్మ కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం జగ్గయ్యపేటకు చెందిన గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆర్థిక సహాయాన్ని, నిత్యావసర వస్తువులను అందజేసింది. వీరమ్మకు సంవత్సరం క్రితం జరిగిన ప్రమాదంలో కాలు విరిగింది. భర్త కూడా లేకపోవడంతో ఆమె కుటుంబం గడవటం కష్టమవుతున్నది. ఏడవ తరగతి చదువుతున్న కుమార్తె రమ్య బడి మానేసి కూలిపనులకు వెళుతున్నది. ఇటీవల ఈ గ్రామం వచ్చిన ఎమ్మెల్యే, వీరమ్మ కుటుంబం దుస్థితి గమనించి ఆదుకుంటామని వాగ్దానం చేశారు. గణేష్ ఫ్రండ్స్ సర్కిల్ 50 కిలోల బియ్యం, మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, రెండువేల రూపాయల నగదు వీరమ్మ కుటుంబానికి అందచేసింది. ఈ కార్యక్రమంలో నందిగామ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గింజుపల్లి అనంతరాములు, గణేష్ ఫ్రండ్స్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌కు, దాతలకు వీరమ్మ, కుమార్తె రమ్య కృతజ్ఞతలు తెలిపారు.

గండ్రాయిలో టీడీపీ కార్యాలయం ఏర్పాటు

జగ్గయ్యపేటరూరల్, జనవరి 2: గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కారానికి ప్రజాప్రతినిధులతోపాటు నామినేటెడ్ పదవులు పొందినవారు అందుబాటులో ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు గండ్రాయిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు కనపర్తి వంశీ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామపెద్దలు, పార్టీ సీనియర్ నాయకులు కేక్ కట్‌చేసి అభినందనలు తెలిపారు. సమస్యలను నేరుగా కార్యాలయానికి తెలియజేస్తే ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీ టీడీ జనార్దన్‌ల సహకారంతో ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని ఈ సందర్భంగా వంశీ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనపర్తి చినశేషగిరిరావు, కనపర్తి పిచ్చయ్య, నీటి సంఘం అధ్యక్షుడు కనపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం సందర్భంగా గ్రామంలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వంశీ

క్రైస్తవం మతం కాదు మార్గం

» తాతయ్య, ఉదయభానులు సూర్యచంద్రులు » బ్రదర్ అనిల్

జగ్గయ్యపేట, జనవరి 2: క్రైస్తవం మతం కాదని ఓ మార్గమని ఆ మత ప్రవక్త బ్రదర్ అనిల్ కుమార్ అన్నారు. జగ్గయ్యపేట ఆటోనగర్‌లో ఆమోద ఇండస్ట్రీస్‌లో ఎండీ కొండలరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రాత్రి నిర్వహించిన కృతజ్ఞత ఆరాధనకు వచ్చిన అనిల్ ప్రసంగించారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మాజీ ఎమ్మెల్యే ఉదయభానులు జగ్గయ్యపేట నియోజకవర్గానికి సూర్య చంద్రులులా వెలుగునిస్తున్నారని ప్రశంసించారు. ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ విశ్వాసమే మతానికి ఆలంబన అన్నారు. ఉదయభాను మాట్లాడుతూ ప్రభువు నమ్మినవారికి హెచ్చింప జేస్తాడంటానికి ఆమోద ఇండస్ట్రీస్ అధినేత కొండలరావు ఉదంతమే ఉదాహరణ అన్నారు.మునిసిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ మాట్లాడుతూ తాను చైర్మన్‌గా ఎంపికవ్వడానికి బ్రదర్ అనిల్ ఆశీస్సులు, ప్రార్థనలే కారణమని అన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావుతో ఎస్జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం సుబ్బారావు, కే.సత్యనారాయణ పాల్గొన్నారు.

జన్మభూమిని బహిష్కరించిన చైర్మన్ ఇంటూరి

జగ్గయ్యపేట, జనవరి 2: జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ బహిష్కరించారు. ప్రభుత్వం జన్మభూమి పేరుతో ప్రజల్లోకి తమను పంపించిన సమస్యలు పరిష్కరించకుండా ప్రజల ముందు తమను దోషులుగా చేస్తున్నందుకుగాను కార్యక్రమాన్ని బహిష్కరించినట్టు చైర్మన్ చెప్పారు. ప్రజల తరపున వారి సమస్యలపై వార్డు సభల్లో అధికారులను నిలదీస్తామని, పార్టీ విధానానికి కట్టుబడి ఆందోళనలలో పాల్గొంటానని చెప్పారు.

రహదారికి మరమ్మతులు చేపట్టాలి

● **పెనుగంచిప్రోలులో...:** మండలంలోని గుమ్మడిదుర్రు, శివాపురం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామసభలు మంగళవారం జరిగాయి. గుమ్మడిదుర్రులో సర్పంచ్ పొన్నం రంగారావు అధ్యక్షతన గ్రామసభ వాడివేడిగా జరిగింది. గ్రామంలో సుమారు రూ.70 లక్షల ఉపాధిహామీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, నెలలు గడుస్తున్నా పంచాయతీరాజ్ ఏఈ రామాంజనేయులు బిల్లులు చేయడం లేదని సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌కో మండల ఏఈ యలమంద కూడా తమ గ్రామంలో పోల్స్ వేయడానికి సహకరించడం లేదంటూ ఆయనపై విరుచుకుపడ్డారు. ఏఈ రామాంజనేయులు మాట్లాడుతూ చేసిన పనులకు బిల్లులు చెల్లించామని సమాధానం చెప్పారు. ఏఈ యలమంద మాట్లాడుతూ పైఅధికారుల ఆదేశాల మేరకు చేయాల్సిన పనులు పూర్తి చేశామన్నారు. అధికారుల తీరును నిరసిస్తూ సభ నుండి బయటకు వెళ్లడానికి ప్రయత్నించిన సర్పంచ్‌కు మండల ప్రత్యేక అధికారి ఈశ్వరరావు, ఎస్సై అవినాష్‌లు సర్ధిచెప్పి సభను పూర్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. శివాపురం గ్రామంలో సర్పంచ్ తేళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామసభ ప్రశాంతంగా జరిగింది. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రముఖులు పాల్గొన్నారు.


గుమ్మడిదుర్రు గ్రామసభ నుంచి బయటకు వెళుతున్న సర్పంచ్ రంగారావును బతిమలాడుతున్న ప్రత్యేక అధికారి ఈశ్వరరావు, ఎస్సై అవినాష్

● **వత్సవాయిలో...:** మండలంలో మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమాలు కాకరవాయి, మాచినేనిపాలెం, తాళ్లూరు గ్రామాల్లో జరిగాయి. గ్రామస్థులు వివిధ సమస్యలపై అడుగడుగున అడ్డంకులు సృష్టించడంతో అధికారులు ఖంగుతిన్నారు. కాకరవాయిలో మంచినీరు అందక నెలలతరబడి బోరు బావులు, వ్యవసాయ బావులను ఆశ్రయిస్తున్నా అధికారులు స్పందించడం లేదని గ్రామస్థులు సభను అడ్డుకున్నారు. ఎండీవో జయచంద్ర మాట్లాడుతూ రోడ్డు వెడల్పు సందర్భంగా మంచినీటి పైప్‌లు దెబ్బతిన్నాయని, కొత్త పైపులు వేయడం జరిగిందని, త్వరలోనే మంచినీటిని అందిస్తామన్నారు. పింఛన్లు, గృహాలు, ఇంటిస్థలాలు, మంజూరు చేయడంలో అధికారులు ద్వంద్వ వైఖరిని అవలంభిస్తున్నారని ఆందోళన చేశారు. ఉదయం 9గంటలకు సభ ప్రారంభం కావాల్సి ఉన్నా అధికారులు పదకొండు గంటల వరకు రాలేదు. 11.30 గంటలకు అధికారులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాకరవాయిలోనే రెండు గంటల వరకు సభ జరగడంతో మాచినేనిపాలెం, తాళ్లూరు గ్రామాల్లో తూతూ మంత్రంగా నిర్వహించి అధికారులు మమ అనిపించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని గర్భిణులకు అధికారులు సీమంతం నిర్వహించారు.


చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, వెంకటేశ్వరరావు, ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత, జడ్పీటీసీ సభ్యురాలు ఎల్.కమల, తహసీల్దార్ బి.బోజరాజు, సర్పంచ్‌లు ఏపూరి కృష్ణయ్య, పస్తం వెంకటమ్మ, ముక్తయ్య, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, ఏవో కిరణ్, హౌసింగ్ ఏఈ అప్పారావు, పీహెచ్‌సీ వైద్యాధికారి నరసింహానాయక్, తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.


సమస్యలను పరిష్కరించాలంటూ అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలి

రైతుల ఆవేదన

పెనుగంచిప్రోలు, జనవరి 2: వ్యవసాయానికి విద్యుత్‌సరఫరా సక్రమంగా జరగడం లేదంటూ అనిగండ్లపాడు గ్రామ రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలోని అనిగండ్లపాడులో బోరు పంపుల కింద రైతులు దాళ్వా వరి పంటను సాగు చేస్తున్నారు. కొంత మంది నాట్లు వేయగా మరి కొంత మంది రైతులు దమ్ములు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయానికి విద్యుత్ సక్రమంగా అందడటం లేదని రోజు విడిచి రోజు విద్యుత్ సరఫరా చేయడం వల్ల మాగాణి పంటకు ఇబ్బంది కలుగుతుందని వాపోతున్నారు. ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని తిరుపతమ్మ దేవస్థాన మాజీ ఛైర్మన్ నెల్లూరి గోపాలరావు, యానాల సైదేశ్వరరావుతోపాటు పలువురు రైతులు కోరుతున్నారు.


విద్యుత్ సరఫరా సక్రమంగా జరగడం లేదని ఆవేదన చెందుతున్న అనిగండ్లపాడు రైతులు

వృద్ధులకు క్యారమ్స్ పోటీలు

పెనుగంచిప్రోలు, జనవరి 2: మండలంలోని అనిగండ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో 50 సంవత్సరాల పైబడిన వారికి క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి షేక్ అజీజ్, పలువురు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


అనిగండ్లపాడులో క్యారమ్స్ పోటీల్లో పాల్గొన్న వృద్ధులు

నూజివీడు నియోజకవర్గం

బాలికల గురుకులకు సెలవులు 12 నుంచి

ముసునూరు, జనవరి 2: బాలికల గురుకుల పాఠశాలకు సంక్రాంతి సెలవులు ఆరో తేదీ నుంచి ఇవ్వాలి. కానీ జన్మభూమి కారణంగా 12 నుంచి 21 వరకు సెలవులు ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ రోజ్‌లక్ష్మీకుమారి మంగళవారం తెలిపారు. విద్యార్థినిలను 11న సాయంత్రం నుంచి పంపిస్తామని, తల్లిదండ్రులు గమనించాలన్నారు.

సినిమాలు

ద్వారకా - హలో
తిరుమల - ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)
సత్యనారాయణ - 2 కంట్రీస్
మినీసత్యనారాయణ - ఒక్క క్షణం

సంక్షిప్తం



ప్రత్యేక పూజలు

నూజివీడు రూరల్, జనవరి 2: గొల్లపల్లి రఘునాథస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. ఈవో పామర్తి సీతారామయ్య, తెలుగు విశ్రాంత అధ్యాపకులు వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్న భక్తులు అశేషంగా పాల్గొని స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



మొక్కలు నాటుతున్న ఆర్ఐవో రెడ్డి

జూనియర్ కళాశాలో తనిఖీలు

ఆగిరిపల్లి, జనవరి 2: ఎంవీఎన్ అండ్ వైవీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం రీజనల్ ఇన్‌స్పెక్షన్ అధికారి సి.ఎస్.ఎస్.ఎన్.రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో రికార్డులు పరిశీలించడంతోపాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పనితీరును సమీక్షించారు. విద్యార్థుల ప్రమాణాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ వేదాంతం వెంకటశివయ్య, సీనియర్ అధ్యాపకులు చండిక నారాయణరావు పాల్గొన్నారు.

సబ్‌జోన్ పోటీలు వాయిదా

నూజివీడు రూరల్, జనవరి 2: మీర్జాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల నాలుగో తేదీ నుంచి నిర్వహించాల్సిన సబ్‌జోన్ ఆటల పోటీలు వాయిదా పడినట్లు కార్యదర్శి పి.స్వప్న తెలిపారు. ఆమె మంగళవారం మాట్లాడుతూ జన్మభూమి - మా ఊరులో ఉపాధ్యాయులు కూడా భాగస్వాములు కావాల్సి ఉండడంతో పోటీలను కలెక్టర్ ఉత్తర్వుల మేరకు వాయిదా వేసినట్లు తెలిపారు. సంక్రాంతి సెలవుల అనంతరం పోటీలు నిర్వహించే తేదీని ప్రకటించటం జరుగుతుందని స్వప్న తెలిపారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్



గ్రామసభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ప్రసాద్

చాట్రాయి, జనవరి 2: పేదరిక నిర్మూలనే లక్ష్యంతో ప్రభుత్వం జన్మభూమి - మాఊరు నిర్వహిరస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మప్రాజెక్టు డైరెక్టర్, మండల ప్రత్యేకాధికారి ప్రసాద్ అన్నారు. ఆర్‌సీఎం పాఠశాలలో, ఆరుగొలనుపేట పంచాయతీ వద్ద మంగళవారం గ్రామసభలు జరిగాయి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ముగింటకు పాలనా యంత్రాంగం వచ్చిందని, సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తుందన్నారు. ప్రతిఇంటికి మరుగుదొడ్డి నిర్మించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించటానికి ప్రభుత్వం పాటుపడుతున్నదన్నారు. అర్హులకు సామాజిక పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. జన్మభూమిలో పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయానికి పెద్దపీటవేసి రైతులు, వ్యవసాయ కూలీల జీవనప్రమాణాలు ప్రభుత్వం పెంచుతుందన్నారు. అనంతరం సంక్రాంతి కానుక, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పశువైద్య శిబిరంలో గొర్రెలకు నట్టలనివారణ మందు వేశారు. పీహెచ్‌సీ వైద్యఅధికారి డాక్టర్ నాగమల్లిక ఆధ్వర్యంలో వైద్యశిబిరం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో పౌష్టికాహార శిబిరం నిర్వహించారు. ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, పశువైద్య అధికారి డాక్టర్ మహేంద్ర, జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మందపాటి బసవారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు బొట్టు రామచంద్రరావు, సర్పంచ్‌లు కోట జోషి, ఏకసిరి పద్మ, జన్మభూమికమిటీ సభ్యులు మరిడి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా రుణం మాఫీ కాలేదు

జన్మభూమి గ్రామసభ వద్ద తమకు డ్వాక్రా రుణమాఫీ మంజూరు కాలేదని పలువురు మహిళలు నిరసన వ్యక్తం చేశారు. తమ ఖాతాల్లో సొమ్ము కాలేదని రెండు సంవత్సరాల నుంచి వెలుగు కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ సొమ్ము అందించటానికి చర్యలు తీసుకుంటానని ప్రత్యేకాధికారి హామీ ఇచ్చారు.

డ్వాక్రా మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

▶▶ నరసింహారావు

విస్సన్నపేట, జనవరి 2: డ్వాక్రా మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందటంతోపాటు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలనే ప్రభుత్వం ఎన్నోసంక్షేమ పథకాలు అమలుచేస్తోందని వెలుగుశాఖ ప్రాజెక్టు మేనేజరు కె.నరసింహారావు అన్నారు. వెలుగు కార్యాలయంలో మంగళవారం రైతు సాధికార మిత్రలు, డ్వాక్రా మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రూ.25వేలు లబ్ధిదారులు చెల్లిస్తే రూ.75వేలు ప్రభుత్వం భరించి, పది లీటర్లు ఇచ్చే గేదె, దూడను అందజేస్తుందన్నారు. పోషణకు ఒక్కో మండలానికి పది ఎకరాల్లో గడ్డిపెంచే పథకాన్ని కూడా డ్వాక్రా మహిళలకు అందజేశామన్నారు. పెంచిన గడ్డిని తమశాఖ ద్వారా కొనుగోలు చేసి గేదెలు పెంచే మహిళలకు రాయితీపై అందజేస్తామన్నారు. మన కోడి పథకం ద్వారా మహిళలకు కోడి పిల్లలను అందజేశామన్నారు. ఇలా మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు పలు పథకాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఏరియా కోఆర్డినేటర్ త్రిపురసుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



గ్రామసభలో మాట్లాడుతున్న జేసీ విజయ్‌కృష్ణన్

ఆగిరిపల్లి, జనవరి 2: అడవినెక్కలంలోని గ్రామసభను జాయింట్ కలెక్టర్ విజయ్‌కృష్ణన్ తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ జన్మభూమి జరిగే పది రోజులు గ్రామాల్లో సాధికార మిత్రలు గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తారని, ఆ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతులు ఆమెకు రెండు సమస్యలపై దరఖాస్తులు అందజేయగా వెంటనే వీటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కాంట్రాక్టు విద్యుత్ కార్మికుల ఆందోళన



భోజన విరామ సమయంలో ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

విస్సన్నపేట, జనవరి 2: సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగులు మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో ఆందోళన చేశారు. విద్యుత్ కార్యాలయం వద్ద సంఘ డివిజన్ అధ్యక్షులు ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పనికితగ్గ వేతనం ఇవ్వాలని కోరారు. ఈ నెల 27వ తేదీ నుంచి సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గత ఏడాది డిసెంబరు ఐదున యాజమాన్యానికి నోటీసులు ఇచ్చామన్నారు. సంఘ ఉపాధ్యక్షుడు కుమార్, జయకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు టి.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు రమేష్, కోటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రశేఖర్, సీఐటీయూ నాయకులు వి.నాగరాజు, కె.దుర్గారావు పాల్గొన్నారు.



తుమ్మగూడెం పల్లెనిద్రలో మాట్లాడుతున్న మేకా ప్రతాప్

మభ్య పెట్టేందుకే జన్మభూమి

▶▶ పల్లెనిద్రలో ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు

చాట్రాయి, జనవరి 2: ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టడానికే జన్మభూమి - మాఊరు నిర్వహిస్తోందని, దీని వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగం జరగటం లేదని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు విమర్శించారు. తుమ్మగూడెంలో మంగళవారం రాత్రి జరిగిన పల్లెనిద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిగ్రామంలో జరిగే జన్మభూమిలో అధికారులను నిలదీయాలని కోరారు. జగన్ ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకోవడానికి టీడీపీ సర్వశక్తులు ఒడ్డి పోరాడుతుందన్నారు. అయినా ప్రజాబలంతో జగన్ సీఎం అవుతారన్నారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి కోటగిరి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబును నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్వాసిత రైతులకు ఎకరానికి రూ.12లక్షలు మాత్రమే పరిహారం ఇస్తామంటున్నారని, పోలవరం నిర్వాసిత రైతులకు రూ.30లక్షల వరకు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదల ఉషారాణి, చీకటి సుబ్బారావు, చాట్రాతి రమాకాంత్ బెనర్జీ, కొల్లి నరసింహారావు, చాగంటి నరసింహారావు, చింతగుంట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో కూరగాయల ధరలు

వంగ - రూ.17, టమాట రూ.10, బెండ రూ.22., బీర రూ.28, కాకర రూ.22, దోస రూ.20, దొండ రూ.18, చిక్కుడు రూ.26, పచ్చిమిర్చి రూ.21, బంగాళదుంప రూ.14, చేమదుంప రూ.35, కంద రూ.26, ఉల్లిపాయలు రూ.39, ఆకుకూరలు కట్ట రూ.2.

హుండీల లెక్కింపు

నూజివీడు టౌన్, జనవరి 2: నూజివీడు గ్రూఫ్‌ఆఫ్ టెంపుల్స్ పరిధిలోని దేవాలయాల హుండీ ఆదాయ లెక్కింపు మంగళవారం నిర్వహించారు. దుర్గామల్లేశ్వర స్వామికి రూ.64,564, వెంకటాచలస్వామికి రూ.1,20,364 ఆదాయం వచ్చిందని ఈవో జోగి రాంబాబు తెలిపారు.



కనసానపల్లిలో చంద్రన్న బీమాను అందజేస్తున్న బచ్చుల అర్జునుడు, ముద్దరబోయిన



సుంకొల్లులో రైతులకు సాగునీరు అందించాలని ఏఈని నిలదీస్తున్న నాగమల్లేశ్వరరావు

సమర్థ నాయకుడు చంద్రబాబు

▸▸ జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు

నూజివీడు రూరల్, జనవరి 2: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముందుచూపు, సమర్థమైన నాయకత్వంతో సాధ్యమని, అవి చంద్రబాబుకు ఉన్నాయని ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు అన్నారు. బత్తులవారిగూడెం సర్పంచ్ సాకారపు భాగ్యరత్నం అధ్యక్షతన మంగళవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభ జరిగింది. అర్జునుడు మాట్లాడుతూ యువతను ప్రోత్సహిస్తూ, అవినీతిని కట్టడిచేస్తూ సీఎం పాలన సాగిస్తున్నారన్నారు. ఆయన ఆశయం నెరవేరాలంటే అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కారించడంలో నిరంతరం శ్రమించాలన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల్లో అవకతవకలు జరిగాయంటూ వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో రభస చేయడంతో అభివృద్ధి పనులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటీవల కేంద్ర బృందం విచారించి ఎలాంటి అక్రమాలు జరగలేదని తేల్చి చెప్పడంతో పనులు తిరిగి ప్రారంభమైయ్యాయన్నారు. అనంతరం బచ్చుల ముగ్గులు వేసిన మహిళలకు, చంద్రన్న కానుకలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

సుంకొల్లులో సర్పంచ్ గంగుల పద్మావతి, యనమదల సర్పంచ్ చింతా తిరుపతమ్మ అధ్యక్షతన జన్మభూమి - మాఊరు గ్రామసభలను అధికారులు నిర్వహించారు. పింఛన్లు, గృహనిర్మాణ రుణాలు, ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. చెరువుల్లో మట్టిని రియల్‌ఎస్టేట్ వెంచర్లకు, ఇటుక బట్టీలకు యద్ధేచ్ఛగా తరలిస్తుండడతో గ్రామాల్లోని రహదారులు ధ్వంసం మవుతున్నాయన్నారు. ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన సుంకొల్లులో చెరువును గుల్లచేస్తున్నారన్న కథనంపై ప్రశ్నించారు.

కార్యక్రమంలో ఎంపీడీవో పి.అనురాధ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, ప్రత్యేకాధికారి బెనర్జీ, తహసీల్దార్ జి.విక్టర్‌బాబు, తెలుగురైతు అధ్యక్షుడు చిట్నేని శివరామకృష్ణ, అట్లూరి వెంకటరవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా

ఆగిరిపల్లి, జనవరి 2: పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు అన్నారు. కనసానపల్లిలో మంగళవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 380 జీవో ద్వారా పేదల ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించి రాబోయే ఏడాదిలో 2.5లక్షలు పక్కా ఇళ్లు నిర్మించేదిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారిగా ఉండేందుకు ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తోందని చెప్పారు. అనంతరం చంద్రన్న బీమా చెక్కులను బచ్చుల పంపిణీ చేశారు. గ్రామసభకు సర్పంచ్ బాయన శేషగిరిరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు కాజా రాంబాబు, ఎంపీపీ ఎంపీపీ లింగవరపు రామకోటమ్మ, ప్రత్యేకాధికారి పి.ఎస్.ఎ.ప్రసాద్, తహసీల్దార్ సి.హెచ్.ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

అడవినెక్కలంలో 79, నెక్కలంగొల్లగూడెంలో 65, కనసానపల్లిలో 92 అర్జీలు అందజేశారు. మూడు గ్రామాల్లో 16 రేషన్‌కార్డులు అందజేశారు. కనసానపల్లిలో 30 మంది కార్డుదారులకు రేషన్‌సరుకులు అందటంలేదని అధికారులపై ధ్వజమెత్తారు.

'సంక్షేమం - సంతృప్తి'పై సమీక్ష

నూజివీడు రూరల్, జనవరి 2: గొల్లపల్లి జన్మభూమి సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం సర్పంచ్ జి.ఎస్.కె.అప్పారావు అధ్యక్షతన 'సంక్షేమం - సంతృప్తి' అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు.

డ్వాక్రా సంఘాలు సమాచార వివరాలు, అవసరాలను గూర్చి చర్చించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, వివిధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల వివరాలను స్వయంశక్తి సంఘాల ద్వారా సేకరించి, పాతవారికి రెన్యువల్ చేయడంతోపాటు కొత్తవారికి దరఖాస్తులు చేయించాలని సర్పంచ్ సూచించారు. ఎంపీయూపీ పాఠశాలలోని విద్యార్థులకు పరుగుపందెం, డ్వాక్రా సంఘాలకు మ్యూజికల్ ఛైర్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో జన్మభూమి సమన్వయకర్త, ఎన్.స్టాన్లీ ప్రభాకర్, సాంస్కృతిక సమన్వయకర్త పి.ఎస్.ఎన్.రాజారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.రవీంద్ర, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.ఎస్.ఎన్.మూర్తి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

▸▸ 'జన్మభూమి - మా ఊరు'లో ఎంపీపీ విజయమధుసూదన్‌రావు

ముసునూరు, జనవరి 2: ప్రతి అర్హుడికి సంక్షేమ పథకం అందించడంతోపాటు ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని ఎంపీపీ మల్లిపెద్ది విజయమధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు అన్నారు. రమణక్కపేట, అక్కిరెడ్డిగూడెం గ్రామాల్లో సర్పంచ్ జుజ్జునూరి వెంకమ్మ, ఉలాస సుభద్ర అధ్యక్షతన 'జన్మభూమి - మాఊరు' గ్రామసభలు జరిగాయి. పేదలు సాగు చేసుకుంటున్న అన్నిరకాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని, పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరిందని, శాశ్వత వైద్యుడిని నియమించాలని, దీర్ఘకాలంగా మూతపడిన ఆయుర్వేద ఆసుపత్రి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని, అర్హులకు ఇళ్లస్థలాలు, ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు వీటిపై ఉన్నతాధికారులుతో మాట్లాడి వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అట్లూరి చారిటబుల్‌ట్రస్ట్ ముగ్గులపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. రమణక్కపేటలో 159, అక్కిరెడ్డిగూడెంలో 125 అర్జీలు వచ్చాయని ఏఎస్‌వో దుర్గాప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.పార్థసారథి, తహసీల్దార్ కె.బి.సీతారామ్, పీఏసీఎస్ అధ్యక్షుడు రంగు ఆంజనేయులు, దేవినేని ఢలరామ్, అట్లూరి వెంకట రవీంద్ర, రంగు వెంకటేశ్వరరావు, కందుల పిచ్చియ్య, మామిడిశెట్టి గిరిబాబు, ఈవోపీఆర్డీ శంకర్‌రావు, డాక్టర్ అనూష పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు తదితరులు

సంక్షిప్తం

క్రీడల్లో రాణించాలి

చాట్రాయి, జనవరి 2: విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే జీవితంలో కూడా రాణిస్తారని జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. జడ్పీ హైస్కూల్ ఆవరణలో మండల స్థాయి ఆటల పోటీలను మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానసిక వికాసంతోపాటు ఆరోగ్యవంతులుగా తయారవుతారన్నారు. ఏడు పాఠశాలల నుంచి జట్లు పాల్గొన్నాయి. ఇక్కడ విజేత జట్టు మీర్జాపురంలో జరిగే జోన్ పోటీల్లో పాల్గొంటారని పీఈటీ ఆలీఖాన్ తెలిపారు.



రైతులకు అవగాహన సదస్సు

నూజివీడు రూరల్, జనవరి 2: యనమదలలో మామిడి రైతులకు ఉద్యానశాఖ, సిమ్‌ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. గోగినేని లక్ష్మీనారాయణకు చెందిన మామిడితోటలో వేస్ట్ డికంపోజర్ అనే నేషనల్ సెంటర్‌ఫర్ ఆర్గానిక్ ఫార్మింగ్ ఉత్పత్తిని రైతులకు పరిచయం చేశారు. దాని ఉపయోగాలు, ఉత్పత్తి విధానంతోపాటు రైతులకు తయారీ విధానాన్ని చేసి చూపించారు. ఈ వేస్ట్ డికంపోజర్‌ను విత్తన శుద్ధికోసం, మట్టిలో పోషక విలువలు పెంచుకోవడంకోసం వినియోగించటం జరుగుతుందన్నారు. ఉద్యానశాఖాధికారి వై. సత్యనారాయణ, సిమ్‌ఫెడ్ సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్.వినోద్‌కుమార్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ శశికుమార్ పాల్గొన్నారు.



తయారీ విధానాన్ని చూపుతున్న అధికారి

సైన్స్ ఫెయిర్‌లో రమణక్కపేట విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


ముసునూరు, జనవరి 2: జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్‌లో ఆర్ఎంఎస్ఏ విభాగంలో రమణక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎస్.శారద తెలిపారు. పదోతరగతి చదువుతున్న సాయిల నాగరవీంధ్రకుమార్, పొడపాటి వేణు మురుగునీటి నిర్వహణను ఎగ్జిబిట్ చేశారు. జీవశాస్త్ర ఉపాధ్యాయులు కె.నాగబాబు, వి.ఎస్.రామకృష్ణ ప్రోత్సాహంతో ఈ ప్రదర్శనకు బహుమతి రావడంపై వారితోపాటు విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందించారు.

Describe Darwin's theory of evolution

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:


1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.




A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.

The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or) With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them. The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

10th Biology

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

తిరువూరు

నియోజకవర్గం

తిరువూరు - విస్సన్నపేట - ఎ.కొండూరు - గంపలగూడెం

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర - హలో
న్యూప్యాలెస్ - 2 కంట్రీస్
శ్రీకృష్ణా - ఒక్క క్షణం
వెంకట్రామా- ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)

పేదల సంక్షేమానికి టీడీపీ కృషి

▸▸ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు



జన్మభూమి సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే స్వామిదాసు

తిరువూరు. జనవరి 2 : రాష్ట్రం అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి టీడీపీ కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావులు సూచించారు. మంగళవారం పట్టణంలోని 1, 2 వార్డుల్లో మండలంలోని పెద్దవరం ఎర్రమాడు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వర్గాల వారికి కూడు గూడు కల్పించాలనే స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయసాధనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం తగు చర్యలు తీసుకుందన్నారు.

ఎన్టీఆర్ పక్కాగృహం పథకంలో అర్హులకు ఇళ్ల అందించడంతో పాటు రేషన్ షాపుల ద్వార నిత్యావసర వస్తువులు అందిస్తుందన్నారు.

పేదవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం చేయూత అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నూతనంగా మంజూరు అయిన రేషన్ కార్డులు, పింఛన్ల లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సభల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ తాళ్లూరి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి, వైస్‌చైర్మన్ సోమవరపు నరసింహారావు, జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు, పట్టణ, మండలం ప్రత్యేకాధికారులు వెంకటేశ్వరరావు, రవికుమార్, తహసీల్దార్ విజయకుమార్, కమిషనర్ జి.రఘుకుమార్, ఎండీవో వెంకటరమణ, పట్టణ, మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మసాని మహేష్, దొడ్డా లక్ష్మణరావు, కొత్తపల్లి ఆనంద్ స్వరూప్, పెద్దవరం, ఎర్రమాడు సర్పంచ్‌లు చిలుకూరి తిరుపతమ్మ, మద్దిబొయిన శ్రీను, వార్డు కౌన్సిలర్లు మోదుగు రాజకుమారి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ఎ.కొండూరు, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని పేదలకు అందించాలని, సమస్యల పరిష్కారానికే జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ వాసం మునియ్య తెలిపారు. మంగళవారం మండలంలోని వల్లంపట్ల, జీళ్లకుంటల్లో జన్మభూమి - మాఊరు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ జన్మభూమిలో పెన్షన్‌లు, రేషన్‌కార్డులను పెద్దఎత్తున మంజూరు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ కార్పొరేషన్ రుణాలు, సంక్షేమ పథకాలు కూడా జన్మభూమిలో అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పిలుపు నిచ్చారు.

అనంతరం ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. సురేష్‌కుమార్, అలవాల రమేష్‌రెడ్డి, గడ్డి కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు రాంబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



దుప్పట్ల పంపిణీలో విద్యార్థులు

చైతన్య చిన్నారుల వితరణ

తిరువూరు, జనవరి 2 : స్థానిక శ్రీ చైతన్య ఇంగ్లిషు మీడియం విద్యార్థులు స్థానిక అమ్మ ఆశ్రమంలోని దివ్యాంగులకు దుప్పట్లు, స్వీట్లు మంగళవారం అందజేశారు. స్కూల్‌కు చెందిన 6, 8, తరగతుల విద్యార్థులు తమ ప్యాకెట్ మనీతో నూతన సంవత్సవరం పురస్కరించుకొని దివ్యాంగులకు దుప్పట్లు వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఏజీఎం మురళీకృష్ణ, ఆర్ఐ గురుప్రసాద్, హెచ్‌ఎం. డి.రాజశేఖర్ పాల్గొన్నారు.



కబడ్డీలో తలపడుతున్న విద్యార్థులు

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

తిరువూరు, జనవరి 2: విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ప్రభుత్వ ప్రైవేటు మండల స్థాయి ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు, పాఠశాల హెచ్‌ఎం, పుష్పలత, పీఈటీ జొన్నాడ రంగారావు పాల్గొన్నారు.



మినరల్ వాటర్ అందిస్తున్న యూత్

విద్యార్థులకు మినరల్ వాటర్

గంపలగూడెం, జనవరి 2: తాగు నీటి సమస్యను ఎదుర్కొంటున్న గోసవీడులోని కొత్త దళితవాడ ఎంపీపీ పాఠశాలకు దళితవాడకు చెందిన సిక్స్ బనానా యూత్ ఆధ్వర్యంలో ప్రతి రోజూ 40 లీటర్ల మినరల్ వాటర్ ఇచ్చే కార్య క్రమాన్ని సోమవారం ప్రారంభించారు. హెచ్ఎం శేఖర్, సిక్స్ బనానా యూత్ సభ్యులు కొత్తపల్లి విజయ్‌కుమార్, వెంకటేష్, ప్రవీణ్, గద్దల రాంబాబు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న చెరుకూరి రాజేశ్వరరావు

నకిలీ మిర్చి నారుపై చర్చకు సిద్ధం

▸▸ డీసీఎంఎస్ డైరెక్టర్ చెరకూరి రాజేశ్వరరావు

గంపలగూడెం, జనవరి 2: నకిలీ మిర్చినారు మూలంగా నష్టపోయిన రైతుల నష్టపరిహారంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని కనుమూరు, అనుముల్లంక గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద అధికారులు జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా డీసీఎంఎస్ డైరెక్టర్ మాట్లాడుతూ నకిలీ మిర్చినారు మూలంగా రైతులు నష్టపోవడం వాస్తవమేనని, దానికి కారణమైన సంకల్ప సీడ్స్ నుంచి దాదాపు రూ.90 లక్షలు నష్టపరిహారం ఇప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తే సీపీఎం దీనిని ఉద్యమరూపంలోకి తీసుకువచ్చి రైతులు నష్టపోయే విధంగా చేసిందన్నారు. ఈ సమావేశంలో తిరువూరు నియోజకవర్గ దేశం ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు, కల్లువృత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ జయప్రకాష్ నారాయణ, ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు, వై. పుల్లయ్యచౌదరి, రేగళ్ల వీరారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, వీరబాబు, ఎంపీటీసీలు శ్యాం, తహసీల్దార్ షకీర్ ఉన్నీసాబేగం, ఎంపీడీఓ ప్రభాకరరావు, స్పెషలాఫీసర్ శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ ఇమ్రాన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ పదవి ఇవ్వాలి : పామర్తి

తిరువూరు. జనవరి 2 : తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కేటాయించాలని ప్రస్తుత ఏఎంసీ ఉపాధ్యక్షుడు పామర్తి కొండలరావు ప్రయత్నాలు ప్రారంభించారు. మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును కలిసి తన వివరాలతో కూడిన దరఖాస్తు అందించాడు. ఇటీవల జరిగిన గంపలగూడెం టీడీపీ మండల సమావేశంలో ఏఎంసీ చైర్మన్ పదవి పామర్తి ఏడుకొండలకు ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. బీసీ వర్గానికి చెందిన తనకు ఏఎంసీ చైర్మన్ పదవి కేటాయించాలని ఆయన కోరారు. మంత్రితో పాటు నల్లగట్ల స్వామిదాసుకు దరఖాస్తు అందించాడు.



మంత్రి దేవినేని ఉమాకు వినతిపత్రం అందిస్తున్న పామర్తి

సమస్యల పరిష్కారానికి వేదిక జన్మభూమి



సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న సుధారాణి

విస్సన్నపేట, జనవరి 2: సమస్యల పరిష్కారానికి జన్మభూమి వేదికగా ప్రభుత్వం ప్రజల వద్దకు వెళుతోందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు నల్లగట్ల సుధారాణి అన్నారు. తాతకుంట్లలో ఎంపీడీవో జి.రాణి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. మిట్టగూడెంలో సీఎస్ఐ పాఠశాలలో ఉపాధ్యాయులులే విద్యార్థులు తాతకుంట్ల యూపీ స్కూల్‌కు వెళ్లాల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం సహాయనిధి చెక్కులు, రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ప్రత్యేకాధికారి ప్రసాద్‌బాబు, సర్పంచ్ బి.కృష్ణ, నెక్కళపు శ్రీనివాసరావు, గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, సుబ్బారావు పాల్గొన్నారు.



దీపాలు వెలిగిస్తున్న మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు దంపతులు

ఘనంగా సహస్ర దీపాలంకరణ

తిరువూరు. జనవరి 2: స్థానిక శ్రీవేంకటచలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు పురస్కరించుకొని మంగళవారం సహస్ర దీపాలంకరణ, ఊంజలసేవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్రమార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు దంపతులు దీపాలంకరణలో పాల్గొని దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఊంజలసేవ నిర్వహించారు. కల్యాణ మండపంలో స్వామి ఉత్సవ విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చిత్తలూరి సత్యనారాయణ కమిటీ సభ్యులు పలువురు భక్తులు సహస్ర దీపాలంకరణలో దీపాలు వెలిగించి స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



సావిత్రిభాయిపూలే జయంతిలో అధ్యాపకులు

సాయిత్రిభాయి పూలే సేవలు చిరస్మరణీయం

గంపలగూడెం, జనవరి 2: గంపలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతిని కస్తూరిభాయి గాంధీ విద్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్పెషలాఫీసర్ శ్యామలను ఘనంగా సత్కరించారు. మొదటి మహిళ ఉపాధ్యాయురాలైన సాయిత్రిభాయి పూలే సేవలు చిరస్మరణీయమని వక్తలు అన్నారు. ఆమె జయంతి రోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నిర్వాహకుడు నామాల శేషగిరిరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఇమ్మడి నరసింహారావు, కళాశాల అధ్యాపకులు వీనమ్మ, రాధ, జ్యోతి, సుజాత, తదితరులున్నారు.

మచిలీపట్నం నియోజకవర్గం

మచిలీపట్నం - మచిలీపట్నం రూరల్

సినిమాలు

నటరాజ్	: 10
రేవతి	: మళ్ళీరావా
మిని రేవతి	: జూలియట్ లవరాఫ్ ఇడియట్
వినాయక్	: టు కంట్రీస్
సిరికృష్ణ	: ఒక్కక్షణం
సిరి వెంకట్	: ఎంసీఏ
వెంకటేశ్వర	: టైగర్ జిందాహై
రామ్‌శాంతి	: సీతరామునికోసం
బృందావన్	: తొలిపరిచయం
రామరాజు	: హలో

ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి'

మంత్రి కొల్లు రవీంద్ర » 1, 2 వార్డుల్లో జన్మభూమి సభలు

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: జన్మభూమి ప్రజా సమస్యలకు పరిష్కార వేదికగా నిలిచిందని, ప్రజల వద్దకే పాలన తీసుకుని వెళ్లే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాలు చేపట్టారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పట్టణంలోని 1, 2 వార్డుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి రవీంద్ర పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం సామాజిక పింఛన్లకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,100 కోట్లు ఖర్చు పెడితే టీడీపీ ప్రభుత్వం రూ.6 వేల కోట్లు ఖర్చుపెడుతోందన్నారు. బందరు నియోజకవర్గంలో 21,616 పింఛన్లు అందిస్తున్నామన్నారు. బందరు చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా పేదలకు 8,800 ఇళ్ల నిర్మించి ఇస్తున్నామని, మొదటి విడతగా ఎన్టీఆర్ ఇళ్ళ 1,200, రెండో విడతగా వెయ్యి ఇళ్ల మంజూరయ్యాయని, వీటిలో కొందరు ఇళ్లు నిర్మించుకుంటున్నారన్నారు. 6,400 మందికి జీ+3 ఇళ్ల నిర్మించి ఇస్తామని, త్వరలో వీటికి శంకుస్థాపన చేస్తామన్నారు. పట్టణంలో 13, 14 ఆర్థిక సంఘ నిధులతో పాటు అమృత పథకం కింద రిజర్వాయర్లు నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో కాలం చెల్లిన పైపులైన్ల స్థానంలో కొత్త పైపులైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రూ.18 కోట్ల పుష్కర నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ మూడేళ్లలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.150 కోట్లు వినియోగించామన్నారు. మార్చిలో ఎట్టి పరిస్థితుల్లో పోర్టు పనులు ప్రారంభిస్తామని, జనవరిలో 13 కోట్లతో స్టేడియం నిర్మాణం చేపడతామన్నారు. ఎంపీ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ, గతంలో జన్మభూమి కార్యక్రమాలు కేవలం ఒక రోజు మాత్రమే జరిగేవని, ఇప్పుడు పది రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తగా 5 వేలు పింఛన్లు ఇచ్చామని, ఈ జన్మభూమిలో మరో 2వేల పింఛన్లు అందిస్తామన్నారు. వైస్‌చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, కౌన్సిలర్లు బత్తిన దాసు, శేషుబాబు, వెంకట్రావు, లక్ష్మీమాధురి, అనీల్‌కుమార్, స్పెషల్ ఆఫీసరు డా.వి.వి. రమేష్‌కుమార్, మునిసిపల్ కమిషనర్ జస్వంతరావు, డీఈ గుప్తా, సిటీమిషన్ కో ఆర్డినేటర్ విజయ్‌కుమార్, నాయకులు ఇలియాస్‌పాషా, కాసాని భాగ్యారావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రికి వినతులు

జన్మభూమి కార్యక్రమంలో మంత్రి రవీంద్రకు కొందరు మహిళలు తమ సమస్యలను వివరించారు.

దేవుడి చెరువుకు చెందిన మహిళలు తమకు పట్టాలు ఇప్పించాలని కోరారు. రామ్‌నగర్ కాలనీలో రోడ్లు వేయించాలని కాలనీవాసులు కోరారు.


ఒకటో వార్డు జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర. చిత్రంలో ఎంపీ కొనకళ్ల, చైర్మన్ బాబాప్రసాద్ తదితరులు

నేడు ఎస్వీహెచ్‌లో 'సెస్టా 2కె 18'

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: చిలకలపూడి ఎస్వీహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్సు విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ స్థాయిలో సదస్సు జరుగుతుందని హెచ్‌వోడీ ఎల్.చంద్రజిత్‌యాదవ్ తెలిపారు. ఈ సదస్సులో వివిధ కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. విద్యార్థులు పరిశోధనా పత్రాలను, పోస్టర్లను సమర్పిస్తారన్నారు. ఈ సందర్భంగా జరగనున్న టెక్నికల్ సింపోజియంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శిస్తారన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.


రోడ్డు పక్క చెత్తాచెదారం తొలగిస్తున్న గ్రామస్థులు

భోగిరెడ్డిపల్లిలో 'స్వచ్ఛ భారత్'

వీధులను శుభ్రం చేసిన గ్రామస్థులు

మచిలీపట్నం - రూరల్, జనవరి 2: మండల పరిధిలోని భోగిరెడ్డిపల్లిలో ఊరంతా కలిసి మంగళవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. గ్రామ వీధులు, ప్రధాన రహదారుల్లో ఉన్న చెత్తా చెదారాలను తొలగించి ట్రాక్టర్లలో దూర ప్రాంతానికి తరలించి తగులబెట్టారు. గ్రామం స్వచ్ఛతకు మారుపేరులా ఉండేలా కృషి చేస్తామని గ్రామ టీడీపీ నాయకుడు తమ్మన మురళి అన్నారు. స్వచ్ఛ భోగిరెడ్డిపల్లి రెండో రోజు గ్రామంలో పారిశుధ్య పనులతో పాటు, ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత కోసం తామంతా కలిసి పని చేస్తామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ రిపేరింగ్‌పై శిక్షణా తరగతులు

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: పట్టణంలోని పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల రెండో వారంలో సెల్‌ఫోన్ రిపేరు, సర్వీసింగ్‌పై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ దిట్టకవి శ్రీనివాసాచార్యులు మంగళవారం తెలిపారు.

శిక్షణ పొందేందుకు ఆసక్తిగల, పదో తరగతి ఉత్తీర్ణులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.


సుల్తానగరంలో జన్మభూమి ర్యాలీ చేస్తున్న సర్పంచ్ వెంకటదాసు, తదితరులు

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సుల్తానగరం సర్పంచ్ వెంకటదాసు » గ్రామంలో జన్మభూమి ర్యాలీ

మచిలీపట్నం - రూరల్, జనవరి 2: జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కృషి చేస్తోందని సుల్తానగరం గ్రామ సర్పంచ్ మట్టా వెంకటదాసు అన్నారు. మండల పరిధిలోని సుల్తానగరంలో మంగళవారం జరిగిన జన్మభూమి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటదాసు మాట్లాడుతూ, జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. పేదలకు పింఛన్లు, రేషన్ కార్డులతో పాటు ఎన్‌టీఆర్ వైద్యసేవ తదితర సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మురాల దేవి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అనిత, కార్యదర్శి నరసింహారావు, ఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు కరుమారి అమ్మవారి ఉత్సవాలు

మచిలీపట్నం-కల్చరల్, జనవరి 2: బందరు బచ్చుపేటలో వేంచేసియున్న శ్రీకరుమారి అమ్మవారి ఉత్సవాలను ఈనెల 4న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ సప్తమ వార్షిక మహోత్సవాలలో భాగంగా అమ్మవారి జన్మనక్షత్రమైన పుష్యమీ నక్షత్రం సందర్భంగా గురువారం ఉదయం వీరంగం, చండీ హోమం నిర్వహిస్తారన్నారు. అదే రోజు రాత్రి వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శాంతి కల్యాణం జరుగుతుందన్నారు. 7వ తేదీన బాలాజీ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి భజన కార్యక్రమం, అనంతరం అన్నసమారాధన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.


కరుమారి అమ్మవారు

వార్తలు


విద్యార్థుల సంతకాలు సేకరిస్తున్న నికినం కాళిదాసు

పింగళి వెంకయ్యకు భారత రత్న ఇవ్వాలి

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారత రత్న ఇవ్వాలని కోరుతూ పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థుల సంతకాలు చేశారు. జనజాగృతి సంస్థ కన్వీనర్ నికినం కాళిదాసు ఆధ్వర్యంలో మంగళవారం చింతగుంటపాలెం స్వాతి స్కూలు, గురుకుల విద్యాలయం విద్యార్థుల సంతకాలు సేకరించారు.


గొడుగుపేటలో స్వామి ఊరేగింపు

శివాలయాల్లో వైభవంగా అర్చనలు, అభిషేకాలు

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: ఆర్ద్ర నక్షత్రం సందర్భంగా పట్టణంలోని శివాలయాల్లో మంగళవారం పరమ శివునికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. బిల్వదళాలతో సహస్ర నామ అర్చనలు జరిపారు. బచ్చుపేట మల్లేశ్వర స్వామి ఆలయం, కొజ్జిలిపేట నాగేశ్వరస్వామి ఆలయం, రాబర్ట్సన్‌పేట రామలింగేశ్వరస్వామి ఆలయం, గొడుగుపేట శివాలయంలో అభిషే స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. గొడుగుపేటలో స్వామిని పురవీధుల్లో ఊరేగించారు.


కానుకలు అందజేస్తున్న బాబాప్రసాద్

చంద్రన్న సంక్రాంతి కానుక అందజేత

మచిలీపట్నం-టౌన్, జనవరి 2: పట్టణంలోని 14వ వార్డు చాకిరేవుపాలెం సెంటర్‌లో మంగళవారం మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. నాయకుడు దింటకుర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.